

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

తాడేపల్లిగూడెం
: fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

7-9-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 217 పేజీలు: 10+4 వెల: 8.00



న్యాయవ్యవస్థలోకి 'రోబో జడ్జి'లు!
భారత్‌లో పెరుగుతున్న వృద్ధతరం
5


## సవ్యంగా ఎరువుల సరఫరా



అందుబాటులో 77 వేల మె.ట ఎరువులు
మరో 10 రోజుల్లో రానున్న 41 వేల మె.ట
కలెక్టర్లు, వ్యవసాయ అధికారులతో సిఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్

### డిమాండ్ మేరకు రైతులకు అందజేత

**విజయవాడ, సెప్టెంబరు 6, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎరువుల సరఫరా సక్రమంగా జరుగుతోందని....రైతులకు డిమాండ్ మేరకు ఎరువులు అందుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అధికారులు వివరించారు. ఎరువుల లభ్యత, సరఫరా అంశంపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, వ్యవసాయ శాఖ అధికారులతో సిఎం చంద్రబాబు శనివారం టెలికాన్ఫరెన్స్ తీసుకున్నారు. ఎరువుల సరఫరాపై రైతుల నుంచి నేరుగా తాను తెప్పించుకున్న ఫీడ్ బ్యాక్ ఆధారంగా సీఎం రివ్యూ చేశారు. అధికారులు ఇచ్చే సమాచారంతో పాటు ఆయా జిల్లాల నుంచి తెప్పించుకున్న సమాచారాన్ని పోల్చి ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్లు ఏపీ జిల్లాల్లో ఎంతెంత ఎరువులు అందుబాటులో ఉన్నాయి...డిమాండ్ ఎలా ఉంది అనే విషయాలను ముఖ్యమంత్రికి వివరించారు.

**డిమాండ్ కు సరిపడా ఎరువుల లభ్యత**

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కలిపి 77,396 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని అధికారులు వివరించారు. రేపు కాకినాడ పోర్టుకు ఒక వెజల్ వస్తోందని...దీని నుంచి 15 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు రాష్ట్రంలో అందుబాటులో ఉంటాయని అధికారులు వివరించారు. ఇవి కాకుండా మరో 10 రోజుల్లో 41 వేల టన్నుల ఎరువులు రాష్ట్రానికి అదనంగా రానున్నాయని అధికారులు సిఎంకు వివరించారు. అయితే బాపట్ల, కృష్ణా, కడప జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఎరువుల కొరత ఉందని... ఈ సమస్యను పరిష్కరించేందుకు ఇతర ప్రాంతాల నుంచి తెప్పిస్తున్నామని అధికారులు వివరించారు. ఈ సమస్య కూడా సత్వరమే పరిష్కరించాలని సిఎం సూచించారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల నుంచి...జిల్లా కలెక్టర్ వరకు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎరువుల సరఫరాను పరిశీలించాలని సిఎం సూచించారు. ఎరువుల లభ్యత గురించి రైతులకు వివరించి వాళ్ల ఎటువంటి ఆందోళన పడకుండా చూడాలన్నారు. అందరికీ ఎరువులు అందుతాయనే భరోసాను రైతులకు కల్పించాలని చెప్పారు. వచ్చే రబీలో వెబ్ ల్యాండ్ ఈ పంట అనుసంధానంతో రైతుల ఆధార్ ఆధారంగా ఎరువులు సరఫరా చేపట్టాలని అధికారులకు సిఎం సూచించారు. దీని కోసం ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని చెప్పారు. ఎవరు ఎంత పంట వేస్తారో ఈ పంట నమోదు ద్వారా చూసి వారికి అవసరమైన మేరకు ఎరువులు ఇచ్చే మెకానిజం తీసుకురావాలి.దీని కోసం అవసరమైన డేటా అనుసంధానం జరగాలని సిఎం అధికారులకు చెప్పారు. కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి బాధ్యత తీసుకుని రైతులకు ఎరువుల సరఫరాపై అవగాహన కల్పించడాన్ని ముఖ్యమంత్రి ప్రశంసించారు. అన్ని జిల్లాల్లో ఈ తరహా కార్యక్రమం చేపట్టి.ఎరువుల సరఫరాలో ఉన్న అన్ని అనుమానాలను తొలగించాలని చెప్పారు. అధికారులు సత్వర స్పందన, సమన్వయంతోనే స్పందించే ప్రభుత్వంగా ప్రజలు గుర్తిస్తారని అధికారులకు సీఎం తెలిపారు.




## నేడు సంపూర్ణ చంద్ర గ్రహణం

### ఎరుపు, నారింజ రంగులో దృశ్యం

రాత్రి 9.57 నుంచి తెల్లవారుజామున గం.1.26 దాకా భారత్, ఆసియా, ఆస్ట్రేలియా, ఐరోపా, అంటార్కిటిక్ ప్రాంతాల్లో కనిపించనున్న గ్రహణం

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** ఆదివారం సంపూర్ణ చంద్రగ్రహణం సంభవించనున్నది. ఈ ఏడాదిలో చివరి ఖగోళ అద్భుతంగా పిలిచే ఈ గ్రహణం 82 నిమిషాల సుధీర్ఘంగా వుండనుంది. వాతావరణంలో కనిపించనున్న మార్పులతో పాటు చంద్రుడు భూమికి చేరువగా వుండ డంతో ఈ గ్రహణం సాధారణంకంటే పెద్దదిగానూ, బ్లడ్ మూన్‌గా శాస్త్రజ్ఞులు నామకరణం చేశారు. ఎరుపు, నారింజ రంగులో చంద్ర గ్రహణం ప్రకాశవంతంగా కనువిందు చేయనుంది. ఆదివారం రాత్రి 9.57 గంటలకు మొదలుకానున్న ఈ గ్రహణం సోమవారం తెల్లవారుజామున 1.26 గంట ల వరకు వుంటుంది. మూడు గంటల 29

>>2



## కృష్ణా నదిపై ఐకానిక్ కేబుల్ వంతెన!

కృష్ణా నదిపై కూచిపూడి నృత్యభంగిమలో ఐకానిక్ కేబుల్ వంతెన

విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారితో అనుసంధానం
గుర్తింపునిచ్చేలా నృత్యభంగిమతో నిర్మాణం

**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారితో అనుసంధానించేందుకు కృష్ణా నదిపై ఒక ఐకానిక్ కేబుల్ వంతెన నిర్మిస్తుంది.వివిధ ఐకానిక్ మోడల్స్‌లో ఈ వంతెన ఉండాలన్నది క్రడా లక్ష్యం, ఆ దిశలో ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈవంతెన నిర్మాణం ప్రజల ప్రయాణాన్ని సులభతరం చేయడం, ట్రాఫిక్‌ను తగ్గించడం కోసం మాత్రమే కాకుండా, అమరావతికి ఒక సాంస్కృతిక, శిల్పకళా గుర్తింపు తీసుకొచ్చేలా ఈ డిజైన్లను రూపొందించారు. ప్రభుత్వం నాలుగు విభిన్న డిజైన్లు రూపొందించి, వాటిలో ఉత్తమమైనదాన్ని ప్రజలే ఎంపిక చేయాలన్న ఉద్దేశంతో దిళిదీతి వెబ్‌సైట్‌లో ఓటింగ్‌కు పెట్టింది. ప్రతి పౌరుడికీ డిజైన్ ఎంపికలో భాగస్వామ్యం అయ్యే అవకాశం ఉంది. ఇందుకోసం సీఆర్డీఏ(క్రడ) అధికారిక వెబ్‌సైట్‌కి వెళ్లాలి. పేరు, ఫోన్ నంబర్ నమోదు చేయాలి. నలుగు డిజైన్లలో మీరు ఇష్టపడిన ఒక డిజైన్‌ను ఎంచుకోవాలి. క్యాప్చా కోడ్

>>2

## కొత్తగా 89 రైతు బజార్లు



యేటా రూ.20 వేలకోట్ల టర్నోవర్: సిఎం చంద్రబాబు

**విజయవాడ, సెప్టెంబరు6, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 80 కొత్త రైతు బజార్లను తీసుకొచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేసారు.అధునాతన హంగులతో సత్వరమే రైతు బజార్లను నిర్మించాలని అధికారులను ఆదేశించినట్లు రైతు బజార్ల నిర్వహణ,కూరగాయలు,ఇతర గృహ అవసర వస్తువులు,రైతులకు గిట్టుబాటు ధర లభ్యత,దళారుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై వ్యవసాయ మార్కెటింగ్‌శాఖ అధికారులతో చంద్రబాబు వర్చువల్‌గా మాట్లాడారు. ఏటా రూ.2,000 కోట్ల వ్యాపారం టర్నోవర్ చేస్తున్న విషయాన్ని ప్రస్తావించారు.కొత్తగా వచ్చే వాటితో పాటు పాత రైతుబజార్లలో సైతం కూల్ ఛాంబర్లు, కోర్డ్ రూంలను నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే రాష్ట్రంలో 10 చోట్ల వీటిని ఏర్పాటు చేయడంతో రైతులు మార్కెట్‌లో తక్కువ ధర ఉన్నప్పుడు ఉత్పత్తులను అక్కడ నిల్వ చేసుకుని గిట్టుబాటు ధర వచ్చిన తర్వాత వాటిని అమ్ముకుంటున్నారు. ప్రస్తుతం కూరగాయలకే పరిమితమైన రైతుబజార్లలో వాణిజ్య పంటలను సైతం అందుబాటులో ఉంచేలా చర్యలు చేపడతామని ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు సీఎం చంద్రబాబుకు వివరించారు. రైతు బజార్లు ఇప్పుడు 127 ఉన్నాయి. వీటితో పాటు కొత్తగా మరో 80 రైతు బజార్లను ఏర్పాటు చేయనున్నాం. దీన్ని ఒక వ్యాపార సంస్థగా తీర్చిదిద్దనున్నాం. ప్రస్తుతం కూరగాయలకే పరిమితమైన రైతుబజార్లలో వాణిజ్య పంటలను సైతం అందుబాటులో ఉంచేలా చర్యలు చేపడతాం చంద్రబాబు ఈ సందర్భంలో వ్యాఖ్యానించారు. పంట ఉత్పత్తుల తాజా ధరల వివరాలు

>>2

## బిసి సంక్షేమ శాఖకు స్కోచ్ అవార్డు



బిసిలపై సిఎం చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనం ఈ అవార్డు: మంత్రి సవిత

**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** బీసీ సంక్షేమ శాఖకు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు వరించింది. వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధతమయ్యే నిరుద్యోగ బీసీ యువతకు ఉచిత శిక్షణ అందజేసినందుకు గానూ 2025 సంవత్సరానికి సంబంధించి ఈ అవార్డు లభించింది. ఈ అవార్డును ఈనెల 20 తేదీన న్యూఢిల్లీలో జరిగే కార్యక్రమంలో అందజేయనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డీఎస్సీ, సివిల్ సర్వెసెస్ కు ఉచిత కోచింగ్ అందజేశారు. 16,347 టీచర్ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ నిర్వహణ చేపట్టింది. అత్యధిక ఉపాధ్యాయ పోస్టులను బీసీ నిరుద్యోగ యువత సాధించాలన్న లక్ష్యంతో బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా అన్ని జిల్లా కేంద్రాల్లోనూ ఉచిత కోచింగ్ సెంటర్లు ప్రారంభించింది. ఈ ఉచిత శిక్షణ కేంద్రాల ద్వారా 1,674 మందికి కోచింగ్ అందజేశారు. వారికి నెలకు రూ.1500ల చొప్పున స్టయిఫండ్, పుస్తకాల కొనుగోలు మరో రూ.1000లు అందజేశారు. ఆన్ లైన్ లోనూ ఉచిత డీఎస్సీ కోచింగ్ నిర్వహించగా, 4,774 మందికి ఈ శిక్షణను వినియోగించుకున్నారు. ఇలా ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా 6,470 మందికి బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా మెగా డీఎస్సీ సన్నద్ధతకు ఉచిత శిక్షణ అందజేశారు. సివిల్ సర్వెసెస్ కు కూడా 83 మంది బీసీ అభ్యర్థులకు కూటమి ప్రభుత్వం ఉచిత శిక్షణ అందజేసింది. ఈ శిక్షణల ద్వారా వందలాది మంది బీసీ అభ్యర్థులు టీచర్, గ్రూప్1, రైల్వే సహా వివిధ ప్రభుత్వ ఉద్యోగాలను సాధించగలిగారు.

**స్కోచ్ అవార్డు రాకపై మంత్రి సవిత హర్షం**

బీసీ సంక్షేమ శాఖకు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు వరించడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తం చేశారు.నిరుద్యోగ బీసీ యువతను ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నతస్థానాల్లో నిలపాలన్న లక్ష్యంతో మెగా డీఎస్సీ, సివిల్ సర్వెసెస్ కోచింగ్ అందజేసినట్లు తెలిపారు. ఉచిత శిక్షణ ద్వారా ఎందరో బీసీ అభ్యర్థులు పలు ప్రభుత్వం ఉద్యోగాల్లో స్థిరపడ్డారన్నారు. బీసీయువత ఉన్నతికి సీఎంచంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధికి ఈఅవార్డు నిదర్శనమన్నారు. జగన్ ప్రభుత్వంలో బీసీలు తీవ్ర నిరాదరణకు గురయ్యారన్నారు. బీసీ సబ్ ప్లాన్ నిధులను

>>2


లిక్కర్ కేసు నిందితులు ముగ్గురికి బెయిలు 2


## లిక్కరు స్కామ్ కేసు: మిథున్‌రెడ్డికి ముందస్తు బెయిలు



**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** లిక్కర్ స్కామ్ కేసులో నిందితుడు ఎంపీ మిథున్‌రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టు మధ్యంతర బెయిల్ ఇస్తూ తీర్పునిచ్చింది. ఏపీ లిక్కర్ కేసులో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి రాజమండ్రి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసేందుకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని మిథున్ రెడ్డి పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం మధ్యంతర బెయిల్ ఇచ్చింది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసేందుకు అనుమతి ఇవ్వడంతో జైలు నుంచి విడుదలయ్యారు. ఈ నెల 11న తిరిగి సరెండర్ కావాలని ఆదేశించింది.



విచారణ చేస్తున్న పోలీసులు



చిన్నారి (ఫైల్)

## చిన్నారిని చిదిమేసిన కసాయితల్లి

### ఆర్నెల్ల బాలిక అదృశ్యంలో వీడిన మిస్టరీ

**తిరుపతి,సెప్టెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** కుటుంబంలో గొడవలు చివరకు నవమాసాలు మోసి కన్నకూతురినే కసాయిగా మారిన తల్లి చెరువులో పడేసి హతమార్చింది. ఈ విషాద సంఘటన శనివారం ఉదయం ఎన్నో ఉత్కంఠలతో చివరకు కన్నతల్లే కసాయిగా మారిన సంఘటన ఉది. తిరుపతి కొరమేనుగుంట దేవుడికాలనీలో తిరుపాల్, చందన నివాసముంటున్నారు.వీరికి ఆరునెలల చిన్నారి రమ్య ఉంది. అప్పటికే ఇద్దరు ఆడపిల్లలు ఉండటంతోబాటు భర్త వేధింపులు భరించలేకచందనం శనివారం ఉదయం ఇంటికి సమీపంలోని చెరువులో దారుణంగా చిన్నారిని పడేసి హత్యచేసింది. ఆపై ఏమీ తెలియనట్లు బుకాయించి ఇంటివద్దనుండి కనిపించకుండా

>>2

## రాజధాని వైభవానికి ప్రతిబింబం అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్

వినియోగదారులకు ప్రత్యేక రాయితీలు
తక్షణ మంజూరు

జాతీయ స్థిరాస్తి అభివృద్ధి మండలి (నారెడ్కో) రాష్ట్ర ఛైర్మన్ గద్దె చక్రధర్




**విజయవాడ, సెప్టెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని వైభవాన్ని ప్రతిబింబేలా ఏర్పాటు చేస్తున్న అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్ 2025ను సద్వినియోగం చేసుకోవాలని జాతీయ స్థిరాస్తి అభివృద్ధి మండలి (నారెడ్కో) రాష్ట్ర ఛైర్మన్ గద్దె చక్రధర్ అన్నారు. అందరికీ అందుబాటు ధరలలో సొంత ఇంటి కలను నెరవేర్చుకునే శుభతరుణం ఇదేనన్నారు. శనివారం నగరంలోని పార్క్ హయత్ లో ప్రాపర్టీ ఫెస్టివల్ ప్రారంభ సూచనగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవానికి సంబంధించి అన్ని విశేషాలతో తీర్చిదిద్దిన దృశ్య శ్రవణ ప్రదర్శనను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చక్రధర్ మాట్లాడుతూ ప్రభుత్వం స్థిరాస్తి రంగం పట్ల అత్యంత సానుకూలంగా చేపట్టిన సంస్కరణల ఫలితంగా ప్రస్తుతం పురోగమన దిశలో ఉన్నామన్నారు. నారెడ్కో సెంట్రల్ జోన్ ఛైర్మన్ సందీప్ మండవ మాట్లాడుతూ సెప్టెంబరు 19,20,21 తేదీలలో నిర్వహించే ఈ కార్యక్రమంలో వినియోగదారులకు అమ్మకందారులు ప్రత్యేక రాయితీలు అందిస్తున్నాయన్నారు. అర్హతలు ఉన్న వారికి బ్యాంకులు సైతం తక్షణ రుణ మంజూరు పత్రాలు అందచేస్తాయని వివరించారు. సిఆర్ డిఏ సైతం ప్రత్యేక స్టాల్ ను ఏర్పాటు చేసి అయా లేఅవుట్‌లు, అపార్ట్‌మెంట్‌లకు

>>2



RAPHE mPhibr
प्रत्यक्षं किम् प्रमाणं

ఇండియాలో వినూత్న ఆవిష్కరణల అత్యుత్తమ ఎయిర్‌క్రాఫ్ట్ ఉత్పత్తిదారులుగా

మేం కాంపోజిట్ లేఅప్ టెక్నీషియన్స్‌ను అద్దె ప్రాతిపదికన ఆహ్వానిస్తున్నాం
ఉత్తరప్రదేశ్ నోయిడా

5+ సంవత్సరాల యొక్క అనుభవం

ప్రయోజనాలు
15 LPA వరకు జీతం
రిలొకేషన్ వ్యయాలు కవర్ అవుతాయి
ఉత్తేజం కలిగించే జాయినింగ్ బోనస్
అభివృద్ధి పొందే అవకాశాలు
40+ వార్షిక సెలవులు
ఆరోగ్య బీమా మరియు OPD ఖర్చులు కవర్ అవుతాయి
ఇన్-హౌస్ భోజన వసతి
24/7 రవాణా



ఇండియాలో 28 రాష్ట్రాలలో 24 రాష్ట్రాల ప్రాతినిధ్యం గల బహుళ భిన్నత్వం మేధా బృందంలో చేరండి!
ఇప్పుడే దరఖాస్తు చేయండి: hr@mphibr.com



గుజరాత్‌లోని జస్దాన్ తాలూకా జాంగ్వాడ్ గ్రామం సమీపంలో ఆదివారం ప్రమాదానికి గురైన కారు

## చిన్నారిని చిదిమేసిన
# కసాయితల్లి

>> పోయిందని ఆందోళన చెందారు. కొద్దిసేపట్లోనే పాపాకోసం తల్లిదండ్రులు హైరానా పడి పరిసరాల్లో వెదికారు. అయినా చిన్నారి ఆచూకీ తెలియలేదు. ఈ కేసును తొలుత మిస్సింగ్ క్రింద నమోదు చేసిన అలిపిరి పోలీసులు తీవ్రంగా పరిగణించి గాలింపు చేపట్టారు. ఆర్నెళ్ళ చిన్నారిని ఎవరైనా పథకం ప్రకారం అపహరించారా?లేక ఆకతాయిలు ఎవరైనా మద్యంమత్తులో ఎత్తుకెళ్ళారా అనే ఆందోళన ఆ ప్రాంతంలో చోటుచేసుకుంది. చిన్నారి కనిపించకుండా పోయిన సంఘటన తీవ్రంగా పరిగణించిన ఎస్పీ తదుపరి గాలింపుకు ఐదు ప్రత్యేక బృందాలు నియమించారు. కుటుంబసభ్యుల నుండి సేకరించిన సమాచారంతో సిఐ రామకిశోర్ ప్రత్యేక టీమ్‌లు గాలింపు చేపట్టారు. ప్రత్యేక డ్రోన్ కెమెరాలతో ఆ ప్రాంతాల్లో గాలించారు. అనుమానంతో తిరుపాల్, చందనలను విచారణ చేసిన పోలీసులకు దిమ్మతిరిగే సమాధానం తెలిసింది. దీంతో తల్లే హంతకురాలని తేలింది. ముగ్గురు కుమార్తెలు కావడం, ఆరునెలల చిన్నారిని చెరవులో పడేసి హత్యచేసింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా చిన్నారి తండ్రి పాతసామాన్ల వ్యాపారంచేస్తుస్తున్నారు.

## కొత్తగా 89 రైతు బజార్లు

>> ఎప్పటికప్పుడు తెలిసేలా రైతులు, వినియోగదారుల ఫోన్లకు మెసేజ్‌లు పంపే వ్యవస్థను ప్రభుత్వం రూపొందిస్తోంది. మొబైల్ యాప్‌లు సైతం అందుబాటులోకి తీసుకురావాలని యోచిస్తోంది. ధరల వివరాలను తెలియజేసే విధంగా ఎల్ఈడీ డిస్‌ప్లే బోర్డులను ఏర్పాటు చేసేందుకు అధికార యంత్రాంగం కసరత్తు చేస్తున్నారు. రైతుబజార్ అనేది అన్నదాతకు, వినియోగదారుడికి మధ్య అనుసంధానమై ఉంది. ఇక్కడ రైతు పండించిన పంటకు మంచి ధర లభించడంతోపాటు ప్రజలకూ సరసమైన ధరల్లో కూరగాయలు దొరుకుతాయి. అందుకే వీటి సంఖ్య పెంచే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 127 రైతుబజార్లు ఉండగా మరో 80 ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఇన్నాళ్లూ కూరగాయలకే పరిమితమైన రైతుబజార్లలో ఇక నుంచి వాణిజ్య పంటలూ విక్రయించేలా ప్రణాళిక రచిస్తోంది. చిన్న, సన్నకారు రైతులకు మద్దతుగా నిలిచేందుకు 1999వ సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా ఉన్న చంద్రబాబు తెచ్చిన వ్యవస్థే రైతుబజార్. దళారుల దోపిడీకి ఏ విధమైన ఆస్కారం లేకుండా రైతులకు మేలు చేకూర్చడంతో పాటు ప్రజలకు తక్కువ ధరలకే నాణ్యమైన కూరగాయలను అందిస్తున్నాయి. గత 25 ఏళ్లుగా విశేష ఆదరణతో అంతకంతకూ విస్తరిస్తూ నేడు వీటి సంఖ్య 127కు చేరింది. ప్రతి ఏటా రైతుబజార్ల ద్వారానే దాదాపు 2 వేల కోట్ల రూపాయలకు పైగా వ్యాపారం జరుగుతోంది. తక్కువ ధరలకే కూరగాయలు లభిస్తుండటంతో వీటిల్లో కొనుగోలు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపడంతో రద్దీ రోజురోజుకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలోనే రైతుబజార్ల సంఖ్యను పెంచేందుకు కూటమి సర్కార్ కసరత్తు చేస్తోంది. ప్రధానంగా నగరాలు, పట్టణాలు విస్తరిస్తుండటంతో వాటి శివారు ప్రాంతాల్లో ఇంకొన్ని రైతుబజార్లను ఏర్పాటు చేసేందుకు చర్యలను చేపట్టింది.

## మోడీ గొప్ప ప్రధానమంత్రే.. కానీ..
### డొనాల్డ్ ట్రంప్ వాఖ్య

**వాషింగ్టన్, సెప్టెంబరు 6:** భారత్‌పై అమెరికా భారీ సుంకాలు విధించడంతో రెండు దేశాల మధ్య సంబంధాలు ఇటీవల బల హీనపడ్డాయి. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ శనివారం కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్రమోడీని పొగిడినట్టే పొగిడి, అతడి తీరు నచ్చలేదని వ్యాఖ్యానించారు. ట్రంప్ శుక్రవారం వైట్‌హౌస్‌లో సిఇఒలకు ఇచ్చిన విందు సందర్భంగా మాట్లాడుతూ.. భారత్, రష్యాలకు దూరమయ్యాం అంటూ తన ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. ఆ రెండు దేశాలు చైనా చీకటి వలయంలో చిక్కుకున్నాయని పేర్కొన్నారు. దీనిపై శనివారం మీడియా ప్రశ్నించగా ఆయన స్పందించారు. రష్యా నుంచి భారత్ పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేస్తోందని, అది తనను చాలా నిరాశకు గురిచేసిందని చెప్పారు. 'భారత్‌తో సంబంధాల పునరుద్ధరణకు సిద్ధంగా ఉన్నారా..?' అని మీడియా ప్రశ్నించగా.. 'కచ్చితంగా' అని ట్రంప్ బదులిచ్చారు. 'నేను ఎప్పుడూ అదే కోరుకుంటా. ప్రధాని మోడీతో నేను ఎప్పుడూ స్నేహంగానే ఉంటా. ఆయన గొప్ప ప్రధాని. కానీ.. ప్రస్తుతం ఆయన చేస్తున్నది నాకు నచ్చడంలేదు. భారత్–అమెరికా దేశాల మధ్య ప్రత్యేకమైన బంధం ఉంది. దీనిపై ఆందోళన అవసరం లేదు' అని చెప్పారు.ఇటీవల మోడీ అమెరికాలో పర్యటించిన విషయాన్ని కూడా ట్రంప్ గుర్తు చేశారు. శుక్రవారం ఆయన ట్రూత్ సోషల్‌లో.. 'భారత్, రష్యాలను అమెరికా కోల్పోయింది. అవి రెండూ చైనా చీకటి వలయంలో చిక్కుకున్నాయి' అని పేర్కొన్నారు. ఆ పోస్టుతోపాటు ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌లు కలిసి ఉన్న ఫొటోను కూడా ట్రంప్ పంచుకున్నారు. ఆ మూడు దేశాలు సుదీర్ఘ, సుసంపన్న భవితవ్యం కలిగి ఉండాలని కోరుకుంటున్నట్లు వ్యంగ్య కామెంట్ చేశారు.

## అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది: ప్రధాని మోడీ

**వాషింగ్టన్, సెప్టెంబరు 6:** రష్యా నుంచి తక్కువ ధరకు చమురు కొనుగోలు చేస్తూ ఉక్రెయిన్‌తో యుద్ధానికి సహకరిస్తోందంటూ భారత్‌పై అమెరికా అధ్యక్షుడు తీవ్ర ఆగ్రహంతో ఉన్న విషయం తెలిసిందే. ఇందుకుగానూ భారత్‌పై భారీ సుంకాలు విధించారు. ట్రంప్ టారిఫ్స్‌తో ఇరు దేశాల మధ్య విభేదాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా కీలక పరిణామం చేటుచేసుకుంది. న్యూఢిల్లీపై విమర్శలు చేస్తూ వస్తున్న ట్రంప్.. తాజాగా స్వరం మార్చారు. భారత్–అమెరికా మధ్య ప్రత్యేక బంధం ఉందని, ప్రధాని మోడీతో స్నేహంగా ఉంటానని పేర్కొన్నారు. అంతేకాదు మోడీ గొప్ప ప్రధాని అంటూ కితాబిచ్చారు. ట్రంప్ వ్యాఖ్యలపై ప్రధాని మోడీ తాజగా స్పందించారు. ట్రంప్ సానుకూల వైఖరి అభినందనీయమంటూ ఎక్స్‌లో రాసుకొచ్చారు. భారత్, అమెరికా మంచి భవిష్యత్తు, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం ఈ పోస్టు వైరల్‌గా మారింది.అంతకుముందు భారత్–అమెరికా బంధంపై ట్రంప్ ట్రూత్‌లో ఓ పోస్టు పెట్టిన విషయం తెలిసిందే.

## చంద్ర గ్రహణం

>> నిమిషాల పాటు వుండనున్న గ్రహణ కాలంలో చంద్రుడిని గ్రహణం పూర్తిగా కమ్మేసే సమయం 82ని మిషాలుగా వుండనుంది. గ్రహణ మధ్య కాలం రాత్రి 11.41 గంటు. మోక్ష కాలం అర్ధరాత్రి 1.31 గంటలు. ఈ గ్రహణం భారత్‌తో పాటు ఆసియా, ఆస్ట్రేలియా, ఐరోపా, హిందూ మహా సముద్రం, అంటార్కిటికా. అట్లాంటిక్ మహా సముద్రా ప్రాంతంల్లోనూ కనిపించనుంది. ఇలాంటి గ్రహణం చాలా అరుదుగా సంభవిస్తుందని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. సూర్యుడు, చంద్రుడి మధ్యలో భూమి వచ్చినపుడు భూమి నీడ చంద్రుడిపై పడు తుంది. దీనివల్ల చంద్రుడు కొంత చీకటిగా లేదా పూర్తిగా చీకటిగా కనిపిస్తాడు. కాగా సంపూర్ణ చంద్ర గ్రహణంలో చంద్రుడు పూర్తిగా భూమి నీడలో కి వస్తాడు. ఈ సమయంలో సూర్యకాంతి చంద్రుడిని నేరుగా చేరదు. భూమి వాతారణంలో ఎరుపు, నారింజ రంగు కాంతి చంద్రుడిని చేరడం వల్ల ఇది బ్లడ్ మూన్‌లా కనిపిస్తుంది. కాగా ఈ గ్రహణాన్ని ఎటువంటి కళ్లద్దాలు లేకుండా చూడవచ్చని సైంటిస్టులు చెబుతున్నారు. కానీ బైనాక్యులర్, టె లిస్కోప్ ఉపయోగిస్తే మరింత స్పష్టంగా చూడవచ్చు. గ్రహణ సమయం ఆయా దేశాల సమయాన్ని బట్టి మారుతుందని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. కాగా గ్రహణ సూతకాలం ఆదివారం మధ్యాహ్నం 12.57 గంటలకే మొదలవుతుందని వారంటున్నారు. ఇదే సమయంలో ఆలయాలను మూసివేయాలని, ఇళ్లలో పూజగదులను మధ్యాహ్నం 12 గంటలకే మూసివేయాలని వారు చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో శ్రీకాళహస్తి దేవాలయం మిన హా తిరుపతి సహా అన్ని పుణ్యక్షేత్రాలు, దేవాలయాలను ఆదివారం మధ్యాహ్నం నుంచే మూసివేయనున్నారు. ఇక గ్రహణం తెల్లవారు జామున 1.26 గంటలకు ముగుస్తున్నా తెల్లవారుజామున సూర్యోదయానికి గంట ముందు వరకు సూతకాలం వుంటుందని ఆగమ పండితులు చెబుతున్నారు. దీ ని తరువాతే స్నానాధికాలు చేసి, ఇళ్లతో పాటు ఆలయాలను, పూజా గదులను కడగాలని, విగ్రహాలకు సంప్రోక్షణ చేయాలని ఆగమ పండితులు చెబుతున్నారు. కుంభరాశి, మిన రాశుల వారిపై ఈ గ్రహణం ప్రభావం వుంటుందని. ఈ రాశుల వారు గ్రహణ సమయంలో దైవ ప్రార్థన చేయాల ని వారంటున్నారు. ఇక ఆదివారం సాయంత్రం ఆరు గంటలకే భోజనాలు పూర్తి చేయాలని వారు చెబుతున్నారు. గర్భిణీ స్త్రీలు గ్రహణ సమయం లో బయటకు రావద్దని, ఇళ్లలోనే వుండాలని వారంటున్నారు. గ్రహణం ముగిసిన తరువాత అంటే సోమవారం ఉదయం ఆలయాలలో దాన, ధర్మాలు చేయడం మంచి ఫలితాలను ఇస్తుందని ఆగమ పండితులు చెబుతున్నారు.

## వారం - వర్జ్యం

07-09-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
○పౌర్ణమి రా. 11.35
శతభిష రా. 9.38
వర్జ్యం : రా. 11.41-12.12
దు.సా. 4.35-5.24
శుభసమయం:ఉ. 6.30-7.15,సా. 7.30-8.10
రాహుకాలం - సా. 4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** వివాదాస్పదమైన అంశాలలో తల దూర్చకండి. "తప్పించుకు తిరుగు వాడు ధన్యుడు సుమతీ" అన్నారు.

**వృషభం:** అనుకూల వాతావరణం కొత్త ఆశలకు దారితీస్తుంది. ప్రయాణాలు.

**మిథునం:** అధికారులు, సహోద్యోగులతో సామరస్యంగా మెలిగి లాభపడతారు.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**సింహం:**బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. శుభవార్తలు.

**కన్య :** సన్నిహితులు నుండి కీలక సమాచారం అందుకుంటారు. విరాళాలు సేకరిస్తారు.

**తుల :**పుస్తక పఠనం యందు ఆసక్తి కలిగి వుంటారు. సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృశ్చికం:** ఏ పనిని చేపట్టినా విజయవంతంగా పూర్తి చేస్తారు. ఇంటా బయటా అనుకూలం.

**ధనుస్సు:** నూతన పెట్టుబడులకు అనుకూలమైన కాలం. ఋణ బాధల నుండి బయటపడుతారు.

**మకరం:** కోర్టుకేసులు పరిష్కార దశకు చేరుకుంటాయి. భూములు కొనుగోలు యత్నాలు చేస్తారు.

**కుంభం:**సంఘంలో మీకంటూ ఓ ప్రత్యేక గౌరవం ఏర్పడుతుంది. వివాహ యత్నాలు కలిసి వస్తాయి.

**మీనం :** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. నూతన కాంట్రాక్టులు లభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కృష్ణా నదిపై ఐకానిక్ కేబుల్ వంతెన!

>> నమోదు చేసి, సబ్మిట్ చేయాలి. ఈ ఓటింగ్ ప్రక్రియ పూర్తిగా ప్రజల అభిప్రాయాన్ని ప్రతిబింబించేలా డిజైన్ చేశారు. ఈ నాలుగు డిజైన్‌లు కూడా కూచిపూడి నృత్య కళ, ఆధునిక ఇంజనీరింగ్ శైలి మేళవింపుతో ఉన్నాయి. హస్త ముద్ర రూపంలో: ఈ డిజైన్ కూచిపూడి నృత్యంలోని హస్త ముద్రను పోలి ఉంటుంది. రేడియేటింగ్ స్టైల్లో కేబుల్స్ ఉండటం వల్ల ఇది ఒక శక్తివంతమైన నిర్మాణంగా కనిపిస్తుంది. ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని, నాట్య కళను సమగ్రంగా చూపుతుంది. జంట పైలాన్ బ్రిడ్జ్ ఎరుపు, తెలుపు రంగుల్లో రూపొందిన ఈ డిజైన్ రెండు పైలాన్‌లతో ఉంటుంది. ఇది కూచిపూడిలో కనిపించే స్వస్తిక ముద్రను పోలి ఉంటుంది. ఇది భారతీయ సంస్కృతికి, సాంప్రదాయానికి చిహ్నంగా ఉంటుంది.ఎ ఆకార వంతెనఅమరావతిని సూచించేలా ఈ డిజైన్ ఆంగ్ల అక్షరం ఎ రూపంలో ఉంటుంది. అమరావతి పేరుని సూచించేలా ఉండటం, అభయ ముద్రలా ఉండటం వల్ల ఇది శాంతి, రక్షణకు సంకేతంగా కనిపిస్తుంది. ఇది అత్యంత ఆధునికతను ప్రతిబింబిస్తుంది.ఒ.ఒ నమునాను కూచిపూడిలోని కపోత ముద్ర ఆధారంగా డిజైన్ చేశారు. చేతులు ఎత్తి నమస్కరించేలా ఉంటూ, ఓ స్వాగత ద్వారంలా కనిపిస్తుంది. ఇది సందర్శకులకు ఓ సంస్కృతిక అర్థం కలిగిన అపూర్వ అనుభూతిని కలిగిస్తుంది. ఈ ఐకానిక్ కేబుల్ వంతెన అమరావతిలోని రాయపూడి నుంచి ఎన్టీఆర్ జిల్లా మూలపాడు వరకు నిర్మించనున్నారు. దాదాపు 5 కి.మీ. పొడవుతో, ఇది రాజధానిని విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారికి అనుసంధానిస్తుంది. వంతెన పూర్తయిన తర్వాత, ఇది పర్యాటక ఆకర్షణగా మారే అవకాశమూ ఉంది. పక్కనే ఉన్న ప్రాంతాల అభివృద్ధికి సైతం దోహదపడుతుంది.

ఈ ఐకానిక్ బ్రిడ్జ్ కేవలం ఒక రహదారి కట్టడమే కాదు. ఇది మన సంస్కృతిని, కళను, అభివృద్ధిని ప్రపంచానికి చాటే ఒక ఐకానిక్ వంతెగా నిలవనుంది. ప్రజలే ఓటు వేసి ఎంచుకునే ఈ డిజైన్, అమరావతి నగరానికి శాశ్వత గుర్తింపునిస్తుందనే దానిలో ఎటువంటి సందేహం లేదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ డిజైన్లలో మీకు ఏది ఇష్టమో మీరు ఓటు వేయడం ద్వారా అమరావతి నగర భవిష్యత్తులో మీ వంతు పాత్రను పోషించవచ్చు. మీరు ఇంకా ఓటు వేయలేదు అంటే, ఇప్పుడే వెబ్‌సైట్‌కి వెళ్లి ఓటు వేయండి. మీ అభిప్రాయం అమరావతి రూపాన్ని తీర్చిదిద్దుతుంది!. ఇది మన సంస్కృతి, కళ, అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తుంది.

## లిక్కర్ కేసు నిందితులు ముగ్గురికి బెయిలు

**విజయవాడ,సెప్టెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ లిక్కర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మద్యం కుంభకోణంలో కేసులో నిందితులుగా ఉన్న ఏ31ధనుంజయ రెడ్డి, ఏ32కృష్ణ మోహన్ రెడ్డి, ఏ33 బాలాజీ గోవిందప్పలకు ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేస్తూ సంచలన తీర్పు వెలువరించింది. ముగ్గురు నిందితులు డిఫాల్ట్ బెయిల్ పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఇరువర్గాల వాదనలు ముగిసినట్లు తెలిపింది.శనివారం ముగ్గురికీ బెయిల్ మంజూరు చేస్తూ.. ఏసీబీ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడు రాజ్ కసిరెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు మే 14న బాలాజీ గోవిందప్ప, మే 17న ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిలను సిట్ అరెస్ట్ చేసింది. ఈ నేపథ్యంలో ముగ్గురు బెయిల్ కోసం.. ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో ఏసీబీ కోర్టు విచారణ చేపట్టింది. ఈ మేరకు ఇవాళ(శనివారం) బెయిల్ మంజూరు చేస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే.. ముగ్గురు పాస్‌పోర్ట్‌లు అధికారులకు అప్పగించాలని కోర్టు ఆదేశించింది. ఒక్కొక్కరు లక్ష చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని తెలిపింది. జగన్ ప్రభుత్వం హయాంలో మద్యం విక్రయాల లావాదేవిలన్ని నేరుగా జరిగాయి. అంటే ఎక్కడ డిజిటల్ చెల్లింపులు అనేవి జరగలేదు. దీంతో ఈ ప్రభుత్వంలో జే బ్రాండ్ మద్యం విక్రయాలకు తెర తీశారు. ఈ మద్యం తాగడం వల్ల అనేక మంది మృత్యువాత పడ్డారు. అలాగే పలువురు అనారోగ్యానికి గురయ్యారు. అంతేకాకుండా.. ఈ మద్యం విక్రయాల్లో భారీగా అవినీతి చోటు చేసుకుందంటూ ఆరోపణలు సైతం వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం మద్యం కుంభకోణంపై సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ కేసులో కీలక నిందితుడు రాజ్ కసిరెడ్డిను సిట్ అధికారులు అరెస్ట్ చేసి.. విచారించారు. అతడు ఇచ్చిన సమాచారం ఆధారంగా విశ్రాంత ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డితోపాటు బాలాజీ గోవిందప్పలను సిట్ అధికారులు అరెస్ట్ చేశారు.

## బిసి సంక్షేమ శాఖకు స్కోచ్ అవార్డు

>> పక్కదారి పట్టించారన్నారు. బీసీల స్వయం ఉపాధి యూనిట్లు అందజేయకుండా నోట్లో మట్టికొట్టారన్నారు. నా బీసీలంటూ వెనుకబడిన తరగతుల వారిని జగన్ ఓటు బ్యాంకుగానే చూశాడన్నారు. బీసీల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. ఈ అవార్డు రాకతో తమపై మరింత బాధ్యత పెరిగిందని మంత్రి సవిత తెలిపారు.




న్యూఢిల్లీలోని మయూర్ విహార్ వద్ద ఉన్న ఫ్లైఓవర్ కింద ఆశ్రయం పొందుతున్న వరదబాధిత ప్రజలు

## రాజధాని వైభవానికి ప్రతిబింబం
# అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్

>> సంబంధించిన వాస్తవ సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచుతుందన్నారు. రానున్న రోజుల్లో అమరావతి ప్రాంతంలో ధరలు పెరిగే అవకాశం ఉందని, ప్రస్తుతమే పెట్టుబడులకు అనువైన సమయమన్నారు. రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ పరుచూరి మాట్లాడుతూ ఎ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించే స్థిరాస్తి ఉత్సవాన్ని పురపాలక శాఖ మంత్రి నారాయణ ప్రారంభించనున్నారన్నారు. అరవైకి పైగా ప్రదర్శన సంస్థలు తమ ఉత్పత్తులను ప్రజలకు వివరిస్తాయన్నారు. రాష్ట్ర కోశాధికారి చావా రమేష్ మాట్లాడుతూ సాధారణ రిజిస్ట్రేషన్ తో ప్రతి ఒక్కరికీ ఉచిత ప్రవేశం కల్పించామని, ప్రాపర్టీ ఫెస్టివల్ వద్ద తక్షణ రిజిస్ట్రేషన్ సదుపాయం కూడా అందుబాటులో ఉందని వివరించారు. సెంట్రల్ జోన్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం స్థిరాస్తి రంగాన్ని బలోపేతం చేయటం వల్లే ప్రస్తుతం విభిన్న ప్రాజెక్టులు వినియోగదారులకు అందుబాటుకి వచ్చాయన్నారు. సెంట్రల్ జోన్ ప్రధాన కార్యదర్శి ఎస్ వి రమణ మాట్లాడుతూ అమరావతి నిర్మాణం వేగవంతమైన తరుణంలో అందరి దృష్టి ఇక్కడే ఉందన్నారు. కార్యక్రమంలో సిఆర్డిఎ ప్రతినిధులు , సీతారామయ్య, వాసిరెడ్డి వంశీ, పివి కృష్ణ, కోడే జగన్, తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం దసరా సమయంలో నిర్వహించనున్న విజయవాడ ఉత్సవ్ ను ప్రజలలోకి తీసుకువెళ్లేలా నారెడ్కో వేదిక ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా ప్రతినిధి బృందం నిర్ణయించింది.

## నిమజ్జనంలో విషాదం
### కొత్తపట్నం బీచ్‌లో సముద్రంలో మునిగి ఇద్దరు మృతి

**కొత్తపట్నం. సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలం మోటుమాల గ్రామానికి చెందిన పురిని నాగరాజు (50) ఈయనకు ఇద్దరు పిల్లలు ఉన్నట్లు, మరో మృతుడు పురిని పాల చంద్రరావు (45) ఈయనకు ఇద్దరు ఆడపిల్లలు ఒక మగ పిల్లోడు, ఉన్నట్లు సమాచారం. చిన్నపిల్లలు కావడంతో వారి యొక్క ఆవేదన వర్ణనాతీతంగా ఉన్నది. మోటు మాల గ్రామం మొత్తం శోకసముద్రంలో మునిగిపోయింది. వివరాల్లోకెళ్తే ప్రతి సంవత్సరం మోటుమాల గ్రామంలోని వినాయక నిమజ్జనాలు అన్ని ఒకేరోజు గుండుమాల సముద్ర తీరంలో జరుపుకుంటారు. ఈ సంవత్సరం కూడా శనివారం నిమజ్జనాలు జరిగాయి మధ్యాహ్నం ఒంటిగంటకు నిమజ్జన కార్యక్రమం ముగించుకొని అందరూ ఇళ్లకు చేరారనీ, మృతులతో పాటు మరో ముగ్గురు ఉన్నట్లు సముద్రం వద్ద ఉన్నట్లు సమాచారం. మృతుడు పురిని నాగరాజు సముద్రంలోకి వెళ్లి మునుగుతూ కొట్టుకుపోవడంతో మరో మృతులు బాలచందరావు తనను కాపాడుకోవడానికి వెళ్లగా ఇద్దరు సముద్రంలోకి కొట్టుకుపోయి తుది శ్వాస విడిచారు. మిగిలినవారు గ్రామస్తులు సమాచారం తెలియజేయడంతో స్థలానికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై వి సుధాకర్ హుటా హుటిన సాధన స్థలాన్ని చేరుకొని పరిశీలించడం జరిగింది. మృతదేహాలను ఒంగోలు రిమ్స్ హాస్పటల్ కు పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు ఎస్సై తెలియజేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఆయన తెలియజేశారు. మృతి చెందిన కుటుంబాలకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఫోన్ ద్వారా పరామర్శించి వారి యొక్క కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంబాలకు అండగా ఉంటానని తెలిపారు. అలాగే వినాయక నిమజ్జన సమయంలో అందరూ జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు.

## ఉక్రెయిన్, రష్యా యుద్ధం ఆపలేకపోయా
### రిపబ్లికన్ ప్రతినిధులతో ట్రంప్

**వాషింగ్టన్, సెప్టెంబరు 6:** ఎన్నికలలో తానున ఇచ్చిన ఒక ముఖ్యమైన హామీని నెరవేర్చడంలో విఫలమయ్యానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బహిరంగంగా అంగీకరించారు. రష్యా ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధాన్ని ఆపలేకపోయానని, అది తాను ఎదుర్కొన్న సమస్యల్లోకెల్లా అత్యంత కఠినమైనదని ఆయన పేర్కొన్నారు. వైట్‌హౌస్‌లోని రోజ్ గార్డెన్‌లో కాంగ్రెస్ సభ్యులతో ఏర్పాటు చేసిన విందు సమావేశంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో తనకు సత్సంబంధాలు ఉండటం వల్ల ఈ యుద్ధాన్ని చాలా సులభంగా ఆపగలనని మొదట భావించానని, కానీ అది జరగలేదని అన్నారు. నేను ఎన్నో యుద్ధాలను ఆపాను. కానీ అన్నింటికంటే సులభం అనుకున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధమే అత్యంత కఠినమైనదిగా మిగిలిపోయిందని ఆయన వ్యాఖ్యానించారు. తాను అధికారంలోకి వచ్చాక ఏడు సుదీర్ఘ యుద్ధాలను ఆపానని తెలిపారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న కొన్ని అంతర్జాతీయ వివాదాలను కేవలం గంటల వ్యవధిలోనే పరిష్కరించగలిగానని ట్రంప్ ఈ సందర్భంగా చెప్పారు. కానీ ఉక్రెయిన్ విషయంలో మాత్రం ఆశించిన ఫలితం రాలేదని వివరించారు. గత ఏడు నెలల కాలంలో తాను చేసినంతగా ఎవరూ చేయలేదని ట్రంప్ వ్యాఖ్యానించారు. 31 ఏళ్లుగా కొనసాగుతున్న ఒక ఘర్షణ ముగియడం అసాధ్యమని అందరూ భావించారని, కానీ తాను రెండు గంటల్లో ముగించానని అన్నారు. కాగా, తాను అధ్యక్షుడిగా ఎన్నికైతే కేవలం 24 గంటల్లోనే రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలుకుతానని ట్రంప్ తన ప్రచారంలో పదేపదే హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే, అధికారం చేపట్టిన తర్వాత ఈ విషయంలో చెప్పుకోదగ్గ పురోగతి కనిపించలేదు. ఇటీవలే ఆగస్టులో చరిత్రాత్మక అలస్కా సదస్సులో ఇరు పక్షాలతో చర్చలు జరిపినా, ఎలాంటి అధికారిక ఒప్పందం కుదరకపోవడం గమనార్హం.

# తురకపాలెంలో ప్రతిఒక్కరి హెల్త్ ప్రొఫైల్ సిద్ధం కావాలి
### రేపటికల్లా రెడీ చేయండి: అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం

**విజయవాడ సెప్టెంబర్ 6,ప్రభాతవార్తప్రతినిధి:** అంతుచిక్కని ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు లోతైన అధ్యయనం చేయడం ద్వారా వాటి పరిష్కారానికి కృషి చేయాల్సి బాధ్యతను హెల్త్ విభాగంలో క్షేత్రస్థాయి నుంచి ఉన్నత వైద్యాధికారుల వరకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఏపీ చంద్రబాబు నాయుడు అన్నారు. కొన్ని రోగ లక్షణాలు అంతు చిక్కవు వాటిని ప్రాథమిక స్థాయిలోనే గుర్తించాలన్నారు.ఏ రోగం వల్ల ప్రాణ నష్టం ఉండకూదన్నారు.చికిత్స అందిస్తునే రోగుల దగ్గర నుంచి నమునాలను సేకరించి, నూతన తరుణోపాయాలను అందుబాటులోకి తేవాలన్నారు.గత రెండు నెలలుగా గుంటూరు జిల్లా తురకపాలెంలో అంతుచిక్కని వ్యాధితో సంభవిస్తున్న వరుస మరణాలపైనా, ఆ గ్రామంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైద్యారోగ్య శాఖాధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించారు. తన క్యాంపు కార్యాలయంలో దీనిపై చర్చించిన ముఖ్యమంత్రి అధికారులకు పలు మార్గదర్శకాలు జారీ చేశారు. జూలై, ఆగస్ట్ నెలల్లో ఈ గ్రామం నుంచి 20 మంది చనిపోవడానికి గల కారణాలపై మొదట దృష్టి పెట్టాలన్నారు.ఇది సామాన్య విషయం కాదన్నారు.అందుకే ముందుగా అనుమానిత లక్షణాలపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. అన్నికోణాల్లోనూ పరిశీలించి, తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం శని, ఆది వారాలు ప్రత్యేక వైద్య బృందాలు తురకపాలెం పంపించాలని... గ్రామంలోని అందరికీ నిర్దేశిత 42 వైద్య పరీక్షలు నిర్వహించి సోమవారం కల్లా హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలన్నారు. అక్కడ ప్రజల్లో నమ్మకాన్ని పెంచాల్సిన బాధ్యత వైద్యాధికారులదేనని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి... దీనిని హెల్త్ ఎమర్జెన్సీగా పరిగణించాలన్నారు. అనారోగ్య తీవ్రత ఎక్కువగా ఉన్నవారిని ఆస్పత్రుల్లో చేర్పించి అత్యవసర చికిత్స అందించాలని ఆదేశించారు.

**కేంద్ర వైద్య బృందాల సాయం తీసుకోండి**

సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ "ఎయిమ్స్ సహా కేంద్ర వైద్య బృందాలు రప్పించండి...అవసరమైతే అంతర్జాతీయ వైద్యుల సాయం తీసుకోండి... పీల్చే గాలి, తాగే నీరు, తినే తిండి, భూమి ద్వారా బ్యాక్టీరియా వ్యాపించే అవకాశం ఉంది. అప్రమత్తంగా వ్యవహరించండి. తురకపాలెంలో అందరికీ సురక్షిత తాగునీరు అందించండి. పరిశుభ్రమైన వాతావరణం, ఆహారంపై అవగాహన కల్పించండి. ప్రతీ రోగిని వైద్య పర్యవేక్షణలో ఉంచాలి. హెల్త్ ప్రొఫైల్ నిరంతరం పర్యవేక్షించాలి. కొత్త కేసులు ఏమాత్రం నమోదుకాకూడదు. పరిస్థితులు నియంత్రణలోకి రావాలి... స్థానికుల్లో నమ్మకాన్ని పెంచాలి. జ్వరంతో బాధపడుతున్నవారి విషయంలో మరింత జాగ్రత్తగా ఉండండి" అని సీఎం సూచించారు.మరోవైపు తురకపాలెంలో ప్రస్తుతం ఉన్న కేసులను పరిశీలిస్తే "మెలియోయిడోసిస్ లక్షణాలు ఉన్నట్టు వైద్యాధికారులు అనుమానం వ్యక్తం చేశారు. బ్లడ్ శాంపిల్స్ ల్యాబులకు పంపడం జరిగిందని... 72 గంటల్లో రిపోర్టులు వస్తాయని ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు. పశుపోషణ పైనా ఎక్కువ మంది ఆధారపడటంతో పశువుల నుంచి ఏమైనా బ్యాక్టీరియా వ్యాప్తి చెందవచ్చనే కోణంలోనూ పరిశీలన జరుపుతున్నామన్నారు. తురకపాలెంలో డయాబెటిస్, హైపర్ టెన్షన్, కార్డియాక్, బ్రెయిన్ స్ట్రోక్ వంటి వ్యాధులు ఎక్కువగా ఉన్నాయని... అలాగే అక్కడ ఆల్కహాల్ వినియోగం అధికంగా ఉందని, స్టోన్ క్రషర్లు ఆ ప్రాంతంలో ఎక్కువగా ఉండటంతో వాతావరణ నాణ్యతను కూడా చెక్ చేస్తున్నామని వివరించారు. మొదట జ్వరం, దగ్గు, తర్వాత ఊపిరితిత్తులు దెబ్బతినడం వంటి లక్షణాలు ఎక్కువ మందిలో సాధారణంగా కనిపిస్తున్నాయని అధికారులు చెప్పారు. యాంటిబయాటిక్స్ ఆరు వారాలు నిరంతరాయంగా వాడటం వల్ల వ్యాధి నియంత్రణలోకి వస్తోందని చెప్పారు. దీనిపైన మరింత లోతుగా అధ్యయనం చేస్తున్నామన్నారు. మైక్రోబయాలజీ డిపార్ట్‌మెంట్ కూడా పరిశోధన చేస్తోందని తెలిపారు.

మెలియోయిడోసిస్ ప్రధానంగా భూమిలోనూ, నిల్వ నీరులో, తడి నేలలో ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా వర్షాకాలంలో, వరదల సమయంలో వ్యాప్తి చెందుతుంది. డయాబెటిస్, కిడ్నీ, లివర్ సమస్యలు ఉన్నవారు... వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు... రైతులు, నీటిలో ఎక్కువగా పనిచేసేవారు ఈ వ్యాధికి గురయ్యే అవకాశం ఉంటుందని వైద్యులు చెప్పారు. మట్టిలో, నీటిలో ఉన్న బ్యాక్టీరియా గాయాలు లేదా చర్మ పగుళ్ల ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుందన్నారు. కాలుష్యమైన నీరు తాగినా, ఒక్కోసారి శ్వాస ద్వారా కూడా సంక్రమించవచ్చని చెప్పారు.

# ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్ సస్పెన్షన్

## విచారణకు ఆదేశించిన కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ,సెప్టెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడకు చెందిన బొగ్గవరపు నరసింహా కుమార్ మరో అయిదుగురు వ్యక్తులు కలసి విజేత ఇండస్ట్రీస్ ఏర్పాటు చేసారు.ఎన్.టి.ఆర్ జిల్లా, వత్సవాయి మండలం, భీమవరం గ్రామంలో భూమి రిజిస్ట్రేషన్ లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆ సంస్థ మేనేజింగ్ పార్టనర్ గా వ్యవహరిస్తున్న గోనుగుంట్ల లక్ష్మణకుమార్ మరణించారు. ఆయన ఆస్తులను ఆయన వారస్తులను విస్మరించి. అతని సోదరి పులిపాటి లక్ష్మీ సుకన్య పేరుతో ఆన్ రిజిస్టర్ వీలునామా బంధువుల సృష్టించారు.దాంతో మృతుని వారసులు,సహా కంపెనీ ప్రతినిధులు విజయవాడ సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసారు.దాంతో వాస్తవాస్తవాలు విచారించిన కలెక్టర్ మార్గదర్శనంలో సబ్‌కలెక్టర్ లక్ష్మీ సుకన్య పేరిట జారీచేసిన పట్టాదారు పాస్ పుస్తకాన్ని రద్దు చేయాలని ఆదేశాలు జారీ చేసారు.సబ్ కలెక్టర్ ఆదేశాలను అమలు చేయకుండా... ఆస్తిని రిజిస్టర్ చేసిన సబ్ రిజిస్ట్రార్, పి.ఆర్.జి.యస్ లో వచ్చిన ఫిర్యాదుతో విచారణ చేయించిన కలెక్టర్ లక్ష్మీశ వాస్తవమని తేలడంతో రిజిస్టర్ చేసిన అప్పటి జగ్గయ్యపేట ఇన్ ఛార్జ్ సబ్ రిజిస్ట్రార్, . ఇప్పటి సీనియర్ అసిస్టెంట్ వి.రామకృష్ణను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.



# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతున్న ఏడుకొండలు!

**16న కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం**
**23న అంకురార్పణ**
**24న ధ్వజారోహణం**

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగ వైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలు అత్యంత వేడుకగా జరిపించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమైంది. ఇప్పటికే ఏడుకొండలు, ఆలయం పరిసరాలు పూర్తిగా గ్యాలరీలు, ఇనుపకంచెల ఏర్పాటు పనులు మొదలయ్యాయి. సెప్టెంబర్ 24వతేదీ నుండి అక్టోబర్ 2వతేదీ వరకు జరిగే తిరుమలేశుని తొమ్మిదిరోజుల ఉత్సవాలకు తొలిఘట్టంగా 16వతేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 23వతేదీ అంకురార్పణ చేపడతారు. తిరుమలకొండపై ప్రతిరోజూ ఉత్సవాలు, సేవలే. ఏడాదికోసారి తొమ్మిదిరోజులు నిర్వహించే బ్రహ్మోత్సవాలకు దేశవిదేశాల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలివస్తారు. బ్రహ్మోత్సవాలకు కొండ సర్వాంగసుందరంగా ముస్తాబవుతోంది. ఇలవైకుంఠం నుంచి కలియుగవైకుంఠానికి సాక్షాత్తు శ్రీమహావిష్ణువు శ్రీవేంకటేశ్వరునిగా ఆవిర్భవించడం, ఆనాటి నుంచి నేటికీ అంగరంగవైభవంగా దేవుని బ్రహ్మోత్సవాలను అకుంఠిత దీక్షతో, భక్తిశ్రద్ధలతో టిటిడి యంత్రాంగం జరిపిస్తుండటం పరిపాటిగా మారింది. 24వతేదీ బుధవారం సాయంత్రం జరిగే ధ్వజారోహణంతో ఉత్సవాల వేడుకలు మొదలుకానున్నాయి. శ్రీదేవిభూదేవి ఉభయదేవేరులతో కలసి శ్రీమలయప్పస్వామికి మంగళవారం ఉదయం బంగారువాకిలిలో విశేష సమర్పణ చేస్తారు. యాగశాలలో సంప్రదాయ కార్యక్రమాల అనంతరం ఉత్సవర్లతో బాటు అనంత,గరుడ,చక్రత్తాళ్వార్, సేనాధిపతి ధ్వజపటం తదితరాలను తిరుచ్చిలో నాలుగుమాఢవీధుల్లో ప్రదక్షిణగా ఆలయానికి వేంచేపుచేస్తారు. సాయంత్రం మీనలగ్నంలో ధ్వజస్తంభంపైకి గరుడపటాన్ని అధిరోహిస్తారు. ఈ కార్యక్రమం అనంతరం ఏడుకొండలవాని వాహనసేవలు ఆరంభమవుతాయి. తొలివాహనంగా బుధవారం రాత్రి 9గంటలకు మలయప్పస్వామి ఉభయదేవేరులతో కలసి ఏడుతలల పెద్దశేషవాహనంపై అధిరోహించి ఆలయమాఢవీధుల్లో ఊరేగుతారు.

అక్టోబర్ 1వతేదీ రాత్రి అశ్వవాహనసేవవరకు వివిధ వాహనసేవలు ఉదయం,రాత్రి వేళల్లో ఆగమోక్తంగా ఊరేగిస్తారు. 24వతేదీ రాష్ట్రప్రభుత్వం తరపున వేంకటేశ్వరస్వామికి సిఎం చంద్రబాబునాయుడు పట్టువస్త్రాలు సమర్పిస్తారు.

అనంతరం రంగనాయకుల మండపంలో 2026కు సంబంధించిన నూతన సంవత్సర క్యాలండర్లు, డైరీలు ఆవిష్కరిస్తారు. ఉత్సవాలు జరిగే ఆ తొమ్మిదిరోజులు తెల్లవారుజామున సుప్రభాతం, తోమాల,అర్చన ఏకాంతంగా జరిపిస్తారు.

# తిరుమల సమాచారం

## ఆగమోక్తంగా పుష్కరిణిలో చక్రస్నానం



**తిరుమల,సెప్టెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** భాద్రపదమాసం శుక్లచతుదర్ధశిన అనంత పద్మనాభవ్రతం సందర్భంగా శనివారం ఎంతో పవిత్రమైన రోజు స్వామివారి పుష్కరిణిలో చక్రస్నానమహోత్సవం ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఉదయం ఆలయంలో పూజలు చేసిన తరువాత సుదర్శన చక్రత్తాళ్వార్‌ను ఆలయం నుండి ఊరేగింపుగా మాఢవీధుల్లో తీసుకెళ్ళి వరాహస్వామి ఆలయం చెంత ఉన్న స్వామిపుష్కరిణిలో పాలు,పెరుగు,తేనె,చందనం, కొబ్బరినీళ్ళు, పసుపుతో అభిషేకం చేశారు. అనంతరం చక్రస్నానం నిర్వహించారు. శ్రీమహావిష్ణువు అనంతకోటి రూపాలలో కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామికి ఉన్న ప్రాశస్త్యం అనంతపద్మనాభస్వామికి ఉంది. ఈ నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలో ప్రధానమైన అనంతపద్మనాభవ్రతాన్ని తిరుమలలో ఆఅర్చకులు అగమోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు .అదే సమయంలో భక్తులు కూడా పవిత్రస్నానాలాచరించారు. ప్రతినెలా పౌర్ణమి ఘడియల్లో తిరుమలలో జరిగే గరుడసేవ ఆదివారం రద్దయ్యింది. చంద్రగ్రహణం కారణంగా గరుడసేవ రద్దుచేసినట్లు టిటిడి తెలిపింది.

## శ్రీవారిసేవలో తెలంగాణ హైకోర్టు సిజె జస్టిస్ ఎకె సింగ్



**తిరుమల,సెప్టెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ అపరేశ్‌కుమార్‌సింగ్ శనివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. కుటుంబసమేతంగా ఆలయంవద్దకు విచ్చేసిన జస్టీస్ ఎకె సింగ్ దంపతులకు టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లుచేశారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కుకున్న ఆయన ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామివారిని దర్శించు కున్నారు. కానుకలు సమర్పించారు. రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి శేషవస్త్రం, చిత్రపటం బహుకరించారు. స్వామివారి దర్శనంతో ఆనందంగా వుందని తెలిపారు.

## స్వామివారి దర్శనంతో సకల శుభాలు

### - తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలి : దాసరి అరుణ్‌కుమార్



**తిరుమల,సెప్టెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో సకల శుభాలు కలుగుతాయని దాసరి అరుణ్‌కుమార్ తెలిపారు. తెలుగు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థించినట్లు తెలిపారు. దాసరి అరుణ్ కుమార్ దంపతులు శనివారం ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# శిశు సంక్షేమ శాఖలో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

## - స్త్రీ, శిశు సంక్షేమ అధికారి షేక్ రుక్సానా సుల్తానా బేగం

**విజయవాడ,ఆగస్టు 6,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారి షేక్ రుక్సానా సుల్తానా బేగం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వన్ స్టాప్ సెంటర్ (విజయవాడ)లో అడ్మినిస్ట్రేటర్ ఒక పోస్ట్, సైకో సోషల్ కౌన్సెలర్ ఒక పోస్టు భర్తీచేసేందుకు గతేడాది అక్టోబర్ 16న నోటిఫికేషన్ ఇచ్చి ఇంటర్వ్యూలు నిర్వ హించడం జరిగిందని.. అయితే ఇంటర్వ్యూలో ఎవరూ అర్హత సాధించనందున తిరిగి నోటిఫికేషన్ జారిచేసినట్లుశనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కాంట్రాక్టు లేదా ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేసేందుకు స్థానిక అర్హులైన 18 నుండి 42 సంవత్సరాల వయసు కలిగిన మహిళా అభ్యర్థులు నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ మహిళలకు 5 సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాలు గరిష్ట వయసులో సడలింపు ఉంటుందన్నారు. సెప్టెంబర్ 9 వరకు ఆసక్తిగల స్థానిక మహిళా అభ్యర్థులు నుండి దరఖాస్తులు డౌన్లోడు చేసుకొని.. పూర్తిచేసి, ధ్రువీకరణ పత్రాల నకళ్లను గజిటెడ్ అధికారిచే అటెస్ట్ చేయించి.. ఆ దరఖాస్తులను జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి వారి కార్యాలయం, డోర్ నెంబర్ 31 429/తి, గద్దె పూర్ణచంద్రరావు విధి, మారుతీ నగర్ సెకండ్ లేన్, విజయవాడ కార్యాలయంలో అభ్యర్థులు స్వయంగా సమర్పించాలని తెలిపారు.

# పోలీసు రక్షణతో ఫలించిన పెద్దారెడ్డి నిరీక్షణ

## భారీ బందోబస్తు మధ్య తాడిపత్రికి చేరిన పెద్దారెడ్డి

## 15 నెలల తర్వాత స్వేచ్ఛగా సొంతింటికి చేరుకున్న కేతిరెడ్డి



తన స్వగృహంలోకి ప్రవేశిస్తున్న మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి

**తాడిపత్రి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** గత శాసనసభ ఎన్నికల సందర్భంగా ఘర్షణలు చోటు చేసుకున్నప్పటి నుంచి తాడిపత్రిలోని తన సొంతింటికి దూరంగా ఉంటున్న తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి 15 నెలల తర్వాత ఎట్టకేలకు శనివారం భగత్‌సింగ్ నగర్‌లోని సొంతింటికి చేరుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి తాడిపత్రికి రావడానికి పెద్దారెడ్డి చేయని ప్రయత్నం లేదు. అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలతో భారీ బందోబస్తు మధ్య పోలీసు రక్షణ కల్పించడంతో పెద్దారెడ్డి నిరీక్షణ ఫలించింది. మొదట తన స్వగ్రామం తిమ్మంపల్లిలో ఆయన నిర్మించిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో భార్య రమాదేవితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉదయం 8.30 గంటలకు తాడిపత్రికి బయలు దేరారు. ఎస్పీ జగదీష్, ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరిల ప్రత్యేక పర్యవేక్షణలో ప్రధాన కూడళ్లతో పాటు ప్రత్యర్థులిద్దరి ఇళ్ల వద్ద ప్రత్యేక పోలీసు బలగాలతో గస్తీ ఏర్పాటు చేశారు. అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల అమలు తమ మెడకు చుట్టుకోకూడదనే పోలీసులు తగిన భద్రతతో పెద్దారెడ్డిని తాడిపత్రికి అనుమతించారు. అందుకు తగ్గట్లు ఇలియాజ్ బాషా అనే ఏఆర్ ఏఎస్పీ, నీలకంఠేశ్వరరెడ్డి, సూర్యనారాయణరెడ్డి అనే ఇద్దరు డీఎస్పీలతో పాటు 15 మంది సీఐలను, 19 మంది ఎస్సైలను, 16 మంది పీఎస్సైలను, 65 మంది ఏఎస్సై,హెడ్ కానిస్టేబుళ్లను, 175 మంది కానిస్టేబుళ్లను పోలీసు బందోబస్తుకు కేటాయించారు. వీరుగాక తాడిపత్రి సబ్‌డివిజన్‌లోని పోలీసులందరూ బందోబస్తు విధులకు హాజరయ్యారు. ప్రధాన రహదారి నుంచి పెద్దారెడ్డి ఇంటి వరకు పోలీసులతో మూడంచెల వ్యవస్థను ఏర్పాటు చేసి భద్రతా చర్యలు చేపట్టారు. పెద్దారెడ్డి ఇంటికి చేరుకోగానే అనుచరులు గుమ్మడికాయ కొట్టి ఆయనకు స్వాగతం పలికారు. మేడ మీద నుంచి ఇంటి పరిసరాలను పరిశీలించి ఏడాదిన్నర కిందటి పరిస్థితిని గుర్తుచేసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులకు పూర్తిగా సహరిస్తామని, తమ పార్టీ కార్యకర్తలు, ప్రజాసమస్యలపై మాత్రం శాంతియుతంగా గళమెత్తుతామని తెలిపారు.

# ప్రభుత్వ వైఫల్యానికి తురకపాలెం మరణాలు నిదర్శనం : వై.ఎస్ షర్మిల



**విజయవాడ, సెప్టెంబరు6 ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వ వైఫల్యానికి తురకపాలెం మరణాలు నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిల తెలిపారు. గత 5 నెలలుగా మరణాలు సంభవిస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఇప్పటి వరకూ 35 మంది మరణిస్తే కారణాలు అన్వేషించి అరికట్టకపోవడం సిగ్గు చేటని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంతుచిక్కని వ్యాధికి ఇంకా ఎంత మంది బలి కావాలని గ్రామస్తులు భయాందోళనలకు గురువుతున్నారని చెప్పారు. ప్రజలు ప్రాణ భయంతో విలవిల్లాడుతుంటే మహమ్మరిని అదుపు చేయకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి కమిటీని వేయాలని, గ్రామంలోని ప్రతి ఒక్కరికీ అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, పరిస్థితి అదుపులోకి వచ్చే వరకూ ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సకాలంలో స్పందించని కారణంగా ఇప్పటి వరకూ జరిగిన మరణాలకు బాధ్యత వహించి బాధిత కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం అందించాలని కోరారు.

# గ్లోబల్ మార్కెట్‌లో స్వయం సహాయక మహిళల ఉత్పత్తులు : కలెక్టర్ లక్ష్మీశ

## - ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**విజయవాడ,సెప్టెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి కుటుంబంలో ఒక మహిళను పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి ఆలోచనలను ఆచరణలోకి తీసుకొచ్చేందుకు ఏఐ ఫర్ ష్యూర్ కార్యక్రమానికి శ్రీకారంచుట్టామని ఎన్టీఆర్‌జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తమ ఉత్పత్తులను ఆధునిక సాంకేతికతతో గ్లోబల్ మార్కెట్లో అమ్మకాలు నిర్వహించుకొని.. ఆర్థిక ప్రగతి సాధించేందుకు అడుగులు ముందుకు వేయాలని జిల్లా కలెక్టర్‌పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని రైతు శిక్షణ కేంద్రంలో డీఆర్‌డీఏ, మెప్మా, యూసీడీ సంయుక్త ఆధ్వర్యంలో ఒక కుటుంబం ఒక పారిశ్రామిక వేత్త ఏఐ ఫర్ ష్యూర్ కార్యక్రమాన్ని కలెక్టర్ డా. జి.లక్ష్మీశపారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా జిల్లాలో ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త విధానాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని, ఇప్పటికే ఓ మంచి ఆలోచనను వ్యాపారంగా ఎలా మలచుకోవాలి, అవసరమైన ఆర్థిక వనరులను ఎలా సమకూర్చుకోవాలి? తదితర అంశాలపై మహిళా పారిశ్రామికవేత్తలతో బ్రాండింగ్, మార్కెటింగ్‌పై శిక్షణ ఇచ్చామని.. ఫలితంగా దాదాపు 700 మంది స్వయం సహాయక సంఘాల మహిళలు కొత్త వ్యాపారాలు ప్రారంభించి, లఖ్‌పతి దీదీలుగా ముందడుగు వేయడం జరుగుతోందన్నారు. ఇప్పుడు స్వయం సహాయక సంఘాల మహిళలు తమ ఉత్పత్తులను గ్లోబల్ మార్కెట్‌కు చేరువ చేసుకునేందుకు ఆధునిక సాంకేతికతను ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై ఏఐ నిపుణులతో 160 మంది స్వయం సహాయక సంఘాల మహిళా వ్యాపారవేత్తలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వివరించారు. చాట్‌జీపీటీ వంటి వాటి సహాయంతో బ్రోచర్లు, ఫ్లయర్లు, బ్యానర్లు వంటి వాటిని తయారు చేసుకోవడం, రీల్స్, షార్ట్స్‌ను రూపొందించి వాటిని వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టా తదితర సోషల్ మీడియా



వివరిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్

వేదికల్లోనూ మార్కెటింగ్ చేయవచ్చునని ...లపై శిక్షణ ... డిజిటల్ మార్కెటింగ్, ఈ కామర్స్ అవకాశాలను అందిపుచ్చుకునేలా చేయిపట్టి నడిపించడం జరుగుతోందన్నారు. పేపరుతో రూపొందించిన పర్యావరణహిత అందమైన బొమ్మలు, అలంకరణ ఉత్పత్తులు, వస్తువులు, హెర్బల్ ఉత్పత్తులు, మిల్లెట్స్ తాటిబెల్లంతో తయారుచేసిన ఆరోగ్యకర ఆహార ఉత్పత్తులు, స్పోర్ట్స్ వేర్, సంప్రదాయ, ఫ్యాషన్ వస్త్రాల డిజైన్లు, లెదర్ వస్తువులు వంటివి మన మహిళా శక్తి సృజనాత్మకతకు ప్రతిరూపాలన్నారు.

# దావోస్ గ్లోబల్ సమ్మిట్‌లో అంతర్జాతీయ భాగస్వామ్యాల అన్వేషణలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్




**విజయవాడ,సెప్టెంబర్ 6, ప్రభాత వార్తప్రతినిధి:** తమ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రపంచ భాగస్వామ్యాలు తెచ్చే అవకాశాలను ఆంధ్రప్రదేశ్ సమర్థంగా వినియోగించుకుంటుందని, ఆర్థిక సాంకేతికం, ఔషధం, సాంకేతిక రంగాల్లో భాగస్వామ్యం ద్వారా భవిష్యత్ సిద్ధమైన ఆర్థిక వ్యవస్థను నిర్మించడం తమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం అని మంత్రి శ్రీనివాస్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, స్వయం ఉపాధి సమాఖ్యలు , ప్రవాసాంధ్ర సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దావోస్‌లో శనివారం జరిగిన గ్లోబల్ ఎస్.ఎం.ఈ. సమ్మిట్‌లో రాష్ట్ర తరపున అంతర్జాతీయ నాయకులతో భేటీ అయ్యారు. లిక్టెన్‌స్టీన్ కమ్యూనికేషన్ల కార్యాలయం న్యాయ, నియంత్రణాధికారి డాక్టర్ బియాంకా లిన్స్, ఆర్థిక విపణి ఆవిష్కరణ శాఖాధిపతి థామస్ డ్యూన్సర్‌తో సమావేశమై, ఆర్థిక సాంకేతికం, ఔషధ తయారీ, డిజిటల్ ఆవిష్కరణ రంగాల్లో భాగస్వామ్య అవకాశాలపై చర్చించారు.స్విస్ ఆర్థిక సాంకేతిక సంఘం సహాధ్యక్షుడు ఫిలిప్ వెయిట్స్, బ్లాక్‌చెయిన్, కృత్రిమ మేధస్సు న్యాయ నిపుణుడు థామస్ నేగ్లే,"అధికం కంటే డిజిటల్" అనే అంతర్జాతీయ ఆవిష్కరణ వేదిక వ్యవస్థాపకుడు బెంజమిన్ టాలిన్‌లతో కూడా మంత్రి అభిప్రాయాలు పంచుకున్నారు. డిజిటల్ యుగంలో చిన్న, మధ్య తరహా వ్యాపారాలకు బలమైన పునాది ఏర్పరచే మార్గాలపై చర్చలు సాగాయి.

# ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ సుధాకర్ పొడకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**విజయవాడ, సెప్టెంబర్ 6,ప్రభాతవార్తప్రతినిధి:** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ విభాగం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జీవశాస్త్రంలో అసిస్టెంట్ ప్రొపెసర్ డాక్టర్ సుధాకర్ పొడ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది, రాష్ట్ర ప్రభుత్వం ప్రదానం చేసే ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం (కేటగిరీ-॥) ఆయనకు దక్కింది, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా డాక్టర్ పొడ స్వీకరించారు. ఈ సందర్భంగా నేతలు డా. పొడ ఉన్నత విద్యా రంగానికి, జీవశాస్త్ర పరిశోధనలకు చేసిన విశేష సేవలను కొనియాడారు. బోధన, మార్గదర్శకత్వం, ఆధునిక పరిశోధన రంగాల్లో డా. పొడ నిరంతర కృషి చూపుతూ గుర్తింపు తెచ్చుకు న్నారు. ఆహార భ్రష్టత, మైకోటాక్సిన్లు, యాంటీ బయాటిక్ అవశేషాలను గుర్తించడానికి బయో సెన్సర్లు, లేటరల్ ఫ్లో అస్సేలు, ఈలిసా ప్లాట్ ఫార్మ్‌లు రూపకల్పనలో పరిశోధనలు చేశారు.

# భాషకు కొత్త సొగసులు గ్రామీణ మాండలికాలు

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు




తూమాటి సంజీవరావు విశిష్ట తెలుగు దిగ్దర్శనం, డా.మారం శ్రీనివాసులు రచించిన బిరుదోపనిషత్తు పుస్తకాలను ఆవిష్కరిస్తున్న వెంకయ్యనాయుడు

**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతి**నిధిభ గ్రామీణ మాండలికాలు భాషకు కొత్త సొగసులు అద్దుతాయని, గ్రామీణులు మాట్లాడే భాషను వెలుగులోకి తేవాల్సిన అవసరం వుందని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. ఆచార్య తూమాటి దొణప్ప శతజయంతి సంవత్సరం, 30వ వర్ధంతి సందర్భంగా సిద్ధార్థ కళాపీఠం- చెన్నపురి తెలుగు అకాడమీ సంయుక్త నిర్వహణలో సిద్ధార్థ కళాపీఠం ఆడిటోరియంలో శనివారం ఉదయం తూమాటి సంజీవరావు రచించిన విశిష్ట తెలుగు దిగ్దర్శనం పుస్తకావిష్కరణ సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన వెంకయ్యనాయుడు తూమాటి సంజీవరావు విశిష్ట తెలుగు దిగ్దర్శనం, డా.మారం శ్రీనివాసులు రచించిన బిరు దోప నిషత్తు పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం వ మాట్లాడుతూ ఆచార్య దొణప్ప గారు ఓ నిబద్ధత గల గురువు. గతాన్ని తెలియజేసి, వర్తమానాన్ని ఆవిష్కరించి, యువత భవిష్యత్తును నిర్మించడంలో కీలకపాత్ర పోషించే గురువులు దేశ భవిష్యత్తును కూడా నిర్మిస్తారన్నారు. గురువులు ఎంత ఉన్నతంగా ఆలోచిస్తే భవిష్యత్తు సమాజం కూడా అంత ఉన్నతంగా ఆలోచిస్తుందన్నారు. గురువులతో పాటు విద్యార్థులు, యువత కూడా మాతృమూర్తి పట్ల, మాతృదేశం పట్ల, మాతృభాష పట్ల విశ్వాసం. నమ్మకం ప్రేమ కలిగి వుండాలన్నారు. నా విశ్రాంత జీవితమంతా భాష కోసమే గడుపుతున్నానన్నారు. దేశమంతా తిరిగి యువ తను కలిసి మంచిని బోధించాలని నిర్ణయిం చుకున్నానన్నారు.

తెలుగు కోసం పనిచేసిన తెలుగుజాతి యుగపురుషుడు ఎన్టీఆర్, ఆచార్య తూమాటి దొణప్పలాంటి మహనీయుల్ని ఈతరం గుర్తుంచుకోవాలన్నారు.

# రాష్ట్రంలో ఆస్తుల్ని పప్పుబెల్లాల్లా అమ్ముతున్నారు

## - మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** సంపద సృష్టిస్తానని ఎన్నికల ముందు కల్లబల్లి కబుర్లు చెప్పి అధికారంలో రాగానే ఆస్తులన్నీ పప్పుబెల్లాల్లా అమ్ముతున్నారని మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. ఈమేరకు సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో చేసిన పోస్టులో ప్రజల కోసం కాకుండా దోపిడీ కోసం నిర్ణయాలు చేస్తున్నారని పేర్కొన్నారు. 1923 నుండి 2019 వరకూ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలల సంఖ్య 12 అని, వైసిపి అధికారంలోకి వచ్చాక 17 కళాశాలలు మొదలుపెడితే ఐదు పూర్తయి క్లాసులు కూడా ప్రారంభం అయ్యాయని వివరించారు. ఆ పనిచేయకుండా కాలేజీలు వచ్చిన తరువాత భూములు రేట్లు పెరగడంతో వాటిని కాజేసేందుకు కుట్ర చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో 2360 ఎంబిబిఎస్ సీట్లు ఉంటే వైసిపి హయాంలో వాటిని 4910 సీట్లకు పెంచే పనిచేశామని పేర్కొన్నారు. ప్రతి జిల్లాల్లో వైద్య ఆరోగ్య రంగంలో ప్రైవేటు ఆస్పత్రులకు ధీటుగా ప్రభుత్వ రంగం కూడా ఉండాలని, అప్పుడే నాణ్యమైన వైద్యం అందుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమం పట్టించుకోకుండా కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పేదవాళ్ల ఆరోగ్య భద్రతను ప్రమాదంలో పడేశారని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ బాధ్యత నుండి తప్పుకుని ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడం ఘనకార్యంగా చెప్పుకోవడం సరికాదని తెలిపారు. ఆరోగ్యశ్రీకి రూ.3600 కోట్లు కట్టడానికే ఇబ్బంది పడుతున్నారు.

# రూ.791 కోట్లతో సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు

## అమరావతిలో 12 జోన్లలో టెండర్లు

**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి నగర నిర్మాణంలో కీలకమైన సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణానికి కార్యాచరణ రూపొందించారు. మొత్తం 12 జోన్లలో సుమారు రూ.791 కోట్లతో నిర్మించబోయే ప్లాంట్లకు సంబంధించి అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఎడిసిఎల్) టెండర్లను ఆహ్వానించింది. 2019లో దీనికి సంబంధించిన పనులు నిలిచిపోయాయి. 2024లో టిడిపి ప్రభుత్వం రావడంతో మరలా ఇప్పుడు పనులు వేగవంతం చేశారు. మరోవైపు ట్రంక్ ఇన్‌ఫ్రా పనులు చేయాల్సి ఉండటంతో ముందుగానే ఎస్‌టిపిలు నిర్మించాలన్నారు.

# కాణిపాకం ఆలయంలో ఘనంగా ఆచార్య ఉత్సవం

**కాణిపాకం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో బుధవారం రాత్రి ఆచార్య ఉత్సవంను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో గత నెల 27 నుండి స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా తొమ్మిది రోజుల పాటు జరిగిన నవరాత్రి బ్రహ్మోత్సవాలు శుక్రవారం జరిగిన ధ్వజావరోహణంతో ఘనంగా ముగిశాయి. ఈఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడానికి కంకణదారుడైన ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్, ధర్మేశ్వర్ గురుకుల్‌లు కంకణ విసర్జన చేసిన అనంతరం వారికి ఆలయంలో ఆచార్య ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# యూరియా రాజకీయాలతో అన్నదాత సతమతం

**మురళీధర్ శ్రీవాస్తవ**

అన్నదాతలకు యూరియా రాజకీయాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఆరుగాలం కష్టించి పంటను ఉత్పత్తి చేస్తే సరైన గిట్టుబాటు లేకుండా నష్టాలు చవిచూస్తున్న రైతులకు ప్రస్తుతం పంట ప్రారంభంలోనే కష్టాలు మొదలయ్యాయి. ముఖ్యంగా యూరియా విషయంలో రాజకీయాలు కీలక పాత్రను పోషించడంతో పరిస్థితిని మరింత సంక్షోభంలోకి నెట్టినట్లు అయ్యింది. అధికారపార్టీ చెబుతున్న దానికి, ప్రతి పక్షాలు చేస్తున్న ప్రకటనలు పరస్పర విరుద్ధంగా ఉండటంతో ఈసీజన్‌లో తమకు యూరియా పూర్తిస్థాయిలో అందుతుందా లేదా తెలియని అయోమయ పరిస్థితులను రైతులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి యూరియా కష్టాలు అన్నదాతలను వెంటాడుతున్నాయి. రెండు రాష్ట్రాల్లో యూరియా కొరత వేధిస్తున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్‌తో పోలిస్తే తెలంగాణలో రైతులు యూరియా దొరక్క ఎక్కువ ఇబ్బందులు పడుతున్నారు. కేంద్రంనుంచి కావలిసిన మేరకు యూరియా రాకపోవడం, ముందుగా రాష్ట్రప్రభుత్వం తగిన ప్రణాళిక సిద్ధం చేసుకోకపోవడం యూరియా కష్టాలకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. దీనికితోడు సాగు విస్తీర్ణం పెరగడం, గతంతో పోలిస్తే ప్రస్తుతం యూరియా వినియోగాన్ని రైతులు పెంచుకోవడం మరిన్ని చిక్కులను తెచ్చిపెట్టింది. సాధారణంగా కొరత ఉంది అనగానే అవసరం లేకపోయినా కొనుగోలు చేయడం మానవనైజం. ప్రస్తుతం ఇది కూడా యూరియాకు మరింత కొరత సృష్టించడానికి కారణంగా నిలుస్తోంది. మరో మూడు నెలలవరకు క్రమపద్ధతిలో యూరియాను వినియోగించుకోవడాన్ని పక్కనపెట్టి మొత్తం యూరియాను కొనుగోలు చేయాలని రైతులు తాపత్రాయ పడటం యూరియా సంక్షోభాన్ని సృష్టిస్తోంది. సాధారణంగా వరికి మూడు నుంచి నాలుగు దఫాలుగా యూరియాను రైతులు ఉపయోగిస్తారు. వరి సాగు విషయంలో కలుపు తీసే సమయంలోను, తరువాత పక్షం రోజులకు, మళ్లీ నెలరోజులకు, 50 రోజులకు ఒకసారి యూరియాను వినియోగించడం అన్నది తెలంగాణలో సాంప్రదాయంగా వస్తోంది. మెజారిటీ రైతులు వీటిని అనుసరిస్తున్నారు. అయితే కొందరు రెండు విడతలకు మాత్రమే పరిమితం అవుతున్నారు. వీరి సంఖ్య చాలా తక్కువగా ఉంటోంది. వరి నాట్లు జరిగినప్పటి నుంచి పంట చేతికి వచ్చే వరకు ఎకరాకు సుమారు వంద కిలోల యూరియాను ఉపయోగిస్తారు. మధ్యలో పొటాష్, ఫాస్ఫేట్ వంటి ఎరువులను కూడా వేస్తున్నారు. దీనితో యూరియా వినియోగం గణనీయంగా పెరుగుతూ వస్తోంది. ఇక తెలంగాణకు ఏమేరకు యూరియా అవసరం అన్న విషయం పరిశీలిస్తే వ్యవసాయ శాఖ అధికారులు



పేర్కొంటున్న లెక్కల ప్రకారం సుమారు 62 లక్షల ఎకరాల్లో వరి పంటను వేశారు. ఈ మేరకు ఈసారి సీజన్‌లో సుమారు 9.5లక్షల టన్నుల యూరియా అవసరం అవుతుందని అధికారిక సమాచారం. ప్రతి సీజన్‌కు ముందుగానే వ్యవసాయ ప్రణాళికను రూపకల్పన చేసి ఆమేరకు ఎరువులు నిల్వఉంచుకోవల్సిన బాధ్యత ఆయా రాష్ట్రాలు చేపట్టాలి. ఎరువులపరంగా ఏ రాష్ట్రానికి ఎంత కావాలనే విషయంపై ఆయా రాష్ట్రాల నుంచి ఇండెంట్ రాష్ట్రం కేంద్ర ప్రభుత్వానికి పంపుతుంది. దాని ప్రకారం కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించి, ఎరువులను ఆయా రాష్ట్రాలకు సరఫరా చేస్తుంది. రాష్ట్రానికి వచ్చిన తర్వాత జిల్లాల అవసరాలను బట్టి పంపిణీ చేసే బాధ్యత వ్యవసాయ శాఖపై ఉంది. అయితే తెలంగాణ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా వ్యవసాయ శాఖ వార్షిక ప్రణాళికను సిద్ధం చేయడం లేదు. దీనివల్ల కూడా కష్టాలు మొదలు అయ్యాయి. ప్రస్తుతం సాగు అవుతున్న వరి పంటకు పూర్తిస్థాయిలో అన్నదాతలకు యూరియాను అందించాలంటే సుమారు 9.5లక్షల టన్నుల యూరియా అవసరం అవుతుంది. గత సీజన్‌లో అంటే యాసంగిలో గత సంవత్సరం అక్టోబర్ నుంచి ఈ మార్చి నెలవరకు వచ్చిన యూరియాలో సుమారు రెండు లక్షల టన్నుల యూరియా మిగిలి ఉంది. ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు కేంద్రం 5లక్షల టన్నుల యూరియాను పంపించింది. దీనితో బఫర్ స్టాక్‌తో ప్రస్తుతం వచ్చిన యూరియాను కలుపుకుంటే సుమారు 7 లక్షల టన్నుల యూరియా అందుబాటులో ఉంది. ఇంకా సుమారు 2.75 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉంది. ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల అధికారికంగా ప్రకటించారు. వాస్తవానికి ఈ స్టాక్‌ను జిల్లాల వారిగా అవసరం ఉన్న ప్రాంతాలకు సర్దుబాటు చేస్తే చాలా వరకు కొరత లేకుండా నివారించవచ్చు. అయితే ప్రభుత్వంపై పట్టున్న రాజకీయ ప్రతినిధులు తమ ప్రాంతాలకు అవసరానికి మించి నిల్వలను తరలించుకున్నట్లు కొందరు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా కేవలం వ్యవసాయానికి ఉపయోగించాల్సిన యూరియాను ఇతర అవసరాలకు తరలిస్తున్నారు. ఈ విషయంలో కొందరు మంత్రులపై కూడా ఆరోపణలు ఉన్నాయి. మొత్తం మీద యూరియా పంపిణీ సక్రమంగా జరగడం లేదన్న విషయం ఇక్కడ స్పష్టంగా కనిపిస్తోంది. మరోపక్క తెలంగాణలోని రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పనితీరు మరో సమస్యను తెచ్చిపెడుతోంది. ఈ సంవత్సరంలో సుమారు80 రోజులు ఫ్యాక్టరీ మూతపడింది. అమ్మోనియా లీకేజీ, సాంకేతిక కారణాలతో ఫ్యాక్టరీ సక్రమంగా నడవడం లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ ఫ్యాక్టరీలో ఏటా సుమారు 12 లక్షల టన్నుల యూరియా ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. అందులో నిబంధనల ప్రకారం 11శాతం ఉత్పత్తిని స్థానికంగా ఉపయోగించుకునే అవకాశం ఉంది. సరిగ్గా యూరియా అవసరం వచ్చే సమయంలో ఈ కార్మాగారం మొరాయించడంతో తెలంగాణలో అన్నదాతలకు వెన్నువిరిచినట్లు అయ్యింది. కారణాలు ఏమైనప్పటికీ సుమారు మూడు లక్షల టన్నుల యూరియా కొరత పట్టి పీడిస్తోంది. కేంద్రం అన్ని రాష్ట్రాలకు వారు పంపిన ఇండెంట్‌లను ఆధారం చేసుకుని ప్రతి 15 రోజులకు ఒకసారి స్టాక్‌ను విడుదల చేస్తుంది. అయితే ప్రస్తుతం కొరత ఉందని ప్రచారం జరగడంతో ఒక్కసారిగా రైతులు యూరియా కొనుగోలు కోసం ఎగబడటంతో పరిస్థితి మరింతగా దిగజారింది. సరిగ్గా ఇదే సమయంలో రాజకీయ పార్టీలు యూరియా కొరతను ఉపయోగించుకోవడానికి వ్యూహాలను సిద్ధం చేసుకున్నాయి. ప్రతిపక్షాలు కొరతను భూతద్దంలో చూపిస్తూ ఇక యూరియా రాదన్నవిధంగా ప్రచారం చేయడంతో అన్నదాతల్లో ఆందోళన నెలకొంది. వాస్తవానికి ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్ జిల్లాల్లో మాత్రమే ముందుగా యూరియా కొరత ఏర్పడింది. అయితే ప్రస్తుతం ఇది రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు పాకింది. ఎక్కడ చూసినా రైతులు యూరియా కోసం ఎగబడటం, ఉద్రిక్తతలు చోటు చేసుకోవడం వంటి ఘటనలు కొనసాగుతున్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో యూరియా అంశం కూడా కీలకంగా మారింది. బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఏకంగా అసెంబ్లీ నుంచి పాదయాత్రగా బయలుదేరి అబిడ్స్‌లోని వ్యవసాయ శాఖ కమిషనరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకుని వారిని అదుపులోకి తీసుకున్నారు. కేంద్రం తాము కోరిన మేరకు యూరియాను పంపించడం లేదని, పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందని రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. కాంగ్రెస్, బీజేపీలు కలిసి నాటకం ఆడుతున్నాయని, ఈ పరిస్థితికి కారణం రెండు పార్టీలేనని బిఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావులు ఆరోపిస్తున్నారు. యూరియా సరఫరా విషయంలో ముఖ్యమంత్రి కేంద్రంపైఎందుకు వత్తిడి తీసుకురావడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. అయితే బిజెపీ వాదన అందుకు భిన్నంగాఉంది. గత సీజన్‌లో సుమారు రెండున్నర లక్షల టన్నుల యూరియా మిగిలి ఉందని, వాటిని ప్రస్తుతం లెక్కల్లో రాష్ట్ర ప్రభుత్వం చూపించకుండా కొరతను సృష్టిస్తోందని చెబుతున్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ యూరియా కొరత లేదని, రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలతో చెలగాటమాడుతోందని అన్నారు. మొత్తం మీద యూరియా అంశాన్ని రాజకీయ పార్టీలు తమ అజెండాగా తీసుకోవడంతో సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ●

వ్యవసాయ శాస్త్రజ్ఞులు నానో యూరియాను తయారుచేశారు. సాధారణ యూరియా కంటే ద్రవరూపంలో ఉన్న యూరియా ధరలో సుమారు రూ.70 వరకు తక్కువ ఉంటోంది. పైగా ఈ నానోబాటిల్ చిన్నసైజులో ఉండంతో రవాణా ఖర్చులు కూడా 75 శాతం తగ్గుతున్నాయి. ముఖ్యంగా నానో యూరియాను రైతులు నమ్మడం లేదు. దీనికి తోడు ఈ నానో యూరియాలో నత్రజని శాతం తక్కువగాఉండటంతో ఆశించిన మేరకు ఇవి పనిచేయడం లేదని తెలుస్తోంది. ఈ విషయాన్ని కొందరు వ్యవసాయ శాఖఅధికారులు కూడా అంగీకరిస్తున్నారు. నానో యూరియా కొన్ని ప్రాంతాల్లో మాత్రమే సమర్థవంతంగా పనిచేస్తుందని చెబుతున్నారు. దీనితో ఇదిఇంకా పరిశోధనల దశలోనే ఉండటంతోరైతులువీటి కొనుగోలుకు ఆసక్తి చూపించడంలేదు. సాధారణ యూరియాను వేయడంఅలవాటు పడిన వారు ద్రవరూపంలో ఉన్న యూరియాను ఉపయోగించడానికి సిద్ధంగా లేరు. వ్యవసాయ నిపుణులు చెబుతున్న ప్రకారం ద్రవ యూరియాను ఉపయోగించడం వల్ల నేరుగా వరి వేరుకు బలం చేకూరుతుందని స్పష్టం చేస్తున్నారు. సాధారణ యూరియాను వెదజల్లుతూ వెళ్లడంవల్ల సుమారు 40శాతం వృధా అవుతుందని, ఈ నష్టాన్ని నానో యూరియా ద్వారా భర్తీచేయవచ్చని చెబుతున్నారు. సాంప్రదాయంగా వస్తున్న యూరియాను వేయడానికే రైతులు ఆసక్తి చూపిస్తున్నారు. ఇకనైనా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తే ముందునుంచే కేంద్రంనుంచి యూరియాను సాధించే అవకాశం కలుగుతుంది. ప్రస్తుతం సుమారు మూడు లక్షల టన్నుల యూరియా కొరతఉన్నదృష్ట్యా కేంద్రం నుంచి సాధించ డానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేయాలి. అదే సమయంలో రైతులకు వాస్తవ పరిస్థితులు వివరించి త్వరలోనే ఆశించినమేరకు యూరియాను అందిస్తామన్న భరోసా ఇచ్చివారిలో ఆందోళననునివారించడానికి వ్యవసాయశాఖ ద్వారా రైతులను చైతన్యపరచాల్సిన అవసరం ఉంది.

---

బీహార్

# తప్పులో కాలు!

**ఎ.వి.వి ప్రసాద్**

ఓటరు అధికార యాత్ర పేరుతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్‌లోని పలు జిల్లాల్లో జరిపిన 'ప్రచారం'ఎన్నికలలో కాంగ్రెస్‌కు గాని, వారి కూటమికి గాని ఎంతవరకు ప్రయోజనం కలిగిస్తుంది? అనే ప్రశ్నకు భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఆగస్టు 17 నుంచి గత సోమవారం ( 1,సెప్టెంబరు) దాకా రెండువారాల పాటు రాష్ట్రంలోని 25 జిల్లాల్లో 110 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా సాగిన యాత్రలో రాహుల్ యధాశక్తి పార్టీ పరిస్థితిని మెరుగుపరచడానికి ప్రయత్నించినా, 'మహాఘట్ బంధన్' లోని మిగిలిన పార్టీలు అంతగా సహకరించలేదనే అభిప్రాయమే ఎక్కువగా వినిపిస్తోంది. విపక్ష కూటమిలో లాలూ నాయకత్వంలోని ఆర్జేడీ ప్రధాన పక్షంగా ఉంది. గత ఎన్నికల్లో ఆ పార్టీకి లభించిన సీట్లు కూడా ఎక్కువే. మొత్తం కూటమికి 110 సీట్లు రాగా, దానిలో అధిక భాగం అంటే 75సీట్లు ఆర్జేడీకి లభించాయి. 19 సీట్లతో కాంగ్రెస్ రెండో స్థానంలో మాత్రమే ఉంది. వామపక్షాలు, ఇతరులకు కలిపి ఓ 20 సీట్ల దాకా ఉన్నాయి. సింహభాగం సీట్లు ఉన్న ఆర్జేడీలో లాలూ కుమారుడు, మాజీ డిప్యూటీ సిఎం అయిన తేజస్వీ యాదవ్ ఈసారి సిఎం పదవి కోసం గట్టిగానే ప్రయత్నిస్తున్నారు. యుపి తరహాలోనే గతంలో బీహార్‌లో కూడా ఓ వెలుగు వెలిగిన కాంగ్రెస్ రాహుల్ యాత్రతో మళ్లీ అధికారంలోకి రావాలనుకొంటోంది. కానీ ఏ విధంగా చూసినా అది సాధ్యమయ్యేది కాదనే విశ్లేషకులు భావిస్తున్నారు. అధికారంలోకి వచ్చే అవకాశమే ఉంటే అదితమకే దక్కాలనే వ్యూహంతో 'యాదవులు' కదులుతూండడంతో, రాహుల్ యాత్రల నుంచి అనుకూల ప్రభావం ఉంటే అది ఆర్జేడీకి ఉపయోగపడుతుంది కానీ కాంగ్రెస్‌కు పెద్దగా లబ్ధి చేకూరకపోచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గత ఐదేళ్లలో జరిగిన ఐదారు ఉపఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ఎటువంటి అనుకూల ఫలితాలు సాధించలేకపోవడంతో ప్రస్తుత 'సీట్ల సర్దుబాటు' లో కూడా ఎదురుదెబ్బ తగిలే సూచనలే కనిపిస్తున్నాయి. ఒకవంక ఎన్నికలు సమీపిస్తున్నా సీట్లపై ఇంతవరకు ఒక స్పష్టత రాకపోవడంతో అదికూడా కాంగ్రెస్ ఫలితాలపై అనేక అనుమానాలను కలిగిస్తోంది. ఆర్జేడీ బలమైన పార్టీ అనే ఉద్దేశంతో అధిక శాతం సీట్లు తమకే కావాలని లాలూ అనుకొంటున్నారు. ఓటరు అధికారయాత్రలో అప్పుడప్పుడు తేజస్వికూడా పాల్గొన్నాఆయన అంటీముట్టనట్లుగానే వ్యవహరించినట్లు సమాచారం. గతంలో భారత్ జోడోయాత్ర వల్ల కాంగ్రెస్‌కుగాని, కూటమికి గాని ఏమేరకు ప్రయోజనం లేకపోయింది. ఈ యాత్రలో కాంగ్రెస్ ప్రధానంగా చేసిన ఆరోపణ బిజెపి ఓట్లచౌర్యం గురించి.



రాహుల్ గాంధీ

అయితే అధికారంలో ఉన్నప్పుడు, అవకాశం ఉన్నప్పుడు ఏపార్టీ ఓట్ల చౌర్యం చేయలేదనే ప్రశ్నకూడా ఉత్పన్నమవుతోంది. గతంలో కాంగ్రెస్, ఆర్జేడీలే ఓట్ల చౌర్యానికి పాల్పడ్డా యని బిజెపి ఆరోపిస్తోంది. ఈమధ్యలో మరోవివాదం కూడా మొదలై విమర్శల కుంభవృష్టి కురిపిస్తోం ది. రాహుల్ యాత్ర ముగింపునకు వస్తున్న దశలో ప్రధాని మోడీ తల్లిపై కాంగ్రెస్, ఆర్జేడీ నేతలు కొందరు తీవ్రమైన విమర్శలు చేయడం ఇప్పుడు బీహార్ రాజకీయాల్లో చాలాగందరగోళం సృష్టిస్తోంది. విదేశ పర్యటనలో ఉన్న ప్రధాని రాగానే ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ 'అన్నెం పున్నెం ఎరుగని స్వర్గస్థురాలైన మా అమ్మను అంత మాటలంటారా? ఇది దేశంలోని మాతృ మూర్తులందరికి, మొత్తం మహిళా జాతికే తీరని అవమానం. కాంగ్రెస్, ఆర్జేడీలు మాతృశక్తినే అగౌరవించడం మహిళలకు చేసిన మహాద్రోహం' అని విమర్శించడం ఇప్పుడు ఎక్కువచర్చనీయాంశంగా మారుతోంది. ఓటరు అధికార యాత్రలో రాహుల్ బిజెపిపై చేసిన ఆరోపణలకంటె, తన మాతృ మూర్తిని కాంగ్రెస్, ఆర్జేడీలు అవమానించాయంటూ ప్రధాని మోడీ చేస్తున్న ప్రచారానికి ఎక్కువ స్పందన లభిస్తోంది. ఏదిఏమైనా, ఎన్ని విమర్శలైనా చేయొచ్చు గానీ రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేని, అతి నిరాడంబరమైన జీవితాన్ని చివరిదాకా గడిపిన, ప్రధాని తల్లిగా ఎలాంటి భేషజంలేని మాతృమూర్తిని అనవసరంగా విమర్శల బరిలోకి లాగడం కాంగ్రెస్ నేతలు చేసిన పెద్దతప్పు అని ఆర్జేడీనేతలు సైతం విమర్శించడం ఇప్పుడు చర్చనీయాంశంగా ఉంది. ఆవిమర్శ తాము చేయలేదనీ, కాంగ్రెస్ నేతలే చేశారనీ ఆర్జేడీ అంటోంది. ప్రధాని వేదన ప్రకటన తర్వా త ఎన్డీయేపార్టీలు బీహార్‌లోకాంగ్రెస్, ఆర్జేడీలకు వ్యతిరేకంగా ఆందోళనలు ప్రారంభించాయి. దానితో ఓట్లచౌర్యం వివాదం కంటెప్రధాని తల్లిపై విమర్శల వివాదం ఎక్కువ 'ట్రెండింగ్' లోకి వచ్చింది. సోషల్ మీడియాలో దానికే ఎక్కువ ప్రాధాన్యం లభిస్తోంది. దీనితో ఎన్నికలపై ప్రతి కూల ప్రభావం పడుతుందని ఆర్జేడీ భావిస్తోంది. విపక్ష కూటమికి సీట్లు తగ్గితే మళ్లీ బిజెపికే ఆధిక్యత లభిస్తుంది గనుక, అందుకు బాధ్యతకాంగ్రెస్ దే అవుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీనితో రాహుల్ కొత్త తలనొప్పి ఎదుర్కొనవలసి వస్తోంది. ఓటరు అధికార్‌యాత్ర ద్వారా ఏదోఅద్భుతం సృష్టించాలని అనుకొంటే, అది తమకే ఎదురు తిరుగుతోందని గమనించే సరికి కాంగ్రెస్ నేతలు అయోమయంలో పడుతున్నారు. విమర్శలు ఓట్ల చోరీపై మాత్రమే చేసి ఉంటే బాగుండేదనీ, అనవసరంగా లేనిపోని వివాదాల్లోకి జారిపోయామనీ కాంగ్రెస్ నేతలే చింతిస్తున్నట్లుగా కనిపిస్తోంది. దొరికిన అవకాశాన్ని బాగా ఉప యోగించుకోగల బిజెపి ఇప్పుడు దానిపైనే కేంద్రీ కరిస్తూ ఎన్నికల ప్రచారంలో కూడా' మహిళలకు కాంగ్రెస్ చేసిన అవమానం' ప్రధానంగా తీసుకొంటున్నట్లు కనిపిస్తోంది. ఈ వివాదం వల్ల ఆర్జేడీ కంటె కాంగ్రెస్ కే ఎక్కువ నష్టం కలుగవచ్చు. దీనిని అడ్డుపెట్టుకొని కాంగ్రెస్‌కు ఆర్జేడీ తక్కువ సీట్లు కేటాయించవచ్చు. ఎలా చూసినా, రాహుల్ జరిపిన యాత్ర ప్రభావం అనుకూల ఫలితాలు తగినంతగా ఇవ్వకపోవచ్చనే అభిప్రాయాలే వినిపిస్తోంది. ఎన్నికలు ఏం చెప్తాయో చూడాలి. ●

---

థాయిలాండ్

# ప్రధానికి 'సంకీర్ణ' సవాళ్లు!

**గన్ని మోహన్**

ఆగ్నేయాసియాలోని చిన్న దేశంలో రాజకీయ సంక్షోభం తెరదించేందుకు అక్కడి రాజకీయ పార్టీలు ఒకే వేదికపైకి రావాల్సిన తప్పనిసరి పరిస్థితులు అలుముకున్నాయి. రెండేళ్లలోనే ముగ్గురు ప్రధానులు మారిన ఇండోచైనా ప్రాంతంలోని ఈ చిన్నదేశంలో రాజకీయ పరిణతికూడా ఎక్కువే. పొరుగుననే ఉన్న కంబోడియా అధ్యక్షుడు హన్ సేన్‌తో మాట్లాడిన ఫోన్ సంభాషణలు లీక్ అవడంతో సుదీర్ఘకాలం పాలించిన థక్సిన్ షినవత్ర వారసురాలు పేటోంగ్టార్న్ షినవత్ర పదవీచ్యుతి పొందారు. రాజ్యాంగ ధర్మాసనం ఆమెను పదవి నుంచి తొలగించడంతో థాయిపాలన మళ్లీసంక్షోభంలోకి చిక్కుకుంది. అప్పటినుంచి సార్వత్రిక ఎన్నికలు వాయిదా పడుతూనే వచ్చిన థాయిలాండ్‌లో కొత్తప్రధానిగా భూమ్‌జైథాయ్ పార్టీ నేత అయిన అనుతిన్ చార్న్ విరకుల్ అనూహ్యంగా ప్రధాని పదవికి ఎంపికయ్యారు. అనుతిన్ ఎన్నికకోసం నిర్వహించిన ఓటింగ్‌లోభూమ్‌జైథాయ్ పార్టీనేతగా మొత్తం 492 మందిసభ్యుల్లో ఆయనకు 311 ఓట్లు లభించాయి. కేవలం 247 ఓట్లు మాత్రమే అవసరం అయినప్పటికీ మెజార్టీ మార్కును అధిగమించి మద్దతుపొందారు. అయితే ఆరునెలల్లోపు థాయ్ ఎన్నికలు నిర్వహిస్తానన్న హామీతోనే ఆయనకు పట్టం కట్టారు. థాయ్‌రాజు మహా వజిరాలాంగ్కోర్న్ నుంచి అధికారిక ఆమోదపత్రం లభించిన తర్వాత ఆయన మళ్లీ తన సొంత కేబినెట్ కూర్పుతో ప్రధాని పదవిని చేపట్టనున్నారు. గత ప్రధాని పేటోంగ్టార్న్‌షినవత్ర పొరుగుననే ఉన్న కంబోడియా సెనేట్ అధ్యక్షుడు హన్‌సేన్‌తో జరిపిన సంభాషణలో థాయి మిలిటరీ చీఫ్‌కువ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలు దేశంలోని రాజకీయ పార్టీల్లో తీవ్ర నిరసనను తీసుకువచ్చాయి. సుమారు పదిరోజులపాటు దేశంలో నెలకొన్న రాజకీయ ఉద్యమాలు చివరకు రాజ్యాంగ ధర్మాసనం ఆమె ప్రధాని పదవికి అనర్హురాలని తేల్చి పదవినుంచి తొలగిస్తూ తీర్పు వెలువరించింది. ఈనేపథ్యంలో దేశంలో నెలకొన్న రాజ్యాంగ సంక్షోభం నివారించేందుకు థాయిలాండ్‌పార్టీలు నడుంబిగించాయి. వీటిలోప్రధాన పక్షంగా ఉన్న భూమ్‌జైథాయ్ పార్టీ ఈసారి ప్రధానిపదవిపై దృష్టిసారించింది. ఇందుకోసం ఇతర పార్టీల మద్దతును కూడగట్టిన అనుతిన్ చివరకు తన లక్ష్యంసాధించుకో గలిగారు. అయితే మత్తు ఉత్పత్తుల సాగును చట్టబద్ధం చేసేందుకు ఆయనచేపట్టిన కార్యాచరణ గతంలోమంచి ఫలితాలువచ్చినా ఇపుడు ప్రధాని పదవిని అధిరోహిస్తున్నందున ఎంతమేర విజయం సాధించగలరన్నది ప్రశ్నార్థకమే. థాయిలాండ్‌లో మారిజువానా విక్రయాలు జోరుగా సాగుతుంటాయి. రాజకీయ సంక్షోభం కారణంగా



అనుతిన్‌చార్న్ విరకుల్


సైనికపాలనకు మారే ముప్పును ప్రస్తుత థాయ్ ప్రధాని సులువుగా అధిగమించారనే చెప్పాలి. బిలియనీర్ వ్యాపారి అయిన అనుతిన్ థాయ్ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించారు. మారిజువానాను చట్టబద్ధంచేయాలనే ఆయన పార్టీవైఖరి దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఈవిధానం యువతతో పాటు వ్యవసాయ దారులనుంచి కూడా భారీ ఎత్తున మద్దతును తెచ్చిపెట్టింది. మరో వారం రోజుల్లో ప్రధాని పదవిని చేపట్టనున్న అనుతిన్ ఈవివాదాస్పద విధానం అమలులో ఎంతమేరకు సఫలీకృతులవుతారన్నది స్పష్టంగాచెప్పలేం. మత్తు పదార్థాల వాడకం, ఎగుమతులు థాయిలాండ్‌లో భారీ ఎత్తునే సాగుతుంటాయి. ఔషధాల్లో వినియోగించే ఉత్పత్తులను సాగుచేయడం ఇక్కడ పరిపాటి. అయితే చట్టబద్ధతలేని ఈ సాగుపై థాయ్‌ప్రధానిగా వచ్చిన అనుతిన్ చట్టబద్ధతను తీసుకురాగలరా అన్నది ఆయన స్పష్టత ఇవ్వాల్సి ఉంది. గతప్రధాని షినవత్ర ప్రభుత్వంలో కూడా పనిచేసారు. కానీ ఫోన్‌కాల్ లీక్ వ్యవహారంతో ఆయన తన మంత్రిపదవికి రాజీనామా చేసి ఆమె సంకీర్ణ ప్రభుత్వానికి తన మద్దతును కూడాఉపసంహరించారు. ప్రస్తుతం ఆపద్ధర్మ ప్రభుత్వానికి ఫ్యూథాయ్ నేతృత్వం వహిస్తున్నారు. ఆయనైతే పార్లమెంటును రద్దుచేసి ఎన్నికల నిర్వహణకు ప్రయత్నించారు. అయితే ముందు దేశంలో నెలకొన్న సంక్షోభం అధిగమించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలంటూ థాయ్‌రాజు తిరస్కరించడంతో ఆయనప్రధాని పదవికి పోటీలో తన అభ్యర్థిని కూడానిలిపారు. ఆయనకు 152ఓట్లు మాత్రమే వచ్చాయి. దీనితో మెజార్టీ సాధించిన అనుతిన్ ఎన్నికైనట్లు స్పీకర్ ప్రకటించారు. 58 ఏళ్ల అనుతిన్ 2023నుంచే అధికారంలో ఉన్నారు. మారిజువానా వినియోగం, సాగును చట్టబద్ధంచేసేందుకు ఆయన చేసిన లాబీయింగ్‌పై ఆయనకు ఎక్కువ పేరుతెచ్చిపెట్టడంతో అప్పటినుంచి అనుతిన్ పేరు వార్తల్లో పతాక శీర్షికల్లోకి వచ్చింది. మరో సంకీర్ణ మిత్రపక్షం పీపుల్స్ పార్టీ నాలుగునెలల్లో పార్లమెంటును రద్దుచేసి ఎన్నికలు నిర్వహిస్తేనే మద్దతిస్తామన్న షరతుతో మద్దతును సాధించిన అనుతిన్ ఇపుడు పాలనతో ఆయన చేపట్టే సంస్కరణలే కీలకం అవుతున్నాయి. అయితే థాయ్‌లో కొత్త రాజ్యాంగాన్ని రూపొందించడంపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాన్న ఇతర పక్షాల డిమాండ్‌ను కూడా ఆయన నెరవేర్చాల్సి ఉంది. రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా మార్చేందుకు అనుతిన్ చేపట్టే కార్యాచరణ ఒక్కటే ముఖ్యం. మూవ్ ఫార్వర్డ్ పార్టీ అని పేరు పెట్టిన పీపుల్స్ పార్టీకి గత ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలిచింది. కానీ హౌస్, సెనేట్ సంయుక్తంగా ఓటువేసి ప్రధాని అభ్యర్థిని గెలుచుకోలేకపోయింది. దీనితో అధికారం నుంచి తొలగిపోయి ప్రభుత్వాలనుసంక్షోభంలోకి నెట్టడంలో ఈపార్టీ సింహభాగంలో నిలిచింది. స్రెట్టాథావిసిన్‌ను కూడా ప్రధానిగావచ్చినప్పటికీ రాజ్యాంగ న్యాయస్థానం అవినీతి, నైతిక ఉల్లంఘనలతో ఆయన్ను కూడా పదవినుంచి తొలగించింది. మొత్తంగా ఈచిన్న ఆగ్నేయాసియా దేశం బయటి నుంచి వచ్చే ముప్పునుఅధిగమించడంతోపాటు సరిహద్దుల పరిరక్షణ, దేశంలో సంకీర్ణ భాగస్వాముల నుంచి వచ్చే సవాళ్లను అధిగమించి అనుతిన్ సుపరిపాలనలో ఎలా అధిగమించగలరన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నే. ●

---

# ఓటర్ల జాబితా రూపకల్పనలో మరో ముందడుగు

**డాక్టర్ టి. సేవకుమార్**

ప్రస్తుతం బీహార్ రాష్ట్రంలో ఇటీవల ఎన్నికల సంఘం విడుదల చేసిన 'ముసాయిదా ఓటర్ల జాబితా ప్రతిపక్ష పార్టీల తీవ్రవిమర్శలను ఎదుర్కొంటుంది. ఒకరి లబ్ధికోసమే మా సానుభూతిపరుల ఓట్లను ఉద్దేశపూర్వకంగా తొలగించారనేది వారి ప్రధాన అభియోగం. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)ఆదేశాల మేర రాష్ట్ర ఎన్నికల సంఘం అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో హఠాత్తుగా, అతి తక్కువ సమయంలో,పాత ఓటర్ల జాబితాను రద్దుచేసి ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఐఆర్) పేరుతో ప్రభుత్వ సిబ్బందిని ఇంటింటికి పంపించి, మళ్లీ కొత్తగా ఓటర్ల జాబితాను తయారు చేయించింది. ఆ ఓటర్ల జాబితా ముసాయిదా ప్రతిని ఇటీవల విడుదల చేసింది. ఈజాబితాలో గతంలో ఉన్న ఓటర్లలో 65లక్షల మందిని తొలగించడం జరిగింది. ఈ 65 లక్షల మందిలో 22 లక్షల మంది గత రెండు దశాబ్దాల కాలంలో మరణించిన వారని,7 లక్షల మంది ఒకటికి మించి ఎక్కువ (డూప్లికేట్ ) ఓటర్ కార్డులు కలిగిన వారని, 36 లక్షల మంది అసలు ఏమయ్యారో జాడే తెలియడం లేదని ఈసీ పేర్కొంది. ఈ ముసాయిదా ఓటర్ల జాబితాను చూసిన ప్రతిపక్ష రాజకీయ పార్టీలన్నీ ఒక్కసారి భగ్గుమన్నాయి. ఆ తదనంతర పరిణామాలన్నీ అందరికీ తెలిసినవే. అసలు ఇంత హఠాత్తుగా ఎస్.ఐ.ఆర్.అవసరం ఎందుకొచ్చింది?ఓటర్ నమోదుకు అర్హత పత్రంగా ఆధార్,ఓటర్,రేషన్ కార్డులను ఎందుకు అంగీకరించలేదు? ఓటరు బర్త్ సర్టిఫికేట్, వారి తల్లిదండ్రుల బర్త్ సర్టిఫికెట్లు, ఎస్.ఎస్.ఎల్.సి సర్టిఫికెట్,ప్రభుత్వ ఉద్యోగుల ఐడెంటిటీ కార్డ్, పాస్ పోర్ట్‌లను మాత్రమే అంగీకరించడంలో అంతరార్థం ఏమిటి ?ఆధార కార్డును అంగీకరించమని సుప్రీంకోర్టు ఆదేశించినా ఎందుకు అంగీకరించలేదు?18 సంవత్సరాల నిండిన యువతను ఓటర్లుగా చేర్చడంలో ఈసీ ఎందుకు ఉత్సాహం చూపలేదు?తదితర ప్రశ్నలను ప్రతిపక్ష పార్టీలు సంధించాయి. ఓటుహక్కు గల వారిలో ఎవరు మన మనదేశీయులు,ఎవరు విదేశీయులో నిగ్గుతేల్చాలి అన్నది ఈసీ నిర్ణయం అనుకోవచ్చునా?కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ఐతే అదే అని చెప్పవచ్చు. అయితే ఆ పని 'ఈసీ'ది కాదు కదా! కేంద్ర హోంశాఖచూసుకుంటుంది అన్నది ప్రతిపక్షాల వాదన. ఈసీ మాత్రం మన దేశ పౌరసత్వం కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత తమదేనని, అది రాజ్యాంగం మాకు ఇచ్చిన బాధ్యతని చెబుతోంది. ప్రతిపక్ష పార్టీలు మాత్రం రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో 'ఒక పార్టీ గెలుపు కోసమే ఈ మతలబులన్నీ చేస్తున్నారని ఆరోపిస్తున్నాయి. కోర్టులలో వ్యాజ్యాలు, ఆదేశాలు,ప్రతిపక్ష పార్టీల ఆందోళన నేపథ్యంలో గత నెల కేంద్ర ఎన్నికల సంఘం మీడియా సమావేశం నిర్వహించి తామేమి తప్పులు చేయలేదని, జాబితా సరిదిద్దుకోవడానికి ఇంకా సమయం ఉందని, మీ ఆరోపణలు నిజంగానే 'నిజమని' మీరు భావిస్తే అఫిడవిట్ దాఖలు చేయమని లేకపోతే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పమని తేల్చి చెప్పింది. ప్రతి బూత్‌లో ఓటర్ల జాబితా రూపకల్పనలోపారదర్శకత కోసం ఈసీ, జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలుగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్స్ (బిఎల్ ఏ)కు భాగస్వామ్యం కల్పించింది. వీరిని బిఎల్‌ఓలతో అధికారికంగా అనుసంధానం చేసింది. వీరిని నియమించుకునే స్వేచ్ఛ, అధికారం పూర్తిగా రాజకీయ పార్టీలకే ఇచ్చింది. అయితే వారికి నేరపూరిత చరిత్ర ఉండకూడదు. తప్పనిసరిగా బిఎల్‌ఓలు రాజకీయ పార్టీల బిఎల్‌ఏ లను సమన్వయ పరచుకుంటూ ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు జాబితా రూపకల్పన చేయాల్సి ఉంటుంది. ఇదే ఓటర్ జాబితా రూపకల్పనకు గ్రాస్ రూట్ లెవెల్. అయితే సరిగ్గా ఇక్కడే అనేక ఇబ్బందులు,సమస్యలుఎదురవుతున్నాయి. గ్రామీణ ,అర్బన్ ప్రాంతాలలో కొద్దిపాటి తేడాలు ఉండవచ్చు కానీ ,ఇప్పుడు ఏ కుటుంబాన్ని, ఇల్లుని ఉదాహరణగా తీసుకున్న ఎక్కువ మంది ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు వృత్తి రీత్యానో,వారి వారి పనుల రీత్యానో ఇంటిలో ఉండడం లేదు. పిల్లలు కూడా స్కూల్స్,కాలేజీలకు వెళ్లడం జరుగుతుంది. నేటి జీవన పరిస్థితులలో ముసలి వారు



కూడా చాలా కుటుంబాలలో ఉండటం లేదు .అందువల్ల ఇంటింటికి వెళ్లడానికి ఆ సమయం అంత అనుకూలమైనది కాదు. ఉదయాన్నే వెళితే చాలామంది హడావిడిగా ఉంటారు. సాయంత్రమో ఆదివారమో రమ్మంటారు. సాయంత్రం అయితే ఇప్పుడే ఇంటికి వచ్చాం రేపు రా అంటారు .సరే ఆదివారం వెళ్తే చాలామంది ఏదో ఒక ప్రోగ్రాం పెట్టుకుని ఉంటారు. ఇలా కొంతమంది పౌరులు ఇబ్బంది పెడుతుంటే మరోవైపు బిఎల్‌ఓలకు వివిధ రాజకీయ పార్టీల బిఎల్‌ఏలకు సమన్వయపర్చుకోవడంలోను చాలా సమస్యలు ఎదురవుతున్నాయి. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌లో మూడు రాష్ట్ర పార్టీలు (టిడిపి, వైకాపా,జనసేన )ఆరు జాతీయ పార్టీలు ఉన్న వీటిలో రెండు మూడు పార్టీలు కూడా అన్ని బూత్‌లకు శ్రద్ధగా పనిచేసే ఏజెంట్లను నియమించలేకపోతున్నాయి. రాజకీయ పార్టీలు, తాము నియమించామని లిస్టులు, ధ్రువీకరణ పత్రాలుఇచ్చిన వారితో బిఎల్‌ఓలకు సమయ, సమన్వయ సమస్యలు తలెత్తుతున్నాయి. చాలామంది అయితే బిఎల్‌ఓలతో కలిసి పనిచేయడం లేదు. నిజానికి అన్ని పార్టీలకు నేడు ఏజెంట్ల సమీకరణ పెద్ద సమస్యగా ఉంది. నిజానికి ఏ ఒక్కరూ రోజుల తరబడి పార్టీ మీద అభిమానంతో స్వచ్ఛందంగా పని చేసేవారు దొరకడంలేదనే చెప్పాలి. ఈ రోజుల్లో ఎవరి బతుకు తెరువు వారిది. ఎలక్షన్ ఒక్కరోజు కూడా అనేక సౌకర్యాలు కల్పించి, ఎంతోకొంత ఆర్థిక లాభం చేకూర్చితే గాని ఎవరు పార్టీ పోలింగ్ బూత్‌లకు ఏజెంట్లుగా ఉండడం లేదన్నది వాస్తవం. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు ఎన్నికల రోజునే ఇదొక పెద్ద సమస్యగానే ఉంది. ఇక రోజుల తరబడి జరిగే ఓట్ల జాబితా రూపకల్పనలో ఏజెంట్లను పంపడం ,వారిచేత పని చేయించుకోవడం పార్టీలకు తలకుమించిన భారంగానే ఉంటుంది. అటుప్రజలు, ఇటు రాజకీయ పార్టీల ఏజెంట్ల మధ్య బిఎల్‌ఓల పరిస్థితిని మనం అర్థం చేసుకోవచ్చు. ఈ పరిస్థితులలో బిఎల్‌ఓలు నిర్దిష్ట గడువులో ప్రక్రియ పూర్తిచేయాలి కనుక చాలామంది వాళ్ల పని వాళ్లు చేసుకోవడం జరుగుతుంది. ఈసీ నిర్వహిస్తున్న ఓటర్‌జాబితా రూపకల్పన శిక్షణాతరగతులలోఉత్తేజం పొంది ఉత్సాహంతో తమకు కేటాయించిన బూత్‌స్థాయిలో తప్పులులేకుండా ఖచ్చితమైన ఓటర్ లిస్టు తయారు చేయాలనుకునే వారికి నిరుత్సాహమే మిగులుతుంది. నమోదు చేసుకునే యాప్‌లు కూడా మధ్య మధ్యలో సరిగా పనిచేయక చికాకులు కలిగిస్తాయి. యాప్‌లలో ఆంగ్లభాషలో ఫీడ్ చేస్తే,ఆంగ్లంతో పాటు స్థానిక భాషల్లో కూడా వస్తుంది. అయితే ఆ స్థానిక భాషలపేర్లలో ,అడ్రస్సులలో ఆటోమేటిక్ ట్రాన్సలేషన్‌లో తప్పులు ఎక్కువగా ఉంటున్నాయి. వయస్సు, ఇంటి నెంబర్ వంటి అంకెలు కరెక్ట్‌గా ఫీడ్ చేసిన సాఫ్ట్వేర్, నెట్‌వర్క్ వంటి కారణాలవల్ల తప్పుగా నమోదవుతున్నాయి. మొత్తం డేటా ఫీడ్ చేసిన తర్వాత ఏ కారణం చేతనైనా అప్లోడ్ కాకపోతే మళ్లీమొదటి నుంచి ఫీడ్ చేయాల్సి ఉంటుంది. పౌరుల నుండి సంపూర్ణ సహకారం లేకపోవడం బిఎల్‌ఏలతో సమన్వయ లోపం, మధ్యలో యాప్ కష్టాలు బిఎల్‌ఓలను సరిగ్గా పని చేయనీయడం లేదు. చివరకు నిరుత్సాహపడిన చాలామంది బిఎల్‌ఓలు పాత ఓటర్ లిస్టునే ఖాయం చేసుకొని ఆఫీసులలోనే కూర్చుని ఓటర్ లిస్టులు రూపొందించిన సందర్భాలు లేకపోలేదు. దేశవ్యాప్తంగా ఆధార్‌తో ఓటర్ కార్డును అనుసంధానం చేస్తే ఈ సమస్యకు పూర్తి పరిష్కారం దొరికేది. గత సంవత్సరం ప్రారంభంలో ఓట్ల జాబితా రివిజన్ ప్రక్రియ తొలి నాళ్ళలో ఈ అనుసంధాన ప్రక్రియ వేగంగా జరిగింది. ఆ తర్వాత కొన్ని రాజకీయ పార్టీలు ఆధార్ అనుసంధాన విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయించగా, సుప్రీంకోర్టు ఆధార్ కార్డును ఓటర్ కార్డుతో అనుసంధానం "తప్పనిసరి ఏమీ కాదని "ఆధార్ కార్డు పేరుతో పౌరులఓటు హక్కుకు భంగం కలిగించవద్దని పేర్కొంది .అయినప్పటికీ స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వారి ఆధార్ కార్డులను ఓటర్ కార్డుతో అనుసంధానం చేయడం జరిగింది. దాదాపు చాలా రాష్ట్రాల్లో 6070 ఓటరు కార్డులు ఆధార్ కార్డుతో అనుసంధానమయ్యే ఉన్నా యని అనధికారికంగా తెలుస్తోంది .మిగిలిన వారికి కూడా ఆధార్ అనుసంధానం చేస్తే తప్ప డూప్లికేట్ ఓట్లనుపూర్తిగా తొలగించటం సాధ్యం కాదు. బూత్‌స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి, జిల్లాస్థాయి అధికారులు,రాజకీయ పార్టీల ప్రతినిధులు నిజాయితీతో పనిచేస్తేనే ఓటు హక్కుకు అర్హులైన అందరి పారదర్శక ఓటర్ జాబితా సిద్ధమవుతుంది. ●

# కిమ్‌పై గూఢచర్యంలో నేవీసీల్స్ వైఫల్యం!



**వాషింగ్టన్, సెప్టెంబరు 6:** ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్‌పై గూఢచర్యం చేసేందుకు అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఓ రహస్య ప్రయత్నం దారుణంగా విఫలమైంది. 2019లో జరిగిన ఈ సీక్రెట్ ఆపరేషన్‌లో అమెరికా నేవీ సీల్స్ బృందం కొందరు ఉత్తర కొరియా పౌరులను హతమార్చి, లక్ష్యాన్ని పూర్తి చేయకుండానే వెనుదిరగాల్సి వచ్చింది. ఈ సంచలన విషయాలను అమెరికా ఆంగ్లపత్రిక ప్రత్యేక కథనం ప్రచురించింది. 2019లో కిమ్‌తో అణు చర్చలు జరగడానికి ముందు ఆయన కమ్యూనికేషన్లను రహస్యంగా తెలుసుకునేందుకు ట్రంప్ యంత్రాంగం ప్లాన్ వేసింది. ఇందులో భాగంగా కిమ్ ఫోన్ సంభాషణలను సైతం వినగలిగే ఒక ఎలక్ట్రానిక్ పరికరాన్ని ఉత్తర కొరియా భూభాగంలో అమర్చాలని భావించింది. ఈ బాధ్యతను అత్యంత నైపుణ్యం కలిగిన నేవీ సీల్ టీమ్ 6 కు అప్పగించారు. నెలల తరబడి శిక్షణ పొంది, పక్కా ప్రణాళికతో ఈ ఆపరేషన్ ప్రారంభించారు. అయితే, క్షేత్రస్థాయిలో పరిస్థితులు అనుకూలించలేదు. జలాంతర్గామి నుంచి మినీ సబ్‌మెరైన్ల ద్వారా తీరానికి చేరుకున్న సీల్స్ బృందానికి ఊహించని అవాంతరాలు ఎదురయ్యాయి. మొదట వారి మినీ సబ్‌మెరైన్ల సమన్వయం దెబ్బతింది. ఆ తర్వాత, వారికి రియల్ టైమ్ ఇంటెలిజెన్స్ లేకపోవడం పెద్ద లోపంగా మారింది. తాము ఉన్న ప్రాంతంలో ఎవరూ లేరని భావించిన వారికి ఓ చిన్న చేపల పడవ కంటపడింది. ఆ పడవలోని మత్స్యకారులు తమను గమనిస్తున్నారని, మిషన్ రహస్యం బయటపడిపోతుందని సీల్స్ బృందం ఆందోళన చెందింది. తమ ఆచూకీ బయటపడకముందే అప్రమత్తమైన సీల్స్.. ఆ మత్స్యకారులపై కాల్పులు జరిపి వారిని హతమార్చింది.

# హనీమూన్ హత్యకేసులో పురోగతి

## 790 పేజీల చార్జిషీటు దాఖలుచేసిన మేఘాలయ పోలీసులు



**భోపాల్, సెప్టెంబర్ 6:** భర్తను మధ్యప్రదేశ్ నుంచి హనీమూన్‌పేరుతో మేఘాలయకు తీసుకెళ్లి హత్య చేయించిన కేసు దర్యాప్తు కోసం మేఘాలయ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం తాజాగా ఛార్జిషీట్ దాఖలు చేసింది. మొత్తం 790 పేజీల చార్జిషీట్‌ను కోర్టుకు సమర్పించింది. ఈ చార్జిషీట్‌లో హతుడి భార్య సోనమ్, ఆమె ప్రియుడు రాజ్ కుశ్వాహ్ సహా ఐదుగురు నిందితులపై పోలీసులు అభియోగాలు మోపారు. ప్రస్తుతం ఆ ఐదుగురు నిందితులు జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఈ కేసులో మరిన్ని ఫోరెన్సిక్ రిపోర్టులు అందిన తర్వాత మరో ముగ్గురు సహ నిందితులపై అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేయనున్నట్లు సిట్ వెల్లడించింది. సోనమ్‌ను ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉంది. హత్య అనంతరం 17 రోజులపాటు సోనమ్ దాగివున్న భవన యజమానిని కూడా ఈ కేసులో నిందితుడిగా చేర్చారు. ఈ ఛార్జిషీట్‌ను పరిశీలించిన తర్వాత కోర్టు ఈ కేసులో తదుపరి విచారణ జరపనుంది. కాగా మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన రాజా రఘువంశీ కుటుంబం ట్రాన్స్‌పోర్టు వ్యాపారం చేస్తోంది. ఈ ఏడాది మే 11న అతడికి సోనమ్‌తో వివాహం జరిగింది. ప్రియుడి కోసం భర్త హత్యకు ప్లాన్ చేసిన సోనమ్ రఘువంశీ మే 20న హనీమూన్ పేరుతో భర్తను మేఘాలయకు తీసుకెళ్లింది. అక్కడ మే 22న రాజా రఘువంశీని ప్రియుడి స్నేహితులతో హత్య చేయించింది. తర్వాత నిందితులు ఇండోర్ వచ్చి ఎవరి ఇళ్లకు వాళ్లు వెళ్లారు. సోనమ్‌ను ఆమె ప్రియుడు కుశ్వాహ్ ఓ అద్దె ఇంట్లో ఉంచాడు. హనీమూన్‌కు వెళ్లిన కొడుకు, కోడలు తిరిగి రాకపోవడంతో రఘువంశీ కుటుంబ సభ్యులు మిస్సింగ్ కేసు పెట్టారు. ఈ క్రమంలోనే అదృశ్యమైన 11 రోజుల తర్వాత అంటే జూన్ 1న సోహ్రాలోని ఓ జలపాతం సమీపంలోగల లోతైన లోయలో పోలీసులు రాజారఘువంశీ మృతదేహాన్ని గుర్తించారు. అతడి శరీరంపై కత్తి గాయాలు ఉండటంతో పోలీసులు హత్యగా అనుమానించారు. అనంతరం సోనమ్ కోసం గాలించగా ఉన్నట్టుండి జూన్ 7న ఉత్తరప్రదేశ్‌లోని గాజీపుర్‌లో ప్రత్యక్షమైంది. ఎవరో తన కిడ్నాప్ చేసి ఘాజీపూర్‌లో వదిలివెళ్లినట్లు నాటకం ఆడింది. కానీ పోలీసులు అప్పటికే తమకు లభించిన ఆధారాల ఆధారంగా తమదైన శైలిలో ప్రశ్నించడంతో నేరం ఒప్పుకుంది. ప్రియుడితో కలిసి తానే తన భర్తను హత్య చేయించినట్లు చెప్పింది.

# స్నేహితుడిపై పగతీర్చుకోడానికే బాంబు బెదరింపులు చేసా!

## ముంబయి ఆర్డీఎక్స్, మానవబాంబుల బెదరింపుల వ్యక్తి అరెస్ట్

**ముంబయి, సెప్టెంబరు 6:** దేశ ఆర్థిక రాజధాని ముంబైకి ఉగ్ర బెదిరింపులు కలకలం రేపిన విషయం తెలిసిందే. ముంబై నగరమంతా మానవ బాంబులను మోహరించామని, వారు 400 కిలోల ఆర్డీఎక్స్‌తో కోటి మందిని చంపేస్తారంటూ వచ్చిన ఒక బెదిరింపు హెచ్చరిక ముంబై పోలీస్ యంత్రాంగాన్ని పరుగులు పెట్టించింది. వినాయక నిమజ్జనం వేళ ఈ బెదిరింపు మెయిల్ రావడంతో ముంబై పోలీసులు హై అలర్ట్ అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ బెదిరింపులపై దర్యాప్తు చేపట్టిన అధికారులు తాజాగా ఓ వ్యక్తిని అరెస్ట్ చేశారు. నిందితుడు బీహార్‌లోని పాటలీపుత్రకు చెందిన అశ్విని కుమార్‌గా గుర్తించారు. అతడిని నోయిడాలో అదుపులోకి తీసుకున్నారు. తన స్నేహితుడిపై ప్రతీకారం తీర్చుకునేందుకు ఈ బెదిరింపులకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. ఫిరోజ్ అనే వ్యక్తి తనపై 2023లో కేసు పెట్టాడని, దీంతో మూడు నెలలు జైలు శిక్ష అనుభవించినట్లు నిందితుడు తెలిపాడు. దీంతో కోపంతో రగిలిపోయిన అతడు దీనికి ప్రతీకారంగానే ఈ నకిలీ బెదిరింపులకు పాల్పడినట్లు చెప్పాడు. ఈ మేరకు నిందితుడి నుంచి ఏడు మొబైల్ ఫోన్స్, మూడు సిమ్ కార్డ్స్, ఆరు మెమరీ కార్డ్స్ తదితర వస్తువులు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ముంబై ట్రాఫిక్ కంట్రోల్ రూమ్ అధికార వాట్సాప్ నంబర్‌కు ఈ బాంబు బెదిరింపు మెసేజ్ వచ్చింది. తాము పాకిస్థాన్‌కు చెందిన లష్కరే జీహాదీ గ్రూప్‌నకు చెందిన వారమని, 14 మంది ఉగ్రవాదులు నగరంలోకి ప్రవేశించారని, అనంత చతుర్దశి సందర్భంగా నగరంలోని 34 చోట్ల 34 మానవ బాంబులను మోహరించామని అందులో తెలిపారు. మానవ బాంబులతో కూడిన పలు వాహనాలను ముంబై నగరమంతా మోహరించామని, వారి వద్ద ఉన్న 400 కేజీల ఆర్డీఎక్స్ వల్ల కోటి మంది మరణిస్తారని మెసేజ్‌లో బెదిరించారు.



# న్యాయవ్యవస్థలోకి 'రోబోజడ్జి'లు!

## నరేంద్రమోడీ ప్రభుత్వం వినూత్న నిర్ణయం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** దేశంలోని న్యాయ వ్యవస్థలో పేరుకుపోయిన కోట్ల కొద్దీ కేసులకు పరిష్కారం చూపే దిశగా నరేంద్ర మోదీ ప్రభుత్వం ఒక విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. చిన్నపాటి నేరాలు, భూ వివాదాలు వంటి సాధారణ కేసుల్లో తీర్పులను వేగవంతం చేసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీని ప్రవేశపెట్టనుంది. రోబో జడ్జిలుగా పిలుస్తున్న ఈ కొత్త విధానం, భారత న్యాయ వ్యవస్థ రూపురేఖలనే మార్చే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. రోబో జడ్జి అంటే న్యాయమూర్తి స్థానంలో ఒక రోబో కూర్చుని తీర్పులు చెప్పడం కాదు. కేసులకు సంబంధించిన సమాచారం, పాత రికార్డులు, గతంలో వెలువడిన తీర్పులు వంటి వాటిని ఏఐ టెక్నాలజీ వేగంగా విశ్లేషిస్తుంది. ఈ సమాచారం ఆధారంగా న్యాయమూర్తులు త్వరితగతిన ఒక నిర్ణయానికి రావడానికి ఇది సహాయపడుతుంది. ముఖ్యంగా ట్రాఫిక్ ఉల్లంఘనలు, చిన్నపాటి దొంగతనాలు, భూ తగాదాలు వంటి కేసుల విచారణలో ఈ విధానాన్ని ఉపయోగించనున్నారు. దీని ప్రధాన ఉద్దేశం మానవ న్యాయమూర్తులను తొలగించడం కాదు, వారికి సహాయకారిగా ఉంటూ న్యాయ ప్రక్రియను వేగవంతం చేయడమే. విదేశాల్లో జడ్జిలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారుకూడా. ఈ ప్రయోగాన్ని విజయవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించింది. జిల్లా, సెషన్స్ కోర్టుల న్యాయమూర్తులకు ఏఐ వాడకంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే రెండు బృందాలుగా సుమారు 70 నుంచి 80 మంది ఐసీటీ (సమాచార, కమ్యూనికేషన్ టెక్నాలజీ) అధికారులు, న్యాయమూర్తులు సింగపూర్‌లో శిక్షణ పూర్తి చేసుకున్నారు.

ఎస్టోనియా, చైనా వంటి దేశాల్లో విజయవంతమైన ఏఐ నమూనాలను అధ్యయనం చేసి, మన దేశ న్యాయ వ్యవస్థకు అనుగుణంగా ఒక స్వదేశీ వ్యవస్థను నిర్మించడం ఈ శిక్షణ లక్ష్యం. ఈ కార్యక్రమాన్ని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (ఐఐపీఏ) పర్యవేక్షిస్తోంది. ప్రస్తుతం దేశంలోని దిగువ కోర్టుల్లో సుమారు 3.6 కోట్లకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ భారాన్ని తగ్గించేందుకు ఏఐ టెక్నాలజీ ఎంతగానో దోహదపడుతుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది. పైలట్ ప్రాజెక్టులు చేపట్టిన ఢిల్లీ, బెంగళూరు, ముంబై వంటి నగరాల్లో కేసుల విచారణ సమయం 30 శాతం వరకు మెరుగుపడినట్లు న్యాయశాఖ అధ్యయనంలో తేలింది. అదేవిధంగా, ఏఐ ఆధారిత డిజిటల్ వ్యవస్థలు వాడిన కోర్టుల్లో రెండేళ్లలో పెండింగ్ కేసులు 15నుంచి 20 శాతం తగ్గినట్లు నేషనల్ జ్యుడీషియల్ డేటా గ్రిడ్ (ఎన్‌జేడీజీ) నివేదికలు చెబుతున్నాయి. ప్రపంచం టెక్నాలజీ వైపు పరుగులు పెడుతున్నప్పుడు మనం వెనుకబడి ఉండలేమని, న్యాయ వ్యవస్థలో ఏఐ ప్రవేశం అనివార్యమని ఓ సీనియర్ అధికారి వ్యాఖ్యానించారు. రానున్న రోజుల్లో రోబో జడ్జి అనేది కేవలం ఒక ఆలోచనగా కాకుండా, భారత న్యాయస్థానాల్లో వాస్తవరూపం దాల్చనుంది.

# డిస్కౌంట్ ఆఫర్‌లో సిఎం సిద్దరామయ్య

## ట్రాఫిక్ జరిమానాలు చెల్లింపు

**బెంగళూరు, సెప్టెంబరు 6:** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తాను ప్రయాణించే వాహనంపై ఉన్న పెండింగ్ చలానాలను రాయితీతో చెల్లించారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై వాహనదారులకు ఊరటనిస్తూ కర్ణాటక ప్రభుత్వం ఇటీవల 50 శాతం రాయితీ పథకాన్ని ప్రకటించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా ఈ పథకాన్ని ఉపయోగించుకుని జరిమానా చెల్లించారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రయాణించే వాహనంపై మొత్తం ఏడు ట్రాఫిక్ ఉల్లంఘనలు నమోదయ్యాయి. వాటిలో సీటు బెల్టు ధరించనందుకు ఆరుసార్లు, అతివేగం కారణంగా ఒకసారి చలానా విధించారు. అయితే, ముఖ్యమంత్రి వాహనానికి జరిమానా ఉన్నప్పటికీ చెల్లించలేదంటూ సామాజిక మాధ్యమాల్లో చర్చ జరిగింది. దీనితో ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బంది స్పందించి, రాయితీ పథకం ద్వారా చలానా చెల్లించారు. రాయితీ మినహాయించి రూ. 8,750 చెల్లించారు. ట్రాఫిక్ చలానాల రాయితీ పథకాన్ని ఆగస్టు 21 నుంచి సెప్టెంబర్ 19 వరకు ప్రభుత్వం ప్రకటించింది. జరిమానాకు గురైన వాహనదారులు 50 శాతం చెల్లిస్తే మిగిలిన మొత్తాన్ని మాఫీ చేస్తామని తెలిపింది.

# భారత్‌లో పెరుగుతున్న వృద్ధతరం

## - పడిపోతున్న పునరుత్పత్తిరేటు - తక్షణ కార్యాచరణ చేపట్టాలని నిపుణుల హెచ్చరికలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** ఆసియాలోనే అగ్రరాజ్యం అయిన చైనాలో వృద్ధజనాభా పెరుగుతుండటంపై ఆదేశం ఆందోళన వ్యక్తంచేస్తున్నట్లుగానే మన దేశ జనాభాలోకూడా వృద్ధుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. ఇందుకోసమే ఇపుడు ప్రతి కుటుంబంలోను నవ దంపతులు కనీసం ముగ్గురుపిల్లల్ని కనాలని రాష్ట్రాల ముఖ్య మంత్రులుసైతం ఇపుడు బహిరంగంగానే ప్రోత్సహిస్తున్నారు. కొన్ని ప్రభుత్వాలయితే ఇంక్రిమెంట్లు, పారితోషికాలు, ప్రోత్సాహకాలు ప్రకటిస్తున్నాయి. అర్థగణాంకశాఖ వివరాలను పరికిస్తే ప్రతి పది మందిలో ఒకరు 60 ఏళ్ల పైబడిన వారు ఉన్నారు. నమూనా నమోదు సిస్టం 2023 నివేదిక ఇటీవల ఆ గణాంకాలను వెల్లడించింది. పడిపోతున్న జననాల రేటు, పెరుగుతున్న ఆయుర్దాయంతో వయో వృద్ధ భారతంగా దేశం మారుతోందని నిపుణులు చెబుతున్నారు. వయోధికుల ఆరోగ్య సంరక్షణ, పింఛన్లు, సామాజిక భద్రత విషయంలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నివేదిక ప్రకారం దేశ జనాభాలో ప్రస్తుతం 60 ఏళ్లు పైబడ్డ వృద్ధులు 9.7 శాతంగా ఉన్నారు. 2011లో అది 8.6గా మాత్రమే ఉంది. 65 ఏళ్లు పైబడ్డ వారిలో పెరుగుదల 6.4 శాతంగా నమోదైంది. 60 ఏళ్లు పైబడిన వయోధికుల జనాభాలో కేరళ 15 శాతంతో అన్ని రాష్ట్రాల కంటే ముందు ఉంది. ఆ తర్వాత స్థానాల్లో తమిళనాడు, హిమాచల్, పంజాబ్, మహారాష్ట్ర వృద్ధుల జనాభా జాతీయ సగటు 9.7% కంటే ఎక్కువ ఉంది. ఇక బీహార్, మధ్యప్రదేశ్, యూపీ, జార్ఖండ్ రాష్ట్రాల్లో వయోధికుల జనాభా 8 లోపే ఉంది. అంటే ఈ రాష్ట్రాల్లో జనాభా వృద్ధి బాగా ఉన్నట్లు స్పష్టమవుతోంది. దక్షిణ, పశ్చిమ భారత రాష్ట్రాల్లో జనాభా తగ్గుముఖం పట్టింది. వృద్ధుల జనాభా పెరుగుదలకు రెండు ప్రధాన కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి, మొత్తం పునరుత్పత్తి రేటు జనాభా భర్తీ స్థాయి 2.1 కంటే తగ్గి పోవడం, ఆయుష్షు పురుషులకు 68.5 ఏళ్లకు, మహిళలకు 72.5 ఏళ్లకు పెరగడం. పునరుత్పత్తిరేటు తగ్గడం వల్ల జనాభాలో పిల్లల సంఖ్య తగ్గిపోతోంది. ఆయుర్దాయం పెరగడం వల్ల వృద్ధుల జనాభా పెరుగుతూపోతోంది. దేశంలో తక్కువ మంది ప్రజలు మాత్రమే శ్రామిక శక్తిగా ఉంటారు. యువత ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు ఆర్థిక ప్రగతి సాధిస్తాయి. వృద్ధ జనాభా ఎక్కువ ఉన్న రాష్ట్రాల్లో శ్రామిక శక్తి తక్కువగా ఉండటం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. సంప్రదాయ ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయి. వృద్ధులు ఒంటరిగా మిగిలిపోయి ప్రభుత్వం పైనో, సేవా సంస్థలపైనో ఆధారపడాల్సి వస్తోంది. ఇప్పటికీ దేశంలో యువ జనాభా ఎక్కువగానే ఉన్నా వృద్ధ జనాభాలో పెరుగుదల, పిల్లల జనాభా తగ్గుదల ఓ హెచ్చరికగా నిపుణులు చెబుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే వృద్ధుల జనాభా అధికంగా ఉన్న చైనా, జపాన్, యూరప్ దేశాల సరసన భారత్ కూడా చేరడానికి ఎంతో సమయం పట్టదు. వృద్ధులకు సదుపాయాలు కల్పిస్తూనే, యువ జనాభా పెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఆరోగ్య రంగ నిపుణులు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు.

# అన్నాడిఎంకె సీనియర్‌నేత సెంగొట్టియన్‌పై క్రమశిక్షణ వేటు!



**మదురై, సెప్టెంబరు 6:** అన్నాడీఎంకేలో విభేదాలు ముదిరాయి. పార్టీ సీనియర్ నేత, శాసనసభ్యుడు కేఏ సెంగోట్టియన్‌ను పార్టీ పదవుల నుంచి అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి శనివారంనాడు తొలగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలు తక్షణం అమల్లోకి వచ్చాయి. సెంగోట్టియన్ ప్రస్తుతం ఈరోడ్ సబర్బన్ వెస్ట్ డిస్ట్రిక్‌కు జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ, జిల్లా సెక్రటరీగా ఉన్నారు. పార్టీ సీనియర్ నేతలు, మాజీ మంత్రులతో దిండిగల్‌లోని ఓ హోటల్‌లో పళనిస్వామి శనివారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో సెంగోట్టియన్‌ను పార్టీ పదవుల నుంచి తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు. పళనిస్వామిని కలిసిన వారిలో మాజీ మంత్రులు దిండిగల్ శ్రీనివాసన్, నాథం విశ్వనాథన్, కేపీ మునుసామి, ఎస్‌పీ వేలుమణి, కామరాజ్, ఓసీ మణియన్, విజయభాస్కర్ తదితరులు ఉన్నారు. అన్నాడీఎంకే అధిష్ఠానవర్గం పార్టీ పదవుల నుంచి తనను తప్పించడంపై సెంగోట్టియన్ సంతోషం వ్యక్తం చేసారు. ఐ యామ్ హ్యాపీ అని చెప్పారు. వీకే శశికళ, ఓ పన్నీర్ సెల్వం, టీటీవీ దినకరన్‌తో సహా బహిష్కృత నేతలందరినీ తిరిగి పార్టీలోకి తీసుకోవాలని సెంగోట్టియన్ డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికల్లో పార్టీ విజయం సాధించాలంటే ఈ చర్య తప్పనిసరని ముందురోజుమీడియాతో మాట్లాడుతూ ఆయన అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తర్వాత కూడా పార్టీ సీనియర్ నేతలు ఈపీఎస్‌ను కలిసి పార్టీని వీడిన వారిని వెనక్కి తీసుకురావాలని కోరామని, అయినప్పటికీ తమ సలహాను ఈపీఎస్ ఖాతరు చేయలేదని అన్నారు. ఐక్య అన్నాడీఎంకే కోసం తాను కృషి చేస్తున్నానని, 2016 నుంచి ఏ ఎన్నికలు తమకు అనుకూలంగా రాలేదని చెప్పారు. పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీతో పొత్తు పెట్టుకుని ఉంటే తమకు 30 సీట్లు వచ్చేవని అన్నారు. బహిష్కృత నేతలను తిరిగి పార్టీలోకి తీసుకుంటేనే అన్నాడీఎంకే ఈసారి ఎన్నికల్లో గెలుస్తుందని కుండబద్దలు కొట్టారు.

# ఆపరేషన్ సిందూర్ 3 రోజులే కాదు..

## ఆర్మీ చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్ సంచలన ప్రకటన



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 6:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం మే 7న చేపట్టిన ఆపరేషన్ సింధూర్ కేవలం మూడు రోజుల్లో ముగిసిపోలేదని, చాలా కాలం పాటు కొనసాగిందని ఆర్మీచీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది సంచలన ప్రకటనచేసారు. ఆయన స్పష్టం చేశారు. న్యూఢిల్లీలో జరిగిన ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మే 10 నాటికి ఆపరేషన్ ముగిసిందని మీరు అనుకోవచ్చు. కానీ అది నిజం కాదు. ఆ తర్వాత కూడా ఇది చాలా కాలం పాటు కొనసాగింది. ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చింది. దీనికి మించి మరిన్ని వివరాలు ఇక్కడ పంచుకోవడం కష్టమని జనరల్ ద్వివేది వివరించారు. నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదం ఇంకా అంతం కాలేదని, చొరబాట్ల ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయని ఆయన తెలిపారు. ఆపరేషన్ సిందూర్ ప్రభావంపై ఇప్పుడే ఒక అంచనాకు రావడం తొందరపాటు అవుతుంది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదం ఆగిపోయిందా నాకైతే అలా అనిపించడం లేదు. ఎంతమంది ఉగ్రవాదులు హతమయ్యారో, ఎంతమంది తప్పించుకున్నారో మనందరికీ తెలుసని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్ యుద్ధ వ్యూహాల్లో భాగంగా సైన్యంలో థియేటరైజేషన్ (త్రివిధ దళాల ఏకీకరణ) కచ్చితంగా జరిగి తీరుతుందని జనరల్ ద్వివేది స్పష్టం చేశారు. థియేటరైజేషన్ ఈరోజో, రేపో జరగడం ఖాయం. ఎంత సమయం పడుతుందన్నదే ప్రశ్న. ఆధునిక యుద్ధాల్లో సైన్యంతో పాటు సివిల్, సైబర్ వంటి ఎన్నో విభాగాలు పనిచేయాల్సి ఉంటుంది. వీటన్నింటినీ సమన్వయం చేయాలంటే ఏకీకృత కమాండ్ తప్పనిసరని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటీవల ప్రభుత్వం డ్రోన్లపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడాన్ని ఆయన స్వాగతించారు. ఈ నిర్ణయం సైనిక ఆధునికీకరణకు ఎంతో దోహదపడుతుందని, దీనివల్ల పెద్ద ఎత్తున డ్రోన్లను కొనుగోలు చేసే అవకాశం కలుగుతుందని అన్నారు.

ఈ సంస్కరణలతో డిఫెన్స్ కారిడార్లు బలపడతాయని, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్‌ఎంఈ), స్టార్టప్‌లకు ప్రోత్సాహం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు చెన్నైలో జరిగిన కార్యక్రమంలో ఎయిర్ చీఫ్ మార్షల్ సింగ్ అమర్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్‌లో త్రివిధ దళాలు, ఇతర ఏజెన్సీల మధ్య అద్భుతమైన సమన్వయం కనిపించిందని ప్రశంసించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఆయన యువ అధికారులకు పిలుపునిచ్చారు.



# బ్రిటన్ హోంమంత్రిగా షబానా మహమూద్

**లండన్, సెప్టెంబరు 6:** బ్రిటన్ రాజకీయాల్లో ఒక చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. దేశ హోం మంత్రి (హోం సెక్రటరీ) పదవిని తొలిసారిగా ఒక ముస్లిం మహిళ చేపట్టారు. పాకిస్థాన్ మూలాలున్న షబానా మహమూద్‌కు ప్రధాని కీర్ స్టార్మర్ హోంశాఖ బాధ్యతలు అప్పగించారు. ప్రధాని తన మంత్రివర్గంలో చేపట్టిన పునర్వ్యవస్థీకరణలో భాగంగా షబానాను ఈ పదవిలో నియమించారు. ఏంజెలా రేనర్ రాజీనామా అనంతరం య్వెట్ కూపర్ స్థానంలో ఆమె బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నియామకంతో దేశ అంతర్గత భద్రత, వలస విధానాలు, పోలీసింగ్ వంటి అత్యంత కీలకమైన విభాగాలు షబానా పర్యవేక్షణలోకి వస్తాయి. ప్రస్తుతం దేశం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలో ఆమె నియామకం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎవరీ షబానా మహమూద్ తల్లిదండ్రులు పాకిస్థాన్ నుంచి బ్రిటన్‌కు వలస వచ్చారు.

# సంక్షిప్తంగా..

## అక్టోబర్ 5 వరకు ముంబయిలో డ్రోన్లపై నిషేధం



**ముంబయి, సెప్టెంబర్ 6:** వినాయక నిమజ్జనాలు కొనసాగుతున్న వేళ ముంబయి పోలీసులు కీలక ఆదేశాలు జారీ చేశారు. భద్రతా పరమైన ఆందోళన కారణంగా ముంబయి వీధుల్లో డ్రోన్లు, పారా గ్లైడర్లు, రిమోట్ కంట్రోల్‌తో నడిచే మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు, హాట్ ఎయిర్‌బెలూన్లు ఎగుర వేయడంపై నిషేధం విధించారు. సెప్టెంబర్6 నుంచి అక్టోబర్ 5 వరకు మొత్తం 30 రోజులు ఈ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయని అధికారులు వెల్లడించారు. వినాయక నిమజ్జనాలు కొనసాగుతుండడం, త్వరలో దసరా నవరాత్రులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 6న నిమజ్జనం సందర్భంగా నగరంలో భారీ జనసమూహం ఉంటుందని అంచనావేశారు. దీంతో నగరంలో శాంతి భద్రతలను రక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇందులో భాగంగా పలు ప్రధాన ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు చేసినట్లు తెలిపారు. డ్రోన్లు, పారాగ్లైడర్లు వంటి ఎగిరే వస్తువుల ద్వారా ఎలాంటి విధ్వంసం జరగకుండా ఈ ఆంక్షలు విధించామన్నారు.

## ట్రంప్, మోడీల మధ్య బలమైన మైత్రీబంధం: జైశంకర్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** భారత్‌అమెరికా మధ్య వాణిజ్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్నప్పటికీ, ప్రధాని నరేంద్ర మోడీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య వ్యక్తిగత సంబంధాలు బలంగా ఉన్నాయని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. ఇరు దేశాల మధ్య కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ, ఇరువురు అగ్రనేతల స్నేహబంధంపై ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అమెరికాతో మన భాగస్వామ్యానికి ప్రధాని మోడీ ఎంతో ప్రాధాన్యత ఇస్తారు. అధ్యక్షుడు ట్రంప్‌తో ప్రధానికి ఎప్పుడూ మంచి వ్యక్తిగత సంబంధాలు ఉన్నాయని ఆయన తెలిపారు. అమెరికాతో చర్చలు నిరంతరం కొనసాగుతాయని, ప్రస్తుతానికి ఇంతకంటే ఎక్కువ చెప్పలేనని జైశంకర్ పేర్కొన్నారు. ఇటీవల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రధాని మోడీని తన మిత్రుడు , గొప్ప ప్రధాని అని ప్రశంసించారు.
దీనికి ప్రధాని మోదీ కూడా సానుకూలంగా స్పందించారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే జైశంకర్ తాజా వ్యాఖ్యలు చేశారు.

## ఉత్తరప్రదేశ్‌లోని మేరఠ్‌లో న్యూడ్‌గ్యాంగ్..



లక్నో, సెప్టెంబర్ 6: ఉత్తరప్రదేశ్‌లోని మేరఠ్‌లో న్యూడ్‌గ్యాంగ్ హల్‌చల్ చేస్తుండడంతో అక్కడి ప్రజలు హడలెత్తిపోతున్నారు. కొద్దిరోజులుగా మేరఠ్‌లోని పలు గ్రామాల్లోకి కొందరు పురుషులు నగ్నంగా వచ్చి మహిళలను నిర్జన ప్రాంతాలకు ఈడ్చుకెళుతున్నట్లు అక్కడి వారు తెలిపారు. ఇప్పటికీ నాలుగుసార్లు ఆ ముఠా మహిళలపై దాడి చేసినట్లు పేర్కొన్నారు. ఇటీవల మేరఠ్‌లోని భారాలా గ్రామంలో ఓ మహిళ ఒంటరిగా ఆఫీస్‌కు వెళుతున్న సమయంలో నిర్జన ప్రదేశంలో న్యూడ్‌గ్యాంగ్ ఆమెను పొలంలోకి లాగడానికి యత్నించినట్లు గ్రామస్తులు తెలిపారు. బాధిత మహిళ కేకలు వేయడంతో వారు అక్కడి నుంచి పారిపోయారన్నారు. స్థానికంగా వారి కోసం గాలించినా ఎవరూ కనిపించలేదని అన్నారు. అయి తే తనను లాక్కెళ్లడానికి యత్నించిన వ్యక్తులు ఎటు వంటి దుస్తులు ధరించ లేదని బాధత మహిళ పేర్కొంది.

## ఇమ్రాన్ సోదరిపై కోడిగుడ్డు విసిరిన సొంతపార్టీనేత



**రావల్పిండి, సెప్టెంబరు 6:** పాకిస్థాన్ రాజకీయాల్లో ఓ అనూహ్య ఘటన చోటుచేసుకుంది. మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ సోదరి అలీమా ఖానుమ్‌పై సొంత పార్టీకి చెందిన ఓ మహిళ కోడిగుడ్డుతో దాడి చేయడం సంచలనంగా మారింది. రావల్పిండిలోని అడియాలా జైలు వెలుపల ఈ సంఘటన జరిగింది. తో షాఖానా కేసుకు సంబంధించి అడియాలా జైలు లో జరుగుతున్న విచారణకు అలీమా ఖానుమ్ హాజరయ్యారు. విచారణ ముగిసిన అనంతరం ఆమె జైలు బయట మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్నారు. అదేసమయంలో, జనంలోంచి వచ్చిన ఓ మహిళ ఆమెపైకి కోడిగుడ్డు విసిరింది. ఈ పరిణామంతో అక్కడున్న వారంతా షాక్‌కు గురయ్యారు. దాడి జరిగిన వెంటనే అలీమా పక్కనే ఉన్న ఓ మహిళ ఎవరు ఈ పని చేసిందంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, అలీమా ఖానుమ్ మాత్రం ఎంతో సంయమనంతో స్పందించారు.

# దుర్గమ్మ ఆలయంలో కమిషనర్ ఆకస్మిక పర్యటన


హైకోర్టు న్యాయమూర్తి కి దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న ఇఓ

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** దుర్గమ్మ ఆలయంలో రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ కె రామచంద్ర మోహన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం ఆయన నూతన అన్నదాన భవనం, కనకదుర్గానగర్లోని రోడ్డు నిర్మాణం పరిశీలించి పనుల స్థితిగతులు తెలుసుకున్నారు. దసరా ఉత్సవాలకోసం త్వరితంగా ఈ పనులు పూర్తి చేయాలన్నారు. దుర్గమ్మవారి ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ కార్యక్రమం పౌర్ణమి సందర్భంగా ఆదివారం ఉదయం 5.55కకు శ్రీ కామదేను మాత ఆలయం వద్ద ప్రారంభిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. దుర్గమ్మవారి ఆలయం ఆదివారం చంద్రగ్రహణం సందర్భంగా మధ్యాహ్నం 3.30 గంటలకు మూసివేసి, సోమవారం ఉదయం ఆలయ శుద్ధి, సంప్రోక్షణ పూర్తయిన తరువాత ఉదయం 8.30 గంటలకు భక్తులను దర్శనానికి అనుమతిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే దసరా ఉత్సవాలకోసం నూతనంగా నిర్మాణంలో వున్న పోటు భవనంలో దసరా ఉత్సవాల్లో అన్నప్రసాదాల తయారీ, లడ్డూ తయారీ చేయడానికి కావాల్సిన వంట ప్రారంభించేందుకు శనివారం పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ రెండు ప్రాంతాల్లో పూజలు నిర్వహించిన అనంతరం ఇఓ మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో భక్తులకు నిరంతరం ప్రసాదాలు అందించడానికి ఈ రెండు ప్రాంగణాలు ఉపయోగపడతాయని, భక్తుల సౌలభ్యం కోసం ఉచితంగా అల్పాహారం అన్నప్రసాదం, ఉచిత ప్రసాదాలు, మూలా నక్షత్రం, విజయదశమి రోజుల్లో చిన్న లడ్డూ పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ వివరించారు. కార్యక్రమంలో స్థానాచార్య వి శివప్రసాద్ శర్మ, అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ రంగారావు, ఆఈ కోటేశ్వరరావు, రాంబాబు, ఏఇఒలు శ్రీనివాస్, వెంకటరెడ్డి, రమేష్బాబు, తదితరులు పాల్గొన్నారు. దుర్గమ్మ ఆలయంలోని యాగశాలను, శివాలయం ప్రాంతంలో ఇఓ కెవి శీనా నాయక్ శనివారం పరిశీలించారు. అక్కడ చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఆలయ స్థానాచార్యులు వి శివప్రసాద్ శర్మ, దాత ఎస్ నరసింహారావు, ఇఇ కోటేశ్వరరావులతో పరిశీలించి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఆ మేరకు ఆలయ మాస్టర్ ప్లాన్లో మెరుగైన సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టటానికి చర్యలు నిర్ణయించారు. దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తులు రాబోయే దసరా ఉత్సవాల్లో ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా దర్శించుకోవడానికి వీలుగా ఇఓ ఆదేశాల మేరకు శనివారం క్యూలైన్లలో మ్యాట్లు ఏర్పాటు చేశారు. దుర్గమ్మవారిని ఏపి హైకోర్టు న్యాయమూర్తి వై లక్ష్మణరావు దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం, మెమెంటోను ఇఓ అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# రైతులు వర్షపు నీటిని సంరక్షించుకోవాలి

## ఐఐటి ఇంజనీర్ చైతన్య


తిరుపతి ఐఐటిలో నీటి నిల్వ పాండ్స్

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** మానవ మనుగడకు నీటి సంరక్షణ ఎంతో అవసరమని తిరుపతి ఐఐటి ఇఇ చైతన్య అన్నారు. శనివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ నేడు తమ బిడ్డలకు ఆస్తులకంటే నీటి నిల్వలు అవసరం గురించి వివరించాలని తెలిపారు. ఈ నేపధ్యంలో భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఐఐటి పరిధిలో కొలనులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. రాబోవు రో జుల్లో నీటి కై తిప్పలు పడే ప్రమాదం పొంచి ఉందని దానిని గుర్తించాలని ఆయన అభిప్రాయపడ్డారు. నేటి జీవన విధానంలో అన్నింటికంటే ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నది మంచినీరు అని వివరించారు.రానున్న రోజుల్లో మంచినీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉందన్నారు.ఈ నేపధ్యంలో ప్రతిష్టాత్మకమైన ఐఐటి ఆవరణలో నీటి సంరక్షణకు సిరవైన అభివృద్ధికి తీసుకుంటున్న చైతన్య చర్యలను చైతన్య వివరించారు.నేడు వేగంగా నీటి అవసరాలు పెరుగుతున్నాయన్నారు. నీటి కొరత సవాలుగా మారనుందన్నారు. సహజ భూభాగంలో నీటి పరిరక్షణకు ప్రత్యేక అవకాశాలను కల్పిస్తుందన్నారు. 70మీటర్ల ఎత్తులో 548 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కాంపస్ పడమర వైపు కొండల నుండి వచ్చే వర్షపు నీరు నిల్వకు ప్రత్యేకప్రణాళికలు రూపొందించినట్లు చైతన్య వివరించారు. ఇక్కడ నీటిని వృధా కాకుండా ప్రత్యేక స్వాన్స్ ద్వారా తూర్పు వైపున ఉన్న చెరువులకు మళ్ళించుటకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ప్రతి ఏడాది భారీ వర్షాలు కురుస్తున్నాయి. తిరుపతి ఐఐటి పరిసరాల్లో ప్రతి ఏడాది భారీ వర్షాలు కురుస్తున్నాయి. కానీ ఈ నీరు దిగువకు వెళుతున్నాయి.సముద్రం పాలౌతున్నట్లు గుర్తించి రెండు కొత్త చెరువులను నిర్మించుటకు చర్యలు తీసుకుంటున్నామని చైతన్య వివరించారు. రూ.8.37 కోట్లు లీటర్ల నీటి అంచనాలతో చెరువులను నిర్మించి నీటిని నిల్వ చేయటానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.దీని ముఖ్య ఉద్దేశ్యం పది ఎకరాల విస్తీర్ణంలో చెరువులను నిర్మించనున్నట్లు తెలిపారు.ఈనీటి నిల్వ చేయటానికి ప్రత్యేక బోట్లు ఉపయోగించి పర్యావరణాన్ని కాపాడుకొనుటకు చర్యలు తీసుకుంటున్నామని చైతన్య తెలిపారు. ఇక్కడ పాండ్స్ ఏర్పాటుతో స్తోన్ మరియు ప్రాదేశిక వరదలను కాపాడే భూగర్భ నిల్వలు పెరుగుతాయని చైతన్య వివరించారు. ఇక్కడున్న క్యాంపస్కు నీటిని అందించుటకు నిల్వ చేసుకొనుటకు స్వచ్ఛ విధానాన్ని ప్రవేశ పెట్టబోతున్నట్లు వివరించారు.దీనివల్ల ప్రతి చోట వినియోగమౌతున్న నీటి పరిమాణాన్ని క్రమంగా తెలుసుకోవచ్చున్నారు.లీకేజీలు తగ్గి నీటి వినియోగం మరింత సమర్ధవంతంగా మారుతుందన్నారు.



# మెడికల్ కాలేజీలు ప్రైవేటు నిర్ణయం వెంటనే వెనక్కి తీసుకోవాలి

## బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ ఆగ్రహం

**పుంగనూరు సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయాలని కూటమి తీసుకున్న నిర్ణయంపై బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ భగ్గుమన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో గత ఐదేళ్లలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం 17 కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, కానీ నిధులు ఇవ్వకుండా జాప్యం చేసిందన్నారు. రాష్ట్రంలో తామే వైద్య విద్యను ప్రోత్సహిస్తున్నామని వైసిపి సొంత డబ్బా కొట్టుకుందే తప్ప నిధులను మంజూరు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ కు చిత్తశుద్ధి ఉండి ఉంటే అధికారంలో ఉన్నప్పుడే నిధులను మంజూరు చేసి మెడికల్ కాలేజీల నిర్మాణాలను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. జగన్ అధికారంలోకి రాకముందు 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉండగా ఆయన అధికారంలోకి వచ్చాక 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి పూనుకున్నారని, వాటి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే అవి పూర్తి కాలేదన్నారు. చివరకు జగన్ హయాంలో ఆరోగ్య శ్రీ బిల్లులు కూడా పెండింగ్ లో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వైద్య విద్యను ప్రైవేటు పరం చేయడంతో పాటు ప్రజారోగ్యాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పగించేందుకు ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. జగన్ హయాంలో నిర్మించతలపెట్టిన 17 మెడికల్ కాలేజీల్లో 10 మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేసేందుకు నిర్ణయం తీసుకున్నారన్నారు. వైద్య విద్యను ప్రైవేటు పరం చేస్తే ఫీజులు గణనీయంగా పెరుగుతుయన్నారు. ప్రైవేటు సంస్థలు లాభాపేక్షతో పనిచేస్తాయన్నారు. దీని వల్ల నిరుపేద విద్యార్థులకు అవకాశాలు తగ్గుతాయని హెచ్చరించారు. ఇప్పటికే రాష్ట్రం నుంచి చాలా మండి నిరుపేద విద్యార్థులు నీట్ లో సీట్లు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒకప్పుడు 2,360 సీట్లు ఉంటే ఈ కొత్త కాలేజీల వల్ల ఆ సంఖ్య 4910 కి పెరుగుతుందని దానివల్ల మరో 2500 విద్యార్థులకు మేలు జరుగుతుందున్నారు. అయితే మెడికల్ కాలేజీలను ప్రైవేటుకు ఇవ్వడం వల్ల చాలా మంది విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు.

# రైల్వే స్టేషన్లలో పోలీసుల తనిఖీలు

## - 17.6 కిలోల గంజాయి పట్టివేత



**నెల్లూరు క్రైమ్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** నెల్లూరు రైల్వే సబ్ డివిజన్ పరిధిలోని చీరాల, ఒంగోలు, నెల్లూరు రైల్వే స్టేషన్లలో రైల్వే పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో రైళ్లలో ప్రయాణిస్తూ గంజాయిని అక్రమంగా తరలిస్తున్న నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 17.6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనలకు సంబంధించిన వివరాలను నెల్లూరు రైల్వే డిఎస్పి మురళీకృష్ణ శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గంజాయి తదితర మత్తు పదార్థాలను రైళ్లలో రవాణా చేసే వారిపై రైల్వే పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. ఈ క్రమంలో కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లాకు చెందిన వెంకటేష్ అనే వ్యక్తి నెల్లూరు ప్రధాన రైల్వే స్టేషన్లో అనుమానాస్పదంగా తిరుగుతూ ఉండడంతో నెల్లూరు రైల్వే సీఐ సుధాకర్ రావు తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద ఆరు కేజీల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఒంగోలు రైల్వే స్టేషన్ లో పూరి తిరుపతి ఎక్స్ప్రెస్లో ప్రయాణిస్తున్న చెన్నై సాలిగ్రామ్ ప్రాంతానికి చెందిన ప్రేమ్ చంద్, అదే ప్రాంతానికి చెందిన మనీ దూబేలను అదుపులోనికి తీసుకుని విచారించగా, వారి వద్ద 7.6 కిలోల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా చీరాల రైల్వే స్టేషన్లో చేపట్టిన తనిఖీల్లో కేరళ రాష్ట్రం అలపుజ ప్రాంతానికి చెందిన పి ఇబ్రహీం అనే వ్యక్తిని లోకి తీసుకొని అతని వద్ద నాలుగు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వెరసి మొత్తం నలుగురు నిందితుల నుండి 17.6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తనిఖీలు తరచూ కొనసాగుతూనే ఉంటాయని, గంజేయిని అక్రమంగా రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని డి.ఎస్.పి పేర్కొన్నారు.

# 10న నిర్వహించనున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ కార్యక్రమం

## సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రుల బృందం..

**అనంతపురం ,సెప్టెంబర్ 6:(ప్రభాతవార్త బ్యూరో)** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 10వ తేదీన అనంతపురం పర్యటనలో భాగంగా విచ్చేస్తున్న సందర్భంగా స్థానిక జిఎంఆర్ ఇంద్రప్రస్థ శ్రీనగర్ కాలనీ వైపు ఉన్న ప్రాంతంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ కార్యక్రమం రాష్ట్రస్థాయి సభ కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్లను రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక వాణిజ్య పనులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్, రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, వెనుకబడిన వర్గాల సంక్షేమం చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు ఎస్ సవిత, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డా. పి నారాయణ , ఎక్సైజ్ మరియు గనుల శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ లు సంయుక్తంగా సభా వేదిక ఏర్పాటు, ఇతర పనులను పరిశీలించారు. అనంతరం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, సింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణి, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్ , అహుడా ఛైర్మెన్ వరుణ్, రాష్ట్ర నాయకులు కే. రవీంద్ర(నాని), కిలారి రాజేష్, చిలక మధుసూదన్ రెడ్డి జనసేన జిల్లా అధ్యక్షులు సత్యసాయి జిల్లా, అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షులు కొనకండ్ల రాజేష్, రాష్ట్ర మీడియా ప్రతినిధి బి. వి . వెంకట రాముడు తో పాటు పలువురు కూటమి ముఖ్య నాయకులతో కలిసి సమీక్షించి మాట్లాడుతూ సభ నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమన్వయంతోకార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు.

# వాసవీ వృద్ధాప్య పింఛన్ పంపిణీ

**విజయవాడ,సెప్టెంబరు6ప్రభాతవార్తప్రతినిధి:**ఆర్య వైశ్య సంఘం(నందిగామ) వారి ఆధ్వర్యంలో, కార్యక్రమ నిర్వాహకులు పారేపల్లి సాయిబాబు నేతృత్వంలో వాసవీ వృథ్యాప్య పెన్షన్స్" పంపిణీ కార్యక్రమం ఈరోజు జరిగింది. స్థానికంగా. జిల్లా,రాష్ట్రీయంగా పేదలను గుర్తించి వారి కొన్నేళ్ళు వాసవి పెన్షన్లను ప్రతి నెల ఆర్యవైశ్యసంఘం అందిస్తోంది.ఆర్థికంగా చితికిపోయిన ఆర్యవైశ్యపెద్దలకు ఈ కార్యక్రమ కొంత వరకు సహకరిస్తోంది. సెప్టెంబరు నెలకుగాను ఒక్కో కుటుంబానికి 500:00 చొప్పున 10 నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు రూ 500000 పంపిణీ ఆర్యవైశ్యసంఘం అందజేసింది.కార్యక్రమానికి స్థానికులు, విశ్రాంత ఉద్యోగస్తులు, ఆధ్యాత్మిక సేవకులు కొత్తా భాను ప్రసాద్ ధర్మపత్ని గిరిజ,వారి అల్లుడు కుమార్తెలు కాకరపర్తి మధుకర్, రేవతి మనుమరాలు మనవడులసౌజన్యంతో.పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ మారం అమరయ్య పాల్గొన్నారు.

# టిటిడి ఉద్యోగుల ఇళ్లస్థలాల కాలనీలనుఅభివృద్ధి చేయండి

## - టిటిడి ఛైర్మన్ నాయుడుకు ఉద్యోగుల జెఎసి వినతి



**తిరుమల,సెప్టెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానంలో పనిచేస్తున్న ఉద్యోగులకు తిరుపతి జిల్లా వడమాలపేటమండలం పాదిరేడు సమీపంలో కేటాయించిన ఇంటిస్థలాల కాలనీల్లో కనీస వసతులు కల్పించాలని, అభివృద్ధి పనులు చేపట్టాలని ఉద్యోగుల జెఎసి నాయకులు కోరారు. ఇంటిస్థలాలకు సంబంధించి 3లక్షల రూపాయలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. అయితే అక్కడ అందుకు సంబంధించి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వాటర్,ఎలక్ట్రిసిటీ,తుడ అనుమతులు తెప్పించి అభివృద్ధి పనులు చేయాలని జెఎసి విన్నవించింది. టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడును తిరుమలలోని ఆయన క్యాంపు కార్యాలయంలో టిటిడి ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు గోల్కొండ వెంకటేశం,జి.వెంకటరమణారెడ్డి, జె.భాస్కర్, ఎం.ప్రసాదరావు, ఎ.వాసు, కె.ఇందిర,మహేశ్, కృష్ణమూర్తి,నీమియానాయక్, సురేశ్ తదితరులు కలిశారు. టిటిడి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. టిటిడి ఆధ్వర్యంలోని దేశంలోని పలు ప్రాంతాల్లో నిర్మితమవుతున్న ఆలయాల నిర్వహణకోసం ప్రత్యేక అధికారులను నియామకం కోసం నోటిఫికేషన్ జారీచేయడాన్ని ఉద్యోగులు ఛైర్మన్తో చర్చించారు. టిటిడిలో శాశ్వత ఉద్యోగాల నియామకాల కోసం ప్రభుత్వంనుండి అనుమతితీసుకుని భర్తీచేయాలని కోరారు. పల్లంలో ఇచ్చిన 350 ఎకరాల స్థలం విశ్రాంత ఉద్యోగులకు, ఉద్యోగులకు కేటాయింపులు ప్రొసీడింగ్స్ ఇచ్చారని, ఉద్యోగులకు కేటాయించిన స్థలాన్ని వెంటనే స్వాధీనం చేసుకోవాలని కోరారు. మిగిలిన ఉద్యోగులకు ఇంటిస్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పిలిగ్రిమ్ కాంపన్జేషన్ అలవెన్స్ పెంచాలని వినతిపత్రం అందించారు.

# 9న డా. ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం

**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం 27వ మరియు 28 వ స్నాతకోత్సవం సెప్టెంబర్ 9 వ తేదీన నిర్వహించడం జరుగుతుందని విశ్వవిద్యాలయ విసి డాక్టర్ పి. చంద్రశేఖర్ తెలియజేశారు. శనివారం డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఉపకులపతి పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ కోవిడ్ వల్ల 2021 వ బ్యాచ్ కి చెందిన 27 వ, 2022 వ బ్యాచ్ కి చెందిన 28 వ స్నాతకోత్సవం నిర్వహించలేదన్నారు. సెప్టెంబర్ 9 వ తేదీ న తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళా క్షేత్రంలో ఉదయం 11.30 నిమిషాలకు 27 వ మరియు 28 వ స్నాతకోత్సవాలు రాష్ట్ర గవర్నర్ విశ్వ విద్యాలయ కులపతి జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందన్నారు. యూనివర్శిటీ ప్రధానం చేసే గౌరవ డాక్టరేట్ ) కోసం ముగ్గురు పేర్లతో గవర్నర్ కు పంపించగా డిల్లీలోని నేషనల్ హార్ట్ ఇనిస్టిట్యూట్ కు చెందిన చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చీఫ్ కార్డియాక్ సర్జన్ డా. ఓపీ యాదవ కు గౌరవ డాక్టరేట్ డిగ్రీ కి ఎంపిక చేశారన్నారు. 27 వ స్నాతకోత్స వానికి 53 మంది విద్యార్థులకు, 28 వ స్నాతకోత్స వానికి 67 మంది విద్యార్థులకు గోల్డ్, సిల్వర్ మెడల్స్ అందించను న్నార న్నారు. వచ్చే ఏడాది నుంచి రెగ్యులర్ గా స్నాతకోత్స వం నిర్వహించనున్నట్లు తెలిపారు. యూని వర్శిటీలో రీసెర్చ్ యాక్టివిటీస్ కొరకు 75 లక్షల గ్రాంట్ ఇవ్వటం జరిగిందన్నారు. యూనివర్శిటీ రిజిస్ట్రార్ డా. వి. రాధికా రెడ్డి మాట్లాడుతూ 2021, 2022 సంవత్స రాలకు సంబంధించిన 27 వ, 28 వ స్నాతకోత్స వాలను ఒకేసారి నిర్వహించడం జరుగుతుందన్నారు. 21 వ స్నాతకోత్స వానికి సంబంధించి 53 మంది విద్యార్థులకు 72 మెడల్స్ ( 55 గోల్డ్, 17 సిల్వర్), 18 క్యాష్ ప్రైజ్ లు, 28 వ స్నాతకోత్స వానికి సంబంధించి 67 మంది విద్యార్థులకు 84 మెడల్స్ ( 60 గోల్డ్, 24 సిల్వర్), 20 క్యాష్ ప్రైజ్ లు అందించనున్నా రన్నారు.


డా. ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం ఆహ్వాన పత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఉపకులపతి డాక్టర్ పి. చంద్రశేఖర్, రాధికారెడ్డి తదితరులు

# కాణిపాకంలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

**కాణిపాకం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి అలయంలో శనివారం కూడా భక్తుల రద్దీ కొనసాగింది. రోజురోజుకూ భక్తుల రద్దీ పెరుగుతుండడంతో కాణిపాకం ఆలయ భక్తజన సంద్రంగా తయారైంది. సాధారణంగా ఆలయంలో వారంతపు రోజులు శని, ఆదివారాలు,వరుస సెలవు రోజుల్లో భారీ స్థాయిలో రద్దీ వుంటుంది.ఈమేరకు శనివారం వారంతపు రోజు కావడంతో పాటు దేవస్థానంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్స వాలు జరుగుతుండడంతో కాణిపాకం ఆలయ దర్శనార్థం భక్తులు వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. దీనితో పాటు తిరువణ్ణామలై పౌర్ణమి సందర్భంగా వెళ్ళే భక్తులతో పాటు తిరుమల వెళ్ళే భక్తులు కూడా కాణిపాకం ఆలయ దర్శనానికి భారీగా తరలి రావడంతో ఉదయం నుండి ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తులతో పోటెత్తింది. రద్దీ కారణంగా ఆలయంలోని క్యూలైన్లుతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల

# విద్యావేత్తయర్రంరెడ్డి విష్ణు వర్ధనరావుకు గౌరవ డాక్టరేట్




**విజయవాడ,సెప్టెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** సహకార,గ్రామీణ రంగంలో విశిష్ట సేవలు అందించిన ఎన్టీఆర్ జిల్లా వెల్లంకి గ్రామనివాశితుడు విద్యావేత్తకు యర్రంరెడ్డి విష్ణు వర్ధనరావుకు గౌరవ డాక్టరెట్ లభించింది.ఈ సందర్భంగా ఆయనను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. బ్యాంకింగ్ అండ్ సర్వీసెస్ మీద ఆయన సమర్పించిన సిద్దాంత గ్రంథానికిగాను సిడార్ బ్రూక్ విశ్వవిద్యాలయం(యుఎస్ఏ) పీహెచ్డిని ప్రధానం చేసింది. సహకార రంగంలోయర్రంరెడ్డి విష్ణు వర్ధనరావుకు పలు పురస్కారాలు లభించాయి.విష్ణువర్ధన్రావుకు డాక్టరేట్ రావడం పట్ల మాజీ మంత్రి దేవినేని ఉమా,ఎంఎల్ తంగిరాల సౌమ్య అభినందనలు తెలిపారు.

# ఆర్టీసి ఉద్యోగులు సమైక్యంగా పోరాడాలి

**విజయవాడ,సెప్టెంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ ను రాష్ట్రానికి తీసుకొచ్చి మన సమస్యలు చెప్పుకునే అవకాశం కల్పిస్తానని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్ తెలిపారు. శనివారం స్వాతంత్ర్య సమరయోధుల భవన్ లో ఏర్పాటు చేసిన ఏపీపీటీడీ మరియు ఏపీఎస్ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్ హాజరై మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులను బాగు చేసే ఉద్యోగులుగా ఎస్సీ, ఎస్టీ లు ఎంతో చాకచక్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. కాని వాస్తవ జీవితంలో వచ్చేటప్పటికి వారిని తోటి ఉద్యోగులతోపాటు ఉన్నతాధికారులు ఎన్నో ఇబ్బందులు పెట్టడం సోచనీయమన్నారు. స్వాతంత్రం వచ్చి 79 ఏళ్ల అవుతున్నా ఇంకా ఎస్సీ, ఎస్టీ లను అంటరానివారిగానే చూస్తున్నారన్నారు. ఈ పరిస్థితులు మారాలంటే మనం పోరాటాలు చేయకతప్పదన్నారు. డాక్టర్ అంబేద్కర్ వారసులుగా మనం ఆయన చూపిన బాటలో పయనించక తప్పదన్నారు. అప్పట్లో ఆయన ఒక్కడే మన జాతి కోసం పోరాడారని, ఇప్పుడు ఎంతోమంది చదువుకున్న వాళ్లు ఉన్నా పోరాడే తత్వం కొరవడిందన్నారు. ఏపీఎస్ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ ఏవీ రాజు మాట్లాడుతూ ఉద్యోగులు ఐక్యతతో ముందుకు వెళ్లాలన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే తురుకపాలెం మరణాలు:అంబటి

**విజయవాడ, సెప్టెంబరు6, ప్రభాతవార్తప్రతి నిధి:**ప్రభు త్వ నిర్లక్ష్యం వల్లే తురక పాలెంలో మరణాలు జరిగాయని, కనీసం రక్షిత మంచినీటిని కూడా అందించలేదని అసమర్ధతతో కూటమి ప్రభుత్వం ఉందని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.వైసిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో అంబటి మాట్లాడుతూ, తురకపాలెంలో పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని కోరారు. ఇంటింటికీ ఉచితంగా మినరల్ వాటర్ సరఫరా చేయాలని, జిజిహెచ్లో స్పెషలిస్ట్ డాక్టర్లతో ప్రత్యేకవార్డు ఏర్పాటు చేయాలని కోరారు. మృతుల కుటుంబాలకు పరిహారం అందించాలన్నారు. సుదీర్ఘ పాలనా అనుభవం ఉన్న చంద్రబాబునాయుడికి ప్రజల ప్రాణాలు లెక్కలేకుండా పోయాయా అని ప్రశ్నించారు. వర్షాలతో నిండిన సంజీవయ్య గుంటలో నీటిని ట్యాంకు ద్వారా సరఫరా చేశారని, అలా ఎందుకు చేశారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరారు. గ్రామంలో నీరు దొరకడం లేదని, ఐదు మద్యం బెల్టు షాపులు ఉన్నాయని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం అందించాలని కోరారు. చనిపోయిన వారందరూ జ్వరంబారినపడి అకస్మాత్తుగా తీవ్ర అనారోగ్యంపాలై ఆయాసం, మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్తో చనిపోతున్నారని వివరించారు. తనపై కావాలనే ప్రభుత్వం కేసులు బనాయిస్తోందని, వాటికి



భయపడే ప్రసక్తే లేద ని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. అన్నిటికీ సిద్ధపడే రాజకీయాల్లోకి వచ్చానని, దేన్నైనా ఎదుర్కొనేందుకు సిద్దమని అన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు. డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ. రింగ్ రోడ్డు, విజయవాడ-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1. శ్రీ ఘంటసాల సోనుకుమార్, తండ్రి: వెంకన్న బాబు, 1-78, మెయిన్ రోడ్డు, గుడివాకలంక, ఏలూరు జిల్లా (ఋణగ్రహీత).
డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి నోటీసు.
కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) సెక్షన్ 13(8) క్రింద చదవబడు రూల్ 8(6) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్స్ (ఇక మీదట "రూల్స్"గా రిఫర్ చేయబడును) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.
ఋణగ్రహీత/సంస్థ శ్రీ ఘంటసాల సోనుకుమార్, నివాసం C1-78, మెయిన్ రోడ్డు, గుడివాకలంక, ఏలూరు జిల్లా, తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్కు సంబంధించిన బకాయి రూ. 41,65,211.59/- (అక్షరాల నలభై ఒక లక్షల అరవై ఐదు వేల రెండు వందల పదకొండు రూపాయలు మరియు యాభై తొమ్మిది పైసలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద తేది 24.06.2024 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.
పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 07.11.2024న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం సందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతికంగా స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రజ్యోతి, ఏలూరు జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు ది హిందూ, విజయవాడ అప్కట్ స్టేషన్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో ప్రచురించడమైనది.
ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది.02.09.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 46,26,147.42/- (అక్షరాల నలభై ఆరు లక్షల ఇరవై ఆరు వేల నూట నలభై ఏడు రూపాయల నలభై రెండు పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 సందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారి నుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.
చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు
ఆస్తి నెం-1: ఏలూరు జిల్లా, కామవరపు కోట, ఆర్.ఎస్. నెం.798/2, ఎల్.పి. నెం. 48/2013R, "సౌభాగ్య వింటేజ్" లే-అవుట్లో ప్లాట్ నెం. 521 లోని 533.33 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం. టైటిల్ హోల్డర్: శ్రీ ఘంటసాల సోను కుమార్.
ఆస్తి నెం-2: ఏలూరు జిల్లా, కామవరపు కోట, ఎల్.పి. నెం. 48/2013R, "సౌభాగ్య వింటేజ్" లే-అవుట్లో ప్లాట్ నెం. 522 లోని 533.33 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం. టైటిల్ హోల్డర్: శ్రీ ఘంటసాల సోను కుమార్.
తేది: 02.09.2025, ప్రదేశం: విజయవాడ | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# నవ యుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా



భీమవరం సెప్టెంబర్ 6(ప్రభాతవార్త :నవ యుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అని, జాషువా సమాజంలోని సామాజిక రుగ్మతలను తన కలంతో ఎదుర్కొన్నారని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖా సౌజన్యంతో ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ, ఉషోదయ ఫౌండేషన్ అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న గుర్రం జాషువా జయంతోత్సవాల బ్రోచర్ ను ఎమ్మెల్యే అంజిబాబు ఆవిష్కరించారు. గుర్రం జాషువా జయంతోత్సవాలను నిర్వహించడం గొప్ప విశేషమని, ఈ జయంతోత్సవాలు జయప్రదం కావాలని, నా వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఫౌండేషన్ అధ్యక్షులు రచయిత దాశరి ఈశ్వరాణి, కార్యదర్శి డా యు విరజ మాట్లాడుతూ ఈనెల 7వ తేదీ నుంచి 15 రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా గుర్రం జాషువా జయంతోత్సవాలను నిర్వహిస్తున్నామని, వివిధ కార్యక్రమాలు, కవులకు సత్కార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమ నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఈనెల 7 వ తేదీన భీమవరం శాఖ గ్రంథాలయంలో జాషువా జయంతోత్సవాలు ప్రారంభ మవుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఎవిసిని వైస్ చైర్మన్ బండి రమేష్ కుమార్, వబిలిశెట్టి రామకృష్ణ, పొత్తూరి బాపిరాజు, చల్లా రాము, కొప్పినిడి బాబీ తదితరులు పాల్గొన్నారు.

# పనిచేసే చోట మహిళలను వేధిస్తే చర్యలు.



అత్తిలి- సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త):పని చేసే చోట మహిళలను వేధింపులకు గురి చేస్తే చర్యలు ఉంటాయని ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు ఎం శ్రీదేవి అన్నారు. అత్తిలి మండలం గుమ్మంపాడు గ్రామంలో మిషన్ శక్తి కార్యక్రమం కింద సమావేశాన్ని నిర్వహించారు. జి ఎం ఎస్ కే రాగసుధ, హెచ్. వి. జి అమ్మాజీ,అంగన్వాడీ కార్యకర్త బి రాజకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసి పోషణ వాటికలో పండించిన కూరగాయలను, ఆకుకూరలను గర్భిణీలకు, బాలింతలకు శ్రీదేవి అందజేశారు.

**మంచిలి లో....**

మంచిలి లో జరిగిన కార్యక్రమంలో తణుకు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఎం శ్రీలక్ష్మి పాల్గొన్నారు. మైనర్ బాలికల చేత పనిచేయించుకుంటే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పర్యవేక్షకురాలు వి కనకమహాలక్ష్మి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.%శ్రీ

# మంచిలి లో మాజీ మంత్రి పరామర్శల పరంపర



ఆత్తిలి – సెప్టెంబర్ 6 ( ప్రభాత వార్త ):అత్తిలి మండలం మంచిలి గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతపల్లి సత్యనారాయణ ఇటీవల కాలు ఆపరేషన్ చేయించుకున్న సందర్భంగా వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పరామర్శించారు. గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కానగిరి మల్లికార్జునరావు అనారోగ్య సమస్యతో బాధపడుతున్న ఆయనను పరామర్శించారు. గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లమిల్లి శంకర్ రెడ్డి ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్ కి గురి కాగా ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి అబ్బులు ఇటీవల మృతి చెందగా కుటుంబసభ్యులను పరామర్శించారు. గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ కేతా చిన్నారావు ఇటీవల మరణించగాకుటుంబసభ్యులను పరామర్శించారు. గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెలగల జగ్గిరెడ్డి భార్య ఇటీవల మృతి చెందగా కుటుంబసభ్యులను పరామర్శించారు. గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎజ్జ రామ రాజు తండ్రి సూర్యరాజు ఇటీవల మృతి చెందగా కుటుంబసభ్యులను పరామర్శించారు.గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సత్తిబి నాని ఇటీవల మృతి చెందగా కటుంబసభ్యులను పరామర్శించారు. గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సత్తిబి నాని ఇటీవల మృతి చెందగా కుటుంబసభ్యులను పరామర్శించారు. గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, మాజీ వైస్ ఎంపీటీసీ దారం శిరీష ఇటీవల బ్రెయిండ్ జ్వరం తో బాధపడుతున్న శిరీష ని పరామర్శించారు. గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లుల ఆనంద్ భార్య ఇటీవల మరణించగా కుటుంబసభ్యులను పరామర్శించారు. గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

# మానవత ఉపాధ్యాయులు సత్కారం.



ఆత్తిలి –సెప్టెంబర్ 6( ప్రభాతవార్త) అత్తిలి గ్రామంలో ఛాంబర్ అఫ్ కామర్స్ కల్యాణ మండపం నందు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలం లో పనిచేస్తున్న కొంతమంది ఉపాధ్యాయులకు మానవత స్వచ్ఛందా సంస్థ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు.

# యూరియా అవసరం మేరకే కొనుగోలు చేయండి

## - వ్యవసాయ అధికారి శివశంకర్



చాట్రాయి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త : యూరియా రైతులు అవసరం మేరకే కొనుగోలు చేయాలని రెండో పంట కోసం నిల్వ చేసుకునే అవసరం లేదని మండల వ్యవసాయ అధికారి బి శివశంకర్ చెప్పారు. మండల కేంద్రమైన చక్రాయిలో గ్రోమోర్ ఎరువుల దుకాణాన్ని, బూరుగు గూడెం సొసైటీ,నరసింహారావుపాలెం సొసైటీ లలోని నిల్వలను చాట్రాయి తాహసిల్దార్ బద్రునాయక్, చాట్రాయి ఎస్సై రామకృష్ణ లు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాట్రాయి మండలంలో వరి పంట పదివేల ఎకరాలు సాగు చేయగా ఇప్పటివరకు ఏడు సహకార సంఘాల ద్వారా 850 మెట్రిక్ టన్నుల యూరియాను మరియు ప్రైవేటు దుకాణాల ద్వారా 550 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా చేసినట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం చాట్రాయి గ్రోమోర్ లో 16 మెట్రిక్ టన్నులు, బూరుగు గూడెం సొసైటీలో 12.5 మెట్రిక్ టన్నులు, నరసింహారావు పాలెం సొసైటీ లో 12.5 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ జరుగుతొందని చెప్పారు. రైతులకు యూరియా అందుబాటులోకి తీసుకువస్తున్నామని కొందరు రైతులు రెండో పంట కోసం నిల్వ చేస్తున్నారనే సమాచారం తెలుస్తోందని ఆయన చెప్పారు. యూరియా 10 రోజుల్లో పూర్తిగా ఫ్రీ మార్కెట్ గా అవుతుందని రైతులు కంగారు పడాల్సిన అవసరం లేదని చెప్పారు. చాట్రాయి రైతులు కూడా 10 రోజుల తర్వాత యూరియా అవసరం తీరిపోతుందని తెలియజేశారని అని చెప్పారు. దీంతోపాటు నానో యూరియా పై కూడా రైతులు దృష్టి సారించాలని ఆయన కోరారు. ఒకసారి నానో యూరియా వాడితే దాని ప్రయోజనము రైతులకు తెలుస్తుందని అని చెప్పారు.

# వై ఎన్ డైమండ్ జూబ్లీ జూనియర్ కళాశాల విద్యార్థినికి మెడికల్ ర్యాంక్



ప్రభాతవార్త నరసాపురం : స్థానిక శ్రీ వై ఎన్ డైమండ్ జూబ్లీ జూనియర్ కళాశాలలో చదివిన అప్పనసీతా ప్రవల్లిక అనే విద్యార్థినికి మొన్న జరిగిన నీట్ పరీక్షలో రాష్ట్ర వ్యాప్తంగా 3636 ర్యాంక్ ను సాధించి, నేడు ఏలూరు ఆశ్రం మెడికల్ కళాశాలలో సీట్ లభించినది. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ అందే రామ్ సతీష్ మాట్లాడుతూ, 'విద్యార్థులకు కృషి, పట్టుదల, సంకల్పం అనేవి ఉంటే ఎంతటి విజయాన్ని అయినా పొందవచ్చుని మన జూనియర్ కళాశాల విద్యార్థిని అప్పన సీతాప్రవల్లిక నిరూపించిందని, ఎటువంటి లాంగ్ టర్మ్ కోచింగ్ లు లేకుండా అధ్యాపకుల సలహాలతో, తన సొంత ప్రయత్నంతో నీట్ లో 3636 ర్యాంకును సంపాదించి నేడు ఏలూరు ఆశ్రం మెడికల్ కళాశాలలో సీటు పొందినందుకు తన యొక్క కృషి పట్టుదల మనకు తెలియజేస్తుందని, తను మరింత ముందుకు వెళ్లాలని, ప్రవల్లిక స్ఫూర్తితో మిగిలిన విద్యార్థులు కూడా నీట్ లోనూ, ఇంజనీరింగ్ లోనూ ర్యాంక్ లను సంపాదించా లని ఆశిస్తున్నానని, ఇంతటి విజయానికి కారణమైన కళాశాల అధ్యాపకులను మరియు వారి తల్లిదండ్రులైన అప్పన సత్యనారాయణ – రంగ లకు అభినందనలు తెలిపి, విద్యార్థినికి ఆశీర్వాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు, వైస్ ప్రిన్సిపాల్ బెజవాడ వెంకటరత్నం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె ఎస్ వి రంగారావు, శ్రీ వై ఎన్ డైమండ్ జూబ్లీ కళాశాల ప్రిన్సిపాల్ అందే రామకృష్ణ, జూనియర్ కళాశాల అధ్యాపకులు ఫిజిక్స్ ప్రవీణ్, మ్యాథ్స్ చింతారావు, జువాలాజీ అను మేడం, కెమిస్ట్రీ చాముండేశ్వరి, శ్రీ లక్ష్మి, జగన్నాధం మరియు విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వినాయకుడు నిమజ్జనం, లడ్డును కైవసం చేసుకున్న సుబ్బన్న రెడ్డి





పెనుమంట్ర-ప్రభాతవార్త : మండలంలోని మార్టేరు పంత వీధిలో ఖండవల్లి కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ సందులో చిర్ల విజయ రామరెడ్డి (పోలీస్ బిల్డింగ్) ముందు ప్రతిష్టించిన వినాయకుని నిమజ్జనం శనివారం ఘనంగా జరిగింది. స్వామివారి లడ్డును ఖండవల్లి కిషోర్ చారిటబుల్ ట్రస్ట్, నర్సాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ సత్తి సుబ్బన్న రెడ్డి రూ. 9.00 వేలకు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా సుబ్బన్న రెడ్డి మాట్లాడుతూ బాల గణపతి అను ఎప్పుడూ లేని విధంగా వినాయకుని ప్రతిష్ట చేయడం చాలా అభినందనీయం. మన వీధిలో ఏ కార్యక్రమం జరిగినా ట్రస్ట్ తరఫున సహకారం ఉంటుందన్నారు. చిన్న లడ్డు అయినా సరే ప్రసాదానికి విలువ ఇచ్చి ఆయన లడ్డు పాడుకున్నారు. అలాగే పదకొండు రోజులు నిత్య పూజలు చేసిన అర్చకులు నాని పంతులుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కమిటీ సభ్యులకు, దాతలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# కౌశలం సర్వే, పిల్లల ఆధార్ బయోమెట్రిక్ అప్డేషన్, ఈపిటిఎస్ ఫైల్స్ అప్లోడింగ్ వెంటనే చేయాలి

భీమవరం సెప్టెంబర్ 6ప్రభాతవార్త : శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కౌశలం సర్వే, తల్లికి వందనం,ఈ కేవైసీ, ఐగాట్ కర్మయోగి తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ కౌశలం సర్వే త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. తల్లికి వందనం ఖాతాలో నగదు జమకు ఉన్న ఆటంకాలను పరిష్కరించాలన్నారు. 5 నుండి 7 సంవత్సరాల మధ్య వయసు కలిగిన మరియు 15 నుండి 18 సంవత్సరాల వయసు మధ్య గలిగిన పిల్లలందరికీ ఆధార్ బయోమెట్రిక్ ను అప్డేట్ చేయాలని సూచించారు.

కెనరా బ్యాంక్ Canara Bank
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు.
డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు,
లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ.
రింగ్ రోడ్డు, విజయవాడ-520008. ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com
ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE
[illegible]
తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు
[illegible]
తేది: 02.09.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# మండల స్థాయిలో ఉపాధ్యాయులకు సత్కారం.

అత్తిలి/ గణపవరం– సెప్టెంబర్ 6 (ప్రభాత వార్త) :గణపవరంమండలం లో మండల స్థాయి లో ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు.పిప్పర లో జరిగిన కార్యక్రమంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా సి ఆర్ పురం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మద్దా వెంకటరత్నం,పిప్పర ఉపాధ్యాయుని ఎం. ఎల్ బి టి.సుందరి, కాంప్లెక్స్ ల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా గణపవరం ఉపాధ్యాయుడు ఎన్.లక్ష్మీనారాయణ, డీకే వల్లి ఉపాధ్యాయుడు బి. అన్నపూర్ణ, పిప్పర ఉపాధ్యాయుడు ఎన్ రామచంద్రరావు, మొయ్యేరు ఉపాధ్యాయుడు ఎన్ సన్యాసప్పుడు అవార్డులను స్వీకరించారు. వెలగపల్లి ఉపాధ్యాయుని కే సునీత, పిప్పర ఉపాధ్యాయుని టి. స్రవంతి, జల్లి కాకినాడ ఉపాధ్యాయుని పిఎస్ బివి లక్ష్మి అవార్డులను స్వీకరించారు. మండల విద్యాధికారులు ఎన్ రాజేష్,గొర్రెల బాలయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎం ఈ ఓ ఏవి రామరాజు, హెచ్ఎం గంటా వీరవేణి,దుర్గారావు, గుబ్బల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ధ్యానంపై శిక్షణ.

ఆత్తిలి– సెప్టెంబర్ 6 (ప్రభాత వార్త ):అత్తిలి లో ధ్యానం పై శిక్షణా కార్యక్రమం ఆదివారము దాసం వెంకట ప్రసాద్(పెద తాతయ్య) ఇంటి వద్ద ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు దాసం వెంకట ప్రసాద్, మాణిక్యాలరావు తెలిపారు. భీమవరంకు చెందిన సీనియర్ పిరమిడ్ మాస్టర్ వి గంగా శిక్షణ ఇస్తారని తెలిపారు. ధ్యానులు పాల్గొనాలని కోరారు.

# స్మార్ట్ కార్డులు పంపిణీ.

ఆగిరిపల్లి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త : ఆగిరిపల్లి, మండలం పరిధిలో శోభనాపురం లలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ కార్డుల పంపిణీ చేయడం జరిగింది. ఆగిరిపల్లి లో విక్టర్ బాబు పంపిణీ కార్యక్రమం ప్రారంభించగా, శోభనాపురంలో మండల తెలుగుదేశం అధ్యక్షుడుఎన్ . వేణు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ రాజకీయ నాయకులు ఫోటోలు లేకుండా మాట్లాడిన అందజేయడంపై ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు . స్మార్ట్ రేషన్ కార్డు ఉపయోగించుకుని ప్రభుత్వ పథకాలు పొందగలరని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ ప్రసాదు ఎన్ఎస్పీడీసీ బటరీ కమిటీ వైస్ చైర్మన్ ఉప్పు వెంకటేశ్వరరావు పిఎసిఎస్ చైర్మన్ హరిబాబు పరువు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీ ను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ బాషా



ఆగిరిపల్లి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త : మండల నీ ఈదర ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం లో జరుగుతున్న యూరియా పంపిణీ కార్యక్రమంనుజిల్లా వ్యవసాయాధికారి హబీబ్ బాషా శనివారంఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూయూరియా అమ్మకంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి సిబ్బందికి తెలియచేసారు. యూరియా అమ్మకంలో ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా రైతులందరికీ యూరియా అందేవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియచేసారు. యూరియా కొనుగోలు చేయడానికి వచ్చిన రైతులు లైన్ లో నిలబడి ఉ ఒడటం గమనించి రైతులకు కుర్చీలు ఏర్పాటు చేయవలసినదిగా సహకార సంఘ సిబ్బందిని ఆదేశించారు. తరువాత రైతులకు సహకార సంఘం వారు కుర్చీలు ఏర్పాటు చేసినారు. మిగిలిన ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాలలో కూడా యూరియా అందుబాటులో ఉంచడం జరుగుతుందని రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని తెలియచేసారు. అడవినెక్కలం ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం లో జరుగుతున్న యూరియా పంపిణీ ని మండల వ్యవసాయాధికారి భవాని పరిశీలించారు. ఈ కార్యక్రమములో జిల్లా వ్యవసాయాధికారి శ్రీ హబీబ్ బాషా , మండల వ్యవసాయ అధికారి భవాని, కొత్త ఈదర సర్పంచ్ బెక్కం రాజగోపాలరావు ఈదర ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘము చైర్మన్ కె.వి జేఆర్ఎంఎస్ ప్రకాశరావు , ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘము సీఈవో సూర్య ప్రకాశరావు , అడవినెక్కలం ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం సీఈ ఓ హైమావతి లు రైతులు పాల్గొన్నారు.

# ట్రంప్ సుంకాలను రద్దు చేయాలని సిపిఐ నిరసన



వేలేరుపాడు, సెప్టెంబర్ 6, ప్రభాత వార్త : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారతదేశంపై చేస్తున్న పెత్తనాన్ని వ్యతిరేకిస్తూ, ట్రంప్ విధించిన సుంకాలను రద్దు చేసే విధంగా భారత ప్రభుత్వం అమెరికాపై ఒత్తిడి తేవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం నాడు వామపక్షల పిలుపులో భాగంగా వేలేరుపాడులో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు ఎండి మునీర్ బాడిశ రాము నాయకులు మాట్లాడుతూ భారతీయ సరుకుల కోసం దిగుమతులపై ట్రంప్ సర్కార్ సుంకాన్ని 50 శాతానికి పెంచడాన్ని నిరసించారు. భారతీయ సరుకులపై 50 శాతం దిగుమతి సుంకాన్ని విధించడం వలన మన దేశీయ ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు.మన ఎగుమతులపై సుంకం పెంచి మరోవైపు అమెరికా నుండి వ్యవసాయ ఉత్పత్తులను పన్నులు లేకుండా దిగుమతి చేసుకోవాలని షరతులు పెడుతుందని విమర్శించారు.దేశ ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిలబడాలని డిమాండ్ చేశారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యత్తికంగా భారత్ ప్రభుత్వం నిలబడాలని నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు సన్నేపల్లి సాయిబాబు రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

వార్త
విలేకరులు కావలెను
వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఏలూరు జిల్లా...
ఏలూరు, ద్వారకాతిరుమల, కామవరపుకోట, టి.నర్సాపురం, దెందులూరు, పెదవేగి, పోలవరం,కొయ్యలగూడెం
పశ్చిమ గోదావరి జిల్లా...
ఆకివీడు, గణపవరం, నిడమర్రు, ఆచంట, పాలకొల్లు, వీరవాసరం, యలమంచిలి, పెనుగొండ
ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నెంబర్ కు సంప్రదించవలెను.
ఫోన్ : 9704502377

# వరాల వెంకన్న ను దర్శించుకున్న భక్తులు.



అత్తిలి – సెప్టెంబర్ 6( ప్రభాత వార్త ): అత్తిలి మండలం ఈడూరు గ్రామం లోని వరాల వేంకటేశ్వరస్వామిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.ఆలయ అర్చకుడు వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యంలో సుప్రభాత సేవ , తోమాల సేవ , విశేష అర్చనలు జరిపారు. భక్తులకు దేవాలయ కమిటీ సహకారం తో అన్నదానం జరిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సదుపాయం కల్పించడం తో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.అత్తిలి రైల్వే స్టేషన్ రోడ్డులో గల బాలాజీ వేంకటేశ్వరస్వామి వారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వాడపల్లి సత్యనారాయణాచార్యులు , వల్లి వెంకటేష్ , సూర్య తేజ ఆధ్వర్యంలో అర్చనలు జరిపారు.స్వామి వారిని విశేషంగా అలంకరించారు.

# గ్రహణం సందర్భంగా శాంతి పూజలు.



ఆత్తిలి – సెప్టెంబర్ 6( ప్రభాత వార్త):అత్తిలి శివారు గంటా వారి పుంతలో గల కొండలరాయుడు ఆలయం వద్ద 7వ తేదీన చంద్రగ్రహణం సందర్భంగా 8న శాంతి పూజలను నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ గొట్టిముక్కల వెంకట సత్యనారాయణ రాజు తెలిపారు. శతభిష, పూర్వాభాద్ర నక్షత్రాలు, కుంభ,మీనరాశి వారు శాంతి పూజలు చేయించుకోవాలని అన్నారు. సర్ప దోష నివారణకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# సంఘటిత

## పోరాటయోధుడు సురవరం



భీమవరం సెప్టెంబర్ 6ప్రభాతవార్త : పాలకులవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా వామపక్షాలు సంఘటిత ఉద్యామమే కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి ఇచ్చిన ఘన నివాళులని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా సమితి అధ్వర్యంలో ఛాంఫర్ అఫ్ కామర్స్ భవనంలో సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్రెడ్డి సంస్మరణ సభ సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అధ్యక్షతన శనివారం జరిగింది. సురవరం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# యూరియా కొరకు రైతు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈ నెల 9న రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు యూరియా అందచేయకపోవడంపై,ఆర్డీవో కార్యాలయం వద్ద జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జంగారెడ్డిగూడెం పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కర్పూరం నాని కోరారు. జంగారెడ్డిగూడెం పట్టణ అధ్యక్షులు కర్పూరం నాని అధ్యక్షతన కార్యగవర్గ సమావేశం జరిగింది.ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో పాటు అన్ని అనుబంధ సంఘాలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బివిఆర్ చౌదరి, ముప్పిడి శ్రీనివాసరావు, అయినాల వెంకటరమణ మూర్తి, ముప్పిడి వీరాంజనేయులు, పిపి ఎన్ చంద్రరావు, వేంపా ఐజి,బత్తిన చిన్నా, చిప్పాడు వెంకన్న, చిత్త పూరి శేఖర్,తాడేపల్లి ఉమాదేవి, షేక్ అక్బర్, అడబాల రాంబాబు, కబీర్,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా యూరియా తరలి వెళ్తే కఠిన చర్యలు - జిల్లా జాయింట్ డైరెక్టర్ హబీబ్ భాషా

చాట్రాయి, సెప్టెంబర్6, ప్రభాతవార్త : యూరియాను అక్రమంగా తెలంగాణకు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏలూరు జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ షేక్ హబీబ్ భాషా అన్నారు. శనివారం చాట్రాయి మండలం, చనుబండ శివారు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ చెక్ పోస్ట్ ను ( తెలంగాణ బోర్డర్) ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా నిల్వలను బయటకు పోకుండా కట్టడి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రైతులు యూరియాను అధికంగా వాడకుండా పంటలకు సరిపడా మోతాదులో వినియోగించాలని ఆయన కోరారు. చాట్రాయి మండలంలో 35 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని ఆయన చెప్పారు. నరసింహారావు పాలెం సహకార సంఘంలో యూరియా నిల్వలను ఆయన పరిశీలించి రైతులకు యూరియా లోటు రాకుండా చూస్తామని ఆయన చెప్పారు. రైతుల నుండి బయోమెట్రిక్ తీసుకున్న తర్వాతే యూరియా ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విద్యాసాగర్, మండల విద్యాశాఖ అధికారి శివశంకర్, సహకార సంఘ అధ్యక్షులు దుర్గారావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

## తొంభై శాతం హామీలు అమలు చేసిన కూటమి ప్రభుత్వం
### పుట్టపర్తిలో పేర్కొన్న తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ

తణుకు, ఆగస్టు 6 ( ప్రభాత వార్త) : కూటమి అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఇచ్చిన హామీల్లో 90 శాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ఈనెల 10న జరగనున్న సూపర్ సిక్స్, సూపర్ హిట్ స్త్రీ శక్తి కార్యక్రమం ఏర్పాట్లకు సంబంధించి పుట్టపర్తి నియోకజవర్గ పరిశీలకులుగా ఎమ్మెల్యే రాధాకృష్ణ పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో మహిళలకు పెద్ద పీట వేసిందని ఈ క్రమంలోనే స్త్రీశక్తి పథకాన్ని అమలు చేసిందన్నారు. అంతేకాకుండా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పథకాన్ని అమలు చేశారన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అవినీతి కుంభకోణాలకు పాల్పడిన జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి ప్యాలెస్‌లో ఉండి రూ. వేల కోట్లు ప్రజాధనం కొల్లగొట్టారని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ప్రజా సంక్షేమంతోపాటు అభివృద్ధిని ఏకకాలంలో అమలు చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు మాజీ ఎమ్మెల్సీ బచ్చుల పుల్లయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ ప్రభాకర్, శాలివాహన కార్పొరేషన్ ఛైర్మన్ ఈశ్వర్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్వయం సహాయక సంఘాల మహిళలకు మెరుగైన
### ఉపాధి చూపించాలి:కలెక్టర్ నాగరాణి



భీమవరం సెప్టెంబర్ 6ప్రభాతవార్త : స్వయం సహాయక సంఘాల మహిళలకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం భీమవరం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పెన్షన్లు, ఇన్స్టిట్యూషన్ బిల్డింగ్, బ్యాంకు లింకేజీ, ఉన్నతి, స్త్రీ నిధి, లైవ్లీ హుడ్స్, అక్షర ఆంధ్ర లెటరసీ కార్యక్రమం పై జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గుర్రపు డెక్క నుండి వర్మి కంపోస్ట్ రూపొందించడంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, డీపీఎమ్ లు కే.శ్రీనివాస్, కె.కుసుమ కుమారి, ఎం.శ్రీనివాస్ ప్రసాద్, డి.వెంకటేశ్వరరావు, బి.బాలాజీ, ఏపీఎం లు టి.మురళీకృష్ణ, ఏ.రవికుమార్, అన్ని మండలాల ఏపీఎంలు పాల్గొన్నారు.

## నిర్వాసితులు-గిరిజనుల మధ్య భూ వివాదం,
### పోలీసుల ప్రవేశంతో, శాంతించిన గిరిజనులు,



జీలుగుమిల్లి-ప్రభాతవార్త, :మండలంలో పి నారాయణపురం రెవెన్యూ పంచాయతీలో పోలవరం నిర్వాసితులు-స్థానిక గిరిజనుల మధ్య భూ వివాదం ఘర్షణకు దారితీసింది. పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో వివాదం తాత్కాలికంగా సద్దుమణిగింది. వివరాలు ప్రకారం పి నారాయణపురంలో సర్వే నెం:179, 182 లలో కొరుటూరు, టేకూరు, గాజులు గొంది నిర్వాసితులకు భూమికి భూమి ప్రభుత్వం కేటాయించింది. దీంట్లో 17 ఎకరాల్లో ఉన్నా పామాయిల్ పంటను స్థానిక గిరిజనులు తరలించడంతో ఇరు వర్గాల మధ్య వివాదం చోటుచేసుకుంది. నరికిన పామాయిల్ పంటను పోలీసుల స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాసిత నిర్వాసిత గిరిజనులు మాట్లాడుతూ 2019 నుండి ప్రభుత్వం భూమికి భూమి కేటాయించడంతో తామే సాగు చేసుకుంటున్నామని తెలిపారు. ప్రతిసారి ఇక్కడి గిరిజనులు తమకు అడ్డు తగులుతున్నారని వాపోయారు. సర్వం వదులుకొని ప్రాజెక్టు కోసం తమ భూములు త్యాగం చేస్తే ఇక్కడ తమకు కేటాయించిన భూములను గిరిజనులు సాగు చేసుకోనీయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వివాదాల్లో ఉన్న భూములను తమకు ఎందుకు కేటాయించారని ప్రభుత్వాన్ని నిలదీశారు. సంవత్సరాలు తరబడి వివాదం ఇలానే నడుస్తుందని, నిర్వాసితుల గిరిజనుల భూములకు రక్షణ కల్పించాలని అధికారులు కోరారు. ఇదిలా ఉంటే స్థానిక గిరిజనులు మాట్లాడుతూ ఈ భూమి 1/70 ప్రకారం తమకే చెందుతుందని తెలిపారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణ ఏర్పడింది. ఈ క్రమంలో జీలుగుమిల్లి సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై క్రాంతి కుమార్ ఇరు వర్గాలతో మాట్లాడి రికార్డు ఎవరికి అనుకూలంగా ఉంటే వారికే న్యాయం చేస్తామని తెలపడంతో రెండు వర్గాలు శాంతించాయి.

## వరద పరిస్థితి పరిశీలించిన నాయకర్





ప్రభాతవార్త నరసాపురం :నరసాపురం పట్టణంలోని వశిష్ట గోదావరి వరద పరిస్థితులను ఈరోజు పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ .ఈ సందర్భంగా వరద ప్రభావిత ప్రాంతాలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించి, ప్రజల సమస్యలను ఆరా తీశారు. స్థానిక అధికారులతో చర్చించి తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల ప్రాణ, ఆస్తి భద్రతకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నియోజకవర్గ జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, జనసైనికులు, వీర మహిళలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## తణుకు రోడ్‌రన్
### పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



తణుకు, ఆగస్టు 6 ( ప్రభాత వార్త) :తణుకు రోడ్ రన్%-%2025 రెండో ఎడిషన్ వాల్ పోస్టర్‌ను స్థానిక ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ శుక్రవారం విడుదల చేశారు. డిసెంబరు 7న తణుకులో నిర్వహించ తలపెట్టిన తణుకు రోడ్ రన్ %-% 2025 (రెండో ఎడిషన్) పోస్టర్ విడుదల చేసిన ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ రన్నర్లు, ఫిట్‌నెస్ ఔత్సాహికులు, యువతను ఒకచోట చేర్చి ఆరోగ్యం, ఫిట్‌నెస్, మాదకద్రవ్య రహిత జీవనం గురించి అవగాహన పెంచుతుందని తెలిపారు. రోడ్ రన్ నిర్వాహకులు తమ నుంచి ఏ సహకారం కావాలన్నా అందిస్తామని ఆరిమిల్లి రాధాకృష్ణ హామీ ఇచ్చారు. ఈవెంట్ ఆర్గనైజర్ దువ్వూరి విశ్వ తేజ మాట్లాడుతూ ఈ ఏడాది 'యూత్ ఎగైనెస్ట్ డ్రగ్స్ %-% రన్ ఫర్ లైఫ్, రన్ ఫర్ ఫ్యూచర్' అనే శక్తివంతమైన సామాజిక సందేశంతో ఈ కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహక కమిటీలో సభ్యులైన మాజీ సైనికులు తణుకు ఎమ్మెల్యేను శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తణుకు కూటమి నాయకుల పాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాలు





వేలేరుపాడు, సెప్టెంబర్ 6, ప్రభాత వార్త : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రేపాక గొమ్ము గ్రామంలో తెల్లం బాయమ్మ ఇల్లు దగ్ధం కావడంతో మండల తెలుగుదేశం నాయకులు తెల్లం బాయమ్మను పరామర్శించి ఆమెకు నిత్యావసర వస్తువులు బియ్యం కూరగాయలు కందిపప్పు తో పాటు నగదు కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్ ఉపాధ్యక్షులు కురుమేళ్ళ సుధాకర్‌హా కట్టం రాంబాబు పసుపులేటి లక్ష్మయ్య, కోటిపల్లి ముత్యాలరావు, కరటూరి రాధాకృష్ణ, జర్తి వుల్లరావు, గోవు పెంటరావు,దాసరి వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు వారి ఆర్థిక సాయం :: ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోయిన తెల్లం బాయమ్మ గారికి ఏలూరు జిల్లా వేలూరుపాడు పోలీస్ వారి తరఫునుండి నిత్యవసర సరుకులు సహాయం చేయడం జరిగింది.

**జనసేన నాయకుల ఆర్థిక సాయం ::** ఇల్లు కాలిపోయిన సమాచారం తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు బాధితురాలి కుటుంబానికి 5 వేల రూపాయల నగదు,25 కేజీల బియ్యం,వంట సామాగ్రి అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు బాధితురాలిని చరవాణిలో పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పోడియం తులసి, రాయల రవి,దేవిరెడ్డి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం సందర్భంగా ఆలయాలు మూసివేత.

ఆగిరిపల్లి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామి వార్ల దేవస్థానము. శ్రీ శ్రీ దుగ్గిరాల బాల రావమ్మ వారి దేవస్థానం, కొండ మల్లేశ్వర స్వామి, అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి, కనకదుర్గ ఆలయాలుభాద్రపద శుక్ల పూర్ణిమ ఆదివారం సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగాస్వామివారి నిత్య సేవల అనంతరం మధ్యాన్నం 1 గం కు ద్వార బంధనము చేయబడును . సోమవారం ఉ.9.30 లకు భక్తులకు దర్శనము చేయించడం జరుగుతుందని కార్యనిర్వాహణాధికారి సిహెచ్ సాయి తెలియజేశారు.

## ముసునూరు ఏపీ ఆర్ గురుకుల
### పాఠశాల ప్రిన్సిపాల్ గా లక్ష్మీ కుమారి కి పూర్తి బాధ్యతలు

ముసునూరు, సెప్టెంబరు06 ప్రభాతవార్త: ముసునూరు గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ గా కాకర్ల లక్ష్మీ కుమారికి పూర్తిస్థాయి ప్రధానాచార్యులుగా ఏ.పీ. విద్యాశాఖ నుంచి శుక్రవారం ఉత్తర్వులు అందాయి. గత ఏప్రిల్ నుంచి ఇన్చార్జి ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్నారు. అయితే ఉపాధ్యాయ దినోత్సవం రోజు నుంచి పూర్తిస్థాయి ప్రిన్సిపల్ గా ఆమెకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఆమె ఇదే పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహించి ఈ ప్రాంత తల్లిదండ్రులచే ప్రశంసలు పొందారు. ఆమె శిష్యులు ఎంతోమంది ఎం.బీ.బీ.ఎస్ పూర్తి చేసి వైద్య రంగంలో సేవలు అందజేస్తున్నారు. ఈ పాఠశాలలో అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు అనుభవం ఉందని తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రభాతవార్తతో మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థినిలకు ఈ పాఠశాలలో విద్యా బోధన జరుగుతుందని ఆమె వివరించారు. ప్రతి ఏడాది ఈ పాఠశాలలో 10 మంది కి పైగా ట్రిబుల్ ఐటీ సీట్లు వస్తున్నాయని ఈ ఏడాది 7 మంది ట్రిబుల్ ఐటీ లో ప్రవేశం పొందారన్నారు. ఈ పాఠశాలలో ప్రవేశం పొందే విద్యార్థులందరూ 4 వ తరగతిలో ప్రవేశ పరీక్ష రాసి మెరిట్ పై వచ్చిన వారేనని, వారిని మరింతగా ప్రతిభావంతులను చేసి రేపటి భవిష్యత్తులో ఉత్తమ ఇంజనీర్లు, వైద్యులు, బ్యాంకు, రైల్వే, పలు రకాల వృత్తులలో రాణించేందుకు ఇక్కడే పునాది పడుతుందన్నారు. ఇప్పటికే ఈ పాఠశాలలో చదువుకున్న అనేక మంది విద్యార్థులు ఐ.ఐ.టి, బ్యాంకింగ్, రంగంలో కూడా దేశ ,విదేశాలలో పలు వృత్తులలో కొనసాగుతున్నారని పేర్కొన్నారు . నేడు ప్రైవేట్ పాఠశాలలో రూ .లక్షలాది రూపాయలు ఫీజులు ఉన్నాయని, పేద, మధ్యతరగతి ప్రజలు అటువంటి పాఠశాలల్లో చదవటం వీలు పడదని, గురుకుల పాఠశాలలో కార్పొరేట్ కంటే మెరుగైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఈ పాఠశాల కేవలం బాలికల పాఠశాల మాత్రమే కావడం వలన, వారికి భద్రత కూడా కల్పించడం జరుగుతుందన్నారు. విద్యా బోధన



పదో తరగతి వరకు పూర్తి ఇంగ్లీష్ మాధ్యమంలో బోధించడం జరుగుతుందన్నారు. పాఠశాలలో అధునాతనమైన ల్యాబ్లు, విద్యార్థులకు ఉత్తమ క్రీడలు నేర్పించడం జరుగుతుందన్నారు. ప్రతి ఏడాది జాతీయ, రాష్ట్రస్థాయిలో క్రీడా పోటీలలో సుమారు ఐదు మందికి పైగా అవార్డులు, పతకాలు వస్తున్నాయి.

## మండలంలో అన్ని గ్రామాలలో స్మార్ట్ కార్డులు పంపిణీ

చాట్రాయి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త : చాట్రాయి మండలంలో అన్ని గ్రామాలలో స్మార్ట్ కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని బూరుగు గూడెం గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఇజ్జిగాని వెంకటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి తెల్లూరి శేఖర్, కాలసాని సూర్యనారాయణ మాస్టారు ల ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం వద్ద స్మార్ట్ కార్డులు పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్మార్ట్ కార్డులు వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఆయన చెప్పారు. బార్ కోడ్ విధానంతో కార్డులను రూపొందించారని ఇది కూటమి ప్రభుత్వం పారదర్శక పాలనకు నిదర్శనం అని చెప్పారు. మండలంలోని చనుబండ గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నక్కా రాము, మాజీ ఎంపీపీ కందుల కృష్ణ తదితరులు ఆధ్వర్యంలో కార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జనార్ధన వరం గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదాసు చిన్న పుల్లయ్య, మాజీ సర్పంచ్ పలగాని దుర్గారావుల ఆధ్వర్యంలో కార్డులు పంపిణీ చేశారు. ఆరుగొలను పేట గ్రామంలో ఇజ్జిగాని వెంకటేశ్వరరావు, పానుగల్ల కోటేశ్వరరావు, ఇజ్జిగాని చెన్నారావు, రాము తదితరులు ఆధ్వర్యంలో కార్డులు పంపిణీ చేశారు. కృష్ణారావు పాలెం గ్రామంలో సర్పంచ్ చిటటబోయిన పుల్లారావు, ఎంపీటీసీ చింతకుంట్ల వెంకటేశ్వరరావు మరియు కూటమి నాయకుల ఆధ్వర్యంలో స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. పోలవరంలో మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మరిడి చిట్టిబాబు, యర్రా హేమంత్ కుమార్, బిజెపి నాయకులు తదితరుల ఆధ్వర్యంలో కార్డులు పంపిణీ జరిగింది. చిత్తపూరు గ్రామంలో తుమ్మగూడెం సహకార సంఘం అధ్యక్షులు దామెర చిట్టిబాబు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి రామదాసు, జనసేన నాయకులు వలసపల్లి రామకృష్ణ, శివ సత్యనారాయణ తదితరులు ఆధ్వర్యంలో కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.



## కష్టానికి తగిన ఫలితం వస్తుంది ఎమ్మెల్యే రోషన్ కుమార్



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: కష్టానికి తగిన ఫలితం వస్తుంది కొన్నిసార్లు ఆలస్యం కావచ్చు కానీ రావడం మాత్రం పక్కా. నిస్వార్థంగా పార్టీలో పని చెయ్యండి పదవి దానంతట అదే వస్తుందని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రానింగ్ అండ్ బ్యూటీ ఫికిషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పల్లి శ్రీను శనివారం చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ పల్లి శ్రీను ని అభినందించారు. ఈ సందర్భంగా పల్లి శ్రీను మాట్లాడుతూ తనను నమ్మి నాకు ఇంతటి మంచి పదవిని ఇచ్చిన సీఎం చంద్రబాబు నాయుడును,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, ఎమ్మెల్యే రోషన్ కుమార్ కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీ మిథున్ రెడ్డిని కలసిన జెట్టి గురునాధరావు



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: ఎంపీ మిథున్ రెడ్డి మధ్యంతర బెయిల్ మీద జైలు నుండి బయటకు వచ్చిన తర్వాత శనివారం మర్యాదపూర్వకంగా మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకులు జట్టి గురునాధరావు,జంగారెడ్డిగూడెం పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్పూరం గుప్తా కలసి స్వాగతం పలికారు.

## చనుబండలో దోమల నివారణ చర్యలు

చాట్రాయి,సెప్టెంబర్ 6, ప్రభాతవార్త : మండల కేంద్రమైన చాట్రాయి గ్రామంలో దోమలు నివారణ చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా గ్రామంలో దోమలను నివారించేందుకు యంత్రాల ద్వారా గ్రామంలో పొగను వదిలారు. గ్రామం చుట్టుపక్కల తిరుగుతూ పొగను విడుదల చేశారు. గ్రామ సర్పంచ్ దామెర ఉష,ఇ. ఓ. ఆర్ డి నాగరాజు,సూపర్వైజర్ జయబాబు, దార్ల సురేష్ ల ఆధ్వర్యంలో దోమల నివారణ చర్యలు చేపట్టారు.



## బావిలో పడి యువకుడు మృత్యువాత

ముసునూరు, సెప్టెంబరు06 ప్రభాతవార్త: బావిలో పడి ఒక యువకుడు మృతి చెందిన విషాద సంఘటన జరిగింది. గ్రామస్తులు చెప్పిన వివరాలు మేరకు ముసునూరు మండలం అన్నపనేని వారి గూడెం లో శుక్రవారం సాయంత్రం ఉమ్మడి నాగ కిషోర్ (31) అనే యువకుడు గ్రామానికి సమీపంలో ఉన్న బావిలో ప్రమాదవశాత్తు పడిపోయి మృతి చెందినట్లు పేర్కొన్నారు. నాగ కిషోర్ కు భార్యా ,11 నెలల బాబు ఉన్నారు. జరిగిన సంఘటనపై ముసునూరు ఎస్.ఐ చిరంజీవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శనివారం ఉదయం మృత దేహాన్ని బావిలో నుంచి తీయించి నూజివీడు ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతిని బంధువులు కన్నీరు, మున్నీరు గా విలపిస్తున్నారు. ప్రభుత్వం ఆ కుటుంబానికి న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

## శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారికి పంచామృతం

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: గుర్వాయిగూడెం గ్రామంలో శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి ఆలయంలో ప్రతి శనివారం నిర్వహించు అభిషేక సేవలో భాగంగా శనివారం ఆలయ ముఖమండపంపై స్వామివారి ఉత్సవమూర్తికి అర్చక స్వాములు శాస్త్రోక్తంగా పంచామృత అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి, స్వామివారిని దర్శించుకున్నారు. మద్యాహ్నం వరకు దేవస్థానమున కు వివిధ సేవల,విరాళాల ద్వారా రూ.1,00,01లు సమకూరింది. స్వామివారి నిత్యాన్నదాన సత్రంలో భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. సంపూర్ణ చంద్ర గ్రహణం కారణంగా 7వ తేదీ ఆదివారం మద్యాహ్నం 12గం.లకు ఆలయం మూసివేసి,శుద్ధి అనంతరం సోమవారం ఉదయం గం.9 ల నుండి సర్వదర్శనం ప్రారంభమగునన్నారు. ప్రతి ఆదివారం ఉదయం గం.9లకు హనుమద్ హెూమం నిర్వహిస్తున్నట్లు,హెూమంలో పాల్గొన్న దంపతులకు విఐపి దర్శనం,అనంతరం వేదాశీర్వచనం కల్పిస్తున్నట్లుకార్యనిర్వహణ అధికారిణి ఆర్ వి చందన తెలిపారు.



## వామపక్ష పార్టీలు ధర్నా

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: దేశ సార్వ భామత్వాన్ని కాపాడ్డానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిలబడాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. వామపక్ష పార్టీలు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేయాలని ఇచ్చిన పిలుపు మేరకు శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కె.వి రమణ,వామపక్ష పార్టీల నాయకులు జేవి రమణ రాజు,జొన్నకూటి వెంకటేశ్వరరావు, సాలి రాజశేఖర్,సరియం రామ్మోహన్,షేక్ బాజీ,సుంకర రాధాకృష్ణ,కామన సత్య నారాయణ,కలపాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు. అనంతరం తహసిల్దార్ స్లీవా జోజి కి వినతి పత్రం సమర్పించారు.

**ఆర్కిటెక్చర్... ఒకప్పుడు అమ్మాయిలు ఉండే రంగాల్లో ఒకటి. అలాంటిదానిలో అడుగుపెట్టారు అయ్యర్ విజయలక్ష్మి కాశీనాథ్. ప్రొఫెసర్‌గా మారి నిపుణులను తయారుచేస్తున్నారు. ఆ సేవలకు గుర్తింపుగా తాజాగా జాతీయ అవార్డును అందుకున్నారు.**



అప్పటికి ఇంజనీరింగ్‌లో అమ్మాయిలూ కనిపిస్తున్నారు. కానీ అయ్యర్ విజయలక్ష్మి చూపు ఆర్కిటెక్చర్ మీద పడింది. దానిలో రాణించాలని కలలుకన్నారు. కుటుంబమూ సరేనంది. కానీ ఆమె పదహారేళ్ల వయసులో నాన్న కాశీనాథ్ చనిపోయారు. వీళ్లది చెన్నై. ముగ్గురిలో ఈవిడే చిన్న. కుటుంబ భారమంతా తల్లి లలిత మీద పడింది. కానీ ఆమె పిల్లలను బాగా

## సేవలకు గుర్తింపుగా జాతీయ అవార్డు

చదివించాలనుకున్నారు. తల్లి ప్రోత్సాహంతో కల కెరియర్‌పై దృష్టిపెట్టారు విజయలక్ష్మి. అన్నా యూనివర్సిటీలో ఆర్కిటెక్చర్లో బ్యాచిలర్స్, మాస్టర్స్, పీహెచ్‌డీ పూర్తిచేశారు. తరవాత ఇటలీలో పాలిటెక్నికో డిమిలానోలో రిసెర్చ్ పూర్తిచేసి, అధ్యాపకురాలిగా మారారు. పర్యావరణానికీ, మానవాళి ఆరోగ్యానికీ మేలు చేసే సస్టెయినబుల్ నిర్మాణాలకి ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ పెరుగుతోంది. కొన్ని దశాబ్దాలుగా దాన్ని ప్రోత్సహిస్తున్నారు విజయలక్ష్మి. ఆమె సస్టెయినబుల్ ఆర్కిటెక్ట్. విద్యార్థులకు ఆ నైపుణ్యాలను బోధిస్తూనే కెరియర్‌లోనూ ఎదిగారు. ప్రస్తుతం విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ కళాశాలలో ప్రొఫెసర్‌గా చేస్తున్నారు. 28ఏళ్లలో అధ్యాపకులుగా వేలమంది విద్యార్థుల్ని తీర్చిదిద్దారు. ఆమె రాసిన 150 పరిశోధనపత్రాలు ప్రతిష్ఠాత్మక జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ ప్రచురితమయ్యాయి. 5 పుస్తకాలనీ రచించారు. ఐఐఎస్సీ, ఐఐటీల నిర్వహిస్తున్న నేషనల్ ప్రోగ్రామ్ టెక్నాలజీ ఆన్ ఎన్హాన్స్‌డ్ లెర్నింగ్ (ఎన్‌పీటీఈఎల్) స్వయం ప్లాట్‌ఫాంలో నాలుగు సర్టిఫికెట్లను బోధిస్తున్నారు. 53 ఏళ్ల వయసులోనూ ప్రయోగాలకు ముందుంటారు. విద్యార్థులను పరిశోధన దిశగా ప్రోత్సహిస్తున్నారు. తన కృషికి గుర్తింపుగా ఎన్నో పురస్కారాలను అందుకున్నారు. 2022లో కేంద్రమంత్రి జితేంద్రకుమార్ చేతుల మీదుగా 'సోలార్ డెకథాన్' అవార్డు అందుకున్నారు. తాజాగా మరో జాతీయ అవార్డు వరించింది. ఉన్నతవిద్య కేటగిరిలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా నిలిచారీమె. ఆర్కిటెక్చర్ రంగంలో ఇంకా పరిశోధనలు చేయాలి. మరింత మంది విద్యార్థులను మ నైపుణ్యవంతు లుగా తీర్చిదిద్ది నా లక్ష్యాలు. మా అమ్మ. నా విద్యార్థులు, నేను సేవందిస్తున్న యాజమాన్యం... వీళ్లందరి ప్రోత్సాహాన్ని మర్చిపోలేను. ఈ అవార్డు నా బాధ్యతను మరింత పెంచింది అంటారు విజయలక్ష్మి. □

## ప్రకృతి శాస్త్రవేత్త గా..



అందాల సీతాకోక చిలుక.. ఒళ్లు గగుర్పొడిచే గొంగళి పురుగు నుంచి వస్తుందని నేడు ప్రీ స్కూల్ చిన్నారులూ ఎప్పగలరు. కానీ 1670ల వరకూ ఈ రెండిటినీ వేర్వేరు జీవులుగానే శాస్త్రవేత్తలూ భావించారు. ఈ విషయాన్ని తొలిగా గుర్తించింది. జర్మనీకి చెందిన **మరియా సిబిల్లా మెరియన్** ఈమెకి చిన్నప్పటి నుంచీ కీటకాలంటే చాలా ఇష్టం. పదమూడేళ్ల వయసు నుంచీ వాటిని సేకరించడం, అధ్యయనం చేయడం, బొమ్మలు గీయడం చేసేది. ఆ క్రమంలోనే గొంగళిపురుగు తన పరిశోధనలను రెండు సంపుటాలుగా తీసుకొచ్చింది ప్రకృతి శాస్త్రవేత్త అవి కీటక శాస్త్ర పురోగతికి ఎంతో తోడ్పడ్డాయి. □

## బుల్లిరైతులుగా, ప్రకృతి రక్షకులుగా..

**ఈ తరానికి తిండి విలువ తెలియట్లేదు... ఆహారాన్ని చెత్తబుట్ట పాలు చేసే పిల్లల్ని చూసి ఈ మాట చాలాసార్లే అనుకుంటాం కదూ! అదేంత కష్టపడితే వస్తోందో పాపం వాళ్లకు మాత్రం ఏం తెలుసు? 'అమ్మ షాపు నుంచి సరకులు కొనుక్కొచ్చి ఇంట్లో వండుతుంది' అని అనుకుంటారు. అయితే ఆ కష్టమేదో రుచి చూపిస్తే చిన్నారులకు ఆహారం విలువ తెలుస్తుంది కదా అనుకున్నారు ప్రగతి చస్వాల్, ఆమె ప్రయత్నంతో వేలమంది చిన్నారి రైతులు సిద్ధమవు తున్నారు.**

అడ్వర్టైజ్మెంట్ రంగంలో దశాబ్దానికిపైగా అనుభవం. ప్రగతి. మంచి జీతం, గుర్తింపు. కానీ ఏదో లోటు, దానికి తోడు ఏదో తుది గడువులతో పోటీపడి అలసిపోయా అనిపించిందామెకు తిరిగి పుంజు కోవాలంటే కొంత విరామం కావాలనిపించి... ఉద్యోగానికి సెలవుపెట్టారు. ఈమెది ఢిల్లీ, సెలవుల్లో కొడుకుతో గడుపుతున్నప్పుడు... బాబు కూరగాయల్ని పక్కనపెట్టడం, వేస్ట్ అంటూ చెత్తబుట్టలో పడేయడం గమనించారు. స్నేహితులను



కలిసినప్పుడు వాళ్ల పిల్లలూ ఇలాగే ఉండడం చూసి బాధేసిందామెకు రైతులు ఎంతో కష్టపడితే ఈ భోజనం మన పళ్లెంలోకి వస్తోంది. దాన్ని వృథా చేయడమంటే ఆ కష్టానికి విలువనివ్వనట్లే అనిపించింది. ఆహార విలువ తెలిసేలా ఏదైనా చేయాలనుకున్నానంటారు ప్రగతి. ఇంటి ఆవరణలోనే మొక్కల పెంపకం మొదలు పెట్టారామె. సేంద్రియ వ్యవసాయం, పర్మాకల్చర్‌ల్లో మెలకువలు తెలుసుకుంటూ 35 రకాల కూరగాయలు, పండ్లు పెంచారు. కొడుకునీ భాగస్వామ్యం చేశారు. దీని గురించి లోతుగా తగ్గకుండా ఇగ్నో నుంచి వ్యవసాయ కోర్సులూ చేశారు. ఈ విధమైన కొడుకులో వచ్చిన మార్పును గమనించారామె. 2017లో 'సో గుడ్ ఫౌండేషన్' కోసం ఇతర పిల్లలనూ ఎంపిక చేసింది. దీని ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్ల విద్యార్థులకు సాగు పాఠాలు చెప్పడమే కాదు, పిల్లలతో వ్యవసాయం చేయడమూ మొదలు పెట్టారు. ప్లాస్టిక్‌కి దూరంగా ఉంచుతూ రీయూజింగ్, రీసైక్లింగ్‌నీ నేర్పిస్తున్నారు. ఉచితంగా చేస్తూండటంతో పాఠశాలలూ ప్రగతికి అవకాశమిచ్చాయి. చేయడం ద్వారా ఎక్కువ నేర్చుకుంటారని భావిస్తున్నాను. దీనికోసం మూడు కరిక్యులమ్‌నీ రూపొందించారు. కొన్ని వానపాములు, కొన్నిరకాల పురుగులు పంటలకు ఎలా సాయపడతాయి, కొన్ని కాలాల్లోనే ఎందుకు పండుతాయి? వంటివీ నేర్పుతాం. ప్రతి విద్యార్థికీ కొన్ని మొక్కలను అప్పగిస్తా. దాంతో బాధ్యత తెలుస్తుంది. పిల్లలతో క్యాంపెయిన్లు,



వర్క్షాపులూ ఉన్నారు. దీనితో వీళ్లూ ఇతరులకు నేర్పగలుగుతారు. సస్టెయినబిలిటీ ఒక జీవన విధానం. అది పాఠాలుగా నేర్చుకుంటే సరిపోదు. మట్టి నీళ్లు, చుట్టూ ఉండే జీవజాతులతో అనుబంధం ఏర్పరచుకోగలిగితేనే దానిపై ప్రేమ పెంచు కోగలుగుతారు. దీనికి బాల్యం సరైన ఎంపిక పిల్లలుగా ప్రయత్నిస్తేనే పెద్దయ్యక ప్రకృతికి రక్షకులుగా మారతారు అంటూ ప్రగతి మూడో తరగతి నుంచి విద్యార్థులను ఎంచుకుంటారు. పండిన పంటను వాళ్లతోనే అమ్మిస్తారు. ఇప్పటి వరకు 7వేల మంది విద్యార్థులను విద్యార్థులుగా తీర్చిదిద్దారు. వాళ్లతో ఆహారవృథానీ ఆపగలిగారు. చిన్నారులను బుల్లి రైతులుగా, ప్రకృతి రక్షకులుగా తీర్చిదిద్దుతున్న ఈమె ప్రయత్నాన్ని అభినందించాల్సిందే కదూ! □

## హాబీ ఉంటే అంతా హ్యాపీ !

**పెయింటింగ్, అల్లికలు, సంగీతం.. ఇలా ఏదో ఒక హాబీ ఉంటే ఆరోగ్యానికి లాభం అంటున్నాయి పరిశోధనలు. సాధారణంగా మహిళల జీవితకాలం పురుషులకంటే ఎక్కువ. వయసు పెరిగేకొద్దీ శరీరంలో మార్పులు వస్తాయి.** దాంతో అనారోగ్య సమస్యలు వస్తాయి. వీటికి చెక్ పెట్టడానికి హాబీలు మేలు చేస్తాయి.



♦ హాబీలు డెమెన్షియా నుంచి దూరంగా ఉంచి మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ముఖ్యంగా న్యూరోప్లాస్టిసిటీని పెంచుతాయి. అంటే, నాడీవ్యవస్థ మార్పులకు లోనయ్యేలా, కొత్త అంశాలకు అలవాటుపడేలా, కొత్త వ్యవస్థలను రూపొందించుకునేలా సాయపడతాయి. ఈ వ్యవస్థలు హాబీతోపాటు ఇతర నైపుణ్యాలూ పెరిగేందుకు సాయపడుతాయి సంగీతం నేర్చుకునేవాళ్లు గణితంలోనూ రాణించడం లాంటి వాటి వెనక కారణం ఇదే కావొచ్చుట. తరచూ ఇష్టమైన పనులు చేయడం వల్ల మెదడులో జీవరసాయన మార్పులు వచ్చి ఉత్తేజితమవుతుంది. మెదడును ఉపయోగించుకో లేదా పోగొట్టుకో అనే పరిస్థితి ఉంటుంది. కాబట్టి మనం ఎన్ని రకాల పనులు చేస్తే అంతగా మన మెదడు చురుకుగా మారుతుందన్నమాట.

♦ హాబీని ఆస్వాదిస్తూ సమయం గడపడంవల్ల ఆనందాన్ని కలిగించే రసాయానలైన ఎండార్ఫిన్లు విడుదలవుతాయి. ఇవి బిపినీ, అంతర్గత వాపు (ఇన్‌ఫ్లేమషన్)నీ తగ్గిస్తాయి. నిద్ర పట్టేలా చేస్తూ, వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయి. తద్వారా గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. దీర్ఘకాల వ్యాధులతో బాధపడేవారు హాబీని కొనసాగించడంవల్ల క్రమంగా తగ్గుముఖం పడతాయనేది ఓ పరిశోధన.

♦. హాబీని కొనసాగిస్తే ఎనిమిది శాతం సంతోషం పెరుగుతుందనీ.. ఒత్తిడి, ఆందోళన 10 శాతం తగ్గుతాయనీ ఓ అధ్యయనం. పాడటం, వాద్య పరికరాలు వాయించడం, ఇతర రకాల కళలు ప్రదర్శించడం ద్వారా నలుగురిలో కలుస్తాం. ఫలితంగా ఆత్మ గౌరవమూ పెరుగు తుంది. కాబట్టి సమయం లేదనో మరో కారణం తోనో హాబీని పక్కన పెట్టేయొద్దు. □

**చెలి చిట్కా**

**ఫ్రిజ్‌లో ఐసుగడ్డలుగా పేరుకోకుండా చూసుకోవాలి. ఎక్కువ మందంగా ఐస్ పేరుకున్నట్లయితే వెంటనే ఫ్రిజ్‌ఆఫ్ చేసి డీఫ్రాస్టింగ్ చేయాలి.** □

## చేప రుచులు

**ఏడాదికోసారి మాత్రమే దొరికే వీటితో పులుసు పెట్టుకు తింటే అద్భుతః అనకుండా ఉండలేరు. అందేకేనేమో.. పుస్తెలు అమ్ముకునైనా పులసల పులుసు తినాలినసందేనంటారు గోదారోళ్లు. దీంతోపాటురకరకాల చేపల వేపుళ్లూ లాగించేద్దామా..**

### పులస పులుసు..

**కావలసినవి :** పులస ముక్కలు-కెజి, ఉల్లి పాయలు- మూడు, పచ్చిమిర్చి- పది, బెండ కాయలు ఆరు, చింతపండు- యాభై గ్రాములు, అల్లంవెల్లులి పేస్టు-రెండు టేబుల్‌సూన్లు (అప్పటికప్పుడు పేస్టు చేసుకోవాలి), కారం-నాలుగు టేబుల్‌స్పూన్లు, గరంమసాలా, ధనియాలు, జీలకర్ర పొడి-టీస్పూన్ చొప్పున, కొత్తిమీర తరుగు - గుప్పెడు, పసుపు, టీస్పూన్, ఉప్పు-తగినంత, నూనె-రిపడా (కాస్త ఎక్కువే పడుతుంది)



**తయారీ :** చేపలను గట్టి ఉప్పు, పసుపుతో శుభ్రం చేసి ముక్కలుగా కోయాలి. ఆ తర్వాత వీటిని కడగకూడదు. ఉల్లిపాయలను మిక్సీలో వేసి పేస్టు చేయాలి. చింతపండును ముందే నానబెట్టి పులుసు తీసుకోవాలి. పచ్చిమర్చిని నిలువుగా, బెండకాయలను రెండు ముక్కలుగా కోసుకోవాలి. వెడల్పాటి పాత్రలో నూనె పోసి వేడెక్కాక ఉల్లపాయ ముద్ద వేసి.. గోధుమరంగులోకి వచ్చాక అల్లంవెల్లుల్లి పేస్టు కలిపి వేయించాలి. ఇప్పుడు పచ్చిమర్చి, చేప ముక్కలు వేసి జాగ్రత్తగా కలపాలి. రెండు నిమిషాలు మగ్గనిచ్చి, చింతపండు రసం పోయాలి. తర్వాత అరలీటరు నీళ్లు పోసుకుని మూతపెట్టి, తక్కువ మంట మీద మరిగించాలి. మధ్యలో ఒకసారి పాత్ర రెండువైపులా బట్టతో పట్టుకుని కదపాలి. గరిట పెడితే ముక్కలు విరిగిపోతాయి. తర్వాత బెండకాయ ముక్కలు కొత్తమీర తురుము వేసి మూతపెట్టి మరగనివ్వాలి. మధ్యలోకదుపుతుండాలి. ఉప్పు, కారం సరిచూసుకునేఇ అవసరమైతే వేసి పులుసు దగ్గరపడిన తర్వాత దించేయాలి. ఈ పులుసును మట్టిపాత్రలో వండితే చాలా రుచిగా ఉంటుంది. తక్కువ మంట మీద ఎక్కువ సేపు మరిగించాలి.

### ఇగురు

**కావలసినవి :** చేప ముక్కలు-ఆరు, పసుపు-అర టీస్పూన్, ఉప్పు-తగినంత, ధనియాలు, జీలకర్ర-టీ స్పూన్ చొప్పున, అల్లం తురుము-రెండు టీస్పూన్లు, కారం - టీస్పూన్, ఎండుమిర్చి-నాలుగు, బిర్యానీ ఆకులు- రెండు, నల్ల జీలకర్ర-పావు టీస్పూన్, తరిగిన ఉల్లిపాయ- ఒకటి, పచ్చిమిర్చి- మూడు, ఆవనూనె- వేయించడానికి సరిపడా.



**తయారీ :** కాస్త పసుపు, ఉప్పువేసి చేప ముక్కలను శుభ్రంగా కడిగి పక్కన పెట్టుకోవాలి. పెనం మీద నూనె పోసి వేడిచేసి, ముక్కలను గోధుమ రంగులోకి వచ్చేంత వరకూ వేయించాలి. వీటిని ప్లేటులోకి తీసుకుని స్టౌ ఆఫ్ చేయాలి. ఇప్పుడు ధనియాలు, అల్లం తురుము, కొంచెం పసుపు, కారం, ఉప్పు చిన్న గిన్నెలోకి తీసుకుని నీళ్లు పోసి కలపాలి. కడాయిలో నూనె పోసి వేడిచేసి నల్లజీలకర్ర, ఎండు మిర్చి వేయించాలి. ఇవి కొంచెం వేగాక బిర్యానీ ఆకులు, ఉల్లిపాయ ముక్కలు వేసి తక్కువ మంట మీద ఉడికించాలి. తర్వాత ముందుగా కలిపి పెట్టుకున్న మిశ్రమాన్ని వేసి కాస్త వేయించాలి. ఇప్పుడు చేప ముక్కలు జతచేసి కప్పు నీళ్లు పోసి.. ఆపైన చీల్చిన పచ్చిమిర్చిని వేయాలి. ముక్కలు మునిగేలా చేసి.. పావుగంటపాటు ఉడికించి వేడివేడిగా వడ్డించాలి. మధ్యస్థంగా ఉండే చేపలను చిన్న ముక్కలుగా కొయ్యకుండానూ ఇదే పద్ధతిలో కూర వండుకోవచ్చు.

### కొత్తిమీరతో...

**కావలసినవి :** చేపముక్కలు-ఆరు, పసుపు-టీస్పూన్, ఉల్లిపాయ-ఒకటి, ఉప్పు-తగినంత, పచ్చిమిర్చి-నాలుగు, కొత్తిమీర-కట్ట, అల్లం ముక్క-ఒకటి, వెల్లుల్లి రెబ్బలు-మూడు, వేయించిన నువ్వులు, గోధుమపిండి-రెండు టేబుల్ స్పూన్ల చొప్పున, ఆవనూనె-వేయించడానికి సరిపడా.



**తయారీ :** చేప ముక్కలను రెండు, మూడు సార్లు కడిగి శుభ్రంచేసుకోవాలి. బియ్యం కడుగుతో శుభ్రం చేస్తే నీచు వాసన రాకుండ ఉంటాయి. ఉల్లిపాయ, పచ్చిమర్చి, కొత్తిమీర, అల్లం వెల్లుల్లి మిక్సీలో వేసి మెత్తగా పేస్టు చేసుకోవాలి. అవసరమైతే కొన్ని నీళ్లు పోసుకోవాలిగానీ ఎక్కువైతే మిశ్రమం మరీ పలచగా అవుతుంది. దీన్ని చేప ముక్కలకు పట్టించి పావుగంటపాటు ఫ్రిజ్‌లో పెట్టాలి. వేయించిన నువ్వులు, గోధుమపిండి గిన్నెలో వేసికలపాలి. కడాయిలోనూనె పోసి బాగా వేడిచేయాలి. ఇప్పుడు వేడి నూనెను చేప ముక్కల మీద పోసి.. ఆపైన నువ్వులు, గోధుమ పిండి మిశ్రమాన్ని చల్లాలి. రెండో వైపు కూడా ఇలాగే చేయాలి. తర్వాత పెనం మీద నూనె పోసి వేడిచేసి రెండు చేప ముక్కలను ఒకపక్క వేపాలి. తర్వాత మెల్లగా రెండో వైపు తిప్పి బంగారు రంగులోకి వచ్చేవరకూ వేయించాలి. వీటిపైన ముందే వేడి నూనో పోస్తాం కాబట్టి మళ్లీ కడాయిలో వేయించాల్సిన లఅవసరం లేదు. పెనం మీద కాల్చుకుంటే సరిపోతుంది. పలచగా, చక్రాల్లో కోసిన ఉల్లిపాయ ముక్కలతో నంజుకుని తింటే చాలా బాగుంటుంది. ఇష్టమైతే ఈ ముక్కల మీద కాస్త నిమ్మరసం కూడా పిండుకోవచ్చు.

### కరకరాడేలా ..

**కావలసినవి :** చేపముక్కలు-నాలుగు, మైదా-పావు కప్పు, పసుపు-టీ స్పూన్, నిమ్మరసం-టేబుల్ స్పూన్, ఉల్లిపాయ-ఒకటి, ఉప్పు-తగినంత, చిన్న అల్లంముక్క-ఒకటి, వెల్లుల్లి రెబ్బలు-రెండు, పచ్చిమిర్చి-మూడు, కొత్తిమీర తరుగు-గుప్పెడు, గుడ్లు-నాలుగు, మిరియాల పొడి-పావు టీస్పూన్, బ్రెడ్ పొడి-రెండు కప్పులు, ఆవనూనె-వేయించడానికి సరిపడా.



**తయారీ :** చేపముక్కలను శుభ్రంగా కడిగివ టిషూనయచ పేపర్‌తో నీళ్లు లేకుండా తుడవాలి. నిమ్మరసం, పసుపు, ఉప్పు పట్టించి మూతపెటినఓట అరగంటపాటు పక్కనుంచాలి. ఉల్లిపాయ, పచ్చిమర్చి, అల్లం, వెల్లుల్లి, కొత్తిమీర మిక్సీలో పేస్టు చేయాలి. ఈ మిశ్రమాన్ని చేప ముక్కలకు బాగా పట్టించి రెండు గంటలపాటు ఫ్రిజ్‌లో ఉంచాలి. ఇప్పుడు రెండు గుడ్ల సొనలో కొంచెం ఉప్పు, మిరియాల పొడి, మైదా వేసికలిపి చేప ముక్కలకు బాగా పట్టించాలి. మరో పాత్రలో రెండు గుడ్లు కొట్టి, చిటికెడు ఉప్పు వేయాలి. వెడల్పాటి ప్లేట్‌లో బ్రెడ్‌పొడి, కొంచెం ఉప్పు, మిరియాల పొడి వేసికలిపి పక్కన పెట్టాలి. ముందుగా గుడ్ల మిశ్రమంలో చేప ముక్కలను ముంచి తీసి.. బ్రెడ్ పొడిలో దొర్లించాలి. ముక్కల మీద పొడి పరుచుకునేలా స్పూన్‌తో సర్దాలి. కడాయిలో నూనె పోసి బాగా వేడిచేసి, తగ్గించాలి. తర్వాత మధ్యస్థంగా ఉండే మంట మీద ఒక్కో ముక్కనూ జాగ్రత్తగా వేయించి తీస్తే కరకరలాడే చేపల వేపుడు సిద్ధం.

### గసగసాలతో..

**కావలసినవి :** చేపముక్కలు-ఆరు, పసుపు-టీస్పూన్, గసగసాలు-వంద గ్రాములు, పచ్చిమిర్చి-నాలుగు, అల్లం-వెల్లుల్లి పేస్టు - రెండు టేబుల్ స్పూన్లు, కొత్తమీర- చిన్న కట్ట, ఉప్పు-తగినంత, ఆవనూనె-వేయించడానికి సరిపడా.



**తయారీ :** చేప ముక్కలను శుభ్రంగా కడిగి పసుపు, కాస్త ఉప్పు పట్టించి పక్కన పెట్టాలి. గసగసాలు, పచ్చిమిర్చి, అల్లం-వెల్లుల్లి పేస్టు, కొత్తిమీర, కొంచెం ఉప్పు మిక్సీలో వేసి మెత్తని పేస్టులా చేయాలి. ఈ మిశ్రమాన్ని చేప ముక్కలకు పట్టించి గంట సేపు ఫ్రిజ్‌లో పెట్టాలి. ఫ్రిజ్ లోంచి తీసిన వెంటనే వేయిస్తే..ఎక్కువ నూనె పీల్చుకుంటాయి. అరగంటపాటు బైట పెట్టిన తర్వాత కడాయిలో నూనె పోసి వేడిచేయాలి. ముందుగా నూనెను ఎక్కువ మంట మీద వేడిచేయాలి. తర్వాత మధ్యస్థంగా ఉండే మంట మీద రెండు ముక్కల చొప్పున గోధుమ రంగులోకి మారేంతవరకూ వేయించాలి. వర్షం పడుతున్నప్పుడు వేడి వేడిగా వీటిని తింటేఆ మజానే వేరు. □

## క్రీస్తు ప్రేమను చాటుదాం..

'వాడింక దూరముగా ఉన్నప్పుడు తండ్రి వానిని చూచి కనికరపడి, పరుగెత్తి వాని మెడమీదపడి ముద్దుపెట్టుకొనెను' (లూకా 15:20), 'ప్రభువు ఆమెను చూచి ఆమెయందు కనికరపడి-ఏడవవద్దని ఆమెతో చెప్పి, దగ్గరకు వచ్చి పాడెను ముట్టగా మోయుచున్నవారు నిలిచిరి. ఆయన చిన్నవాడా, లెమ్మని నీతో చెప్పుచున్నాననగా, ఆ చనిపోయిన వాడు లేచి కూర్చుండి మాటాడసాగెను, ఆయన అతనిని తల్లికి అప్పగించెను' (లూకా 7:13-15). ఈ రెండు ఉదంతాలను గమనిస్తే యేసుక్రీస్తు మనసును గ్రహించవచ్చు. ఆయన ప్రేమామయుడే కాదు, కనికరం, దయగల దేవుడు. 'యెహోవా దయాదాక్షిణ్య పూర్ణుడు, దీర్ఘశాంతుడు కృపాసమృద్ధిగలలాడు' (కీర్తన 103:8). దేవుడి పని చేసేవారు ఎవరైనా ఆయనకు ఉన్న మనసు కలిగి ఉండాలి. 'క్రీస్తుయేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగి యుండుడి' (ఫిలిప్పీ 2:5). యేసుక్రీస్తు దేవాదిదేవుడు అయినా మానవుడిగా జన్మించి, మానవుడిగా జీవించాడు. ఆయన ప్రేమలో ఎక్కడా మార్పులేదు. కనికరం చూపడమే దేవుడికి ఇష్టం. ఈ మనసు మనకు కూడా ఉండాలి. సంఘంలో మనతోటివారిపట్ల ప్రేమ, కనికరం చూపాలి. దేవుడు ఏవిధంగా తగ్గించుకున్నాడో మనం కూడా అన్నివిషయాల్లో తగ్గింపు స్వభావాన్ని చూపాల్సిందే. అంతేకాదు మనం చేసే ఏపని అయినా అది దేవుడికే మహిమకరంగా చేయాలి. దేవుడు తన కనికరం బట్టి తన సేవకుడిని బహుగా హెచ్చించినప్పుడు అందుకు ఉప్పొంగిపోకూడదు. చాలామంది సేవకుల్లో తగ్గింపు స్వభావం కనిపించడం లేదు. దేవుడు తమకు ఇచ్చిన వరాలను తమ గొప్పతనంగా భావిస్తూ, పేరు, డబ్బును సంపాదించుకుంటున్నారు. దేవుడి మందపై కనికరాన్ని చూపడం లేదు కదా, ఆ మంద ద్వారా తాము ఉన్నతశిఖరాలకు ఎదగాలని భావిస్తున్నారు. దేవుడి పనిని ఆయన విధానంలో ఆయనకు మాత్రమే మహిమ చెందాలా చేయాలి. దేవుడు మనల్ని ఏవిధంగా దీవించినా అదంతా ఆయన కృప, కనికరంగా భావించాలే తప్ప తమ టాలెంట్ బట్టి అని భావించకూడదు. మనం ఎప్పుడూ ఇతరులను ప్రోత్సహించే వారిగా, సాయం చేసేవారిగా ఉండాలి. అప్పుడే మనవల్ల దేవుడికి మహిమ, సంఘానికి క్షేమం, సంఘస్తులకు ఆధ్యాత్మిక ఎదుగుదలకు మనం బాటలు వేసినవారంగా ఉండగలం. ఈవిధంగా ఉండేందుకు దేవుడు మనకు సాయం చేయునుగాక..



-పి.వాణిపుష్ప

అంతర్వాణి

## కనుల కోసం..

కంటికి దగ్గరగా వున్న వస్తువును ఒకసారి మరోసారి ఎడమ వెంటనే దూరాన వున్న వస్తువును దేనినైనా చూడాలి. ఈ విధంగా ఐదుసార్లు చేయాలి కంటిచివర్ల నుంచి ఒకసారి కుడి వైపుకు వైపుకు చూడాలి. ఇలా చూసేటప్పుడు కను గుడ్లను వీలైనంత వరకు కంటి చివరవైపు తేవాలి. ఇలా కనీసం పదిసార్లు చేయాలి. కనురెప్పలను ఐదుసార్లు మూయాలి. □

# వుషు ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు అపర్ణ, కరీనా, శివాని



**న్యూఢిల్లీ:** వుషు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో అపర్ణ, కరీనా, శివాని ఫైనల్స్‌కు, పురుషుల 56 కేజీల విభాగంలో సాగర్ దహియా సెమీఫైనల్‌లోకి దూసుకెళ్లాడు. బ్రెజిల్‌లోని బ్రెసిలియాలో శనివారం జరిగిన 17వ ప్రపంచ వుషు ఛాంపియన్‌షిప్‌లో భారత్ అద్భుత ప్రదర్శన ఇచ్చింది, ముగ్గురు మహిళలు ఫైనల్స్‌కు చేరుకోగా, ఇద్దరు పురుషులు నాకౌట్ దశల్లో పురోగతి సాధించారు. మహిళల 52 కిలోల సెమీఫైనల్లో అపర్ణ ఇండోనేషియాకు చెందిన థరిసా డీ ఫ్లోరింటినాను ఓడించి బంగారు పతక పోరులో స్థానం సంపాదించుకుంది. అలాగే 60 కిలోల విభాగంలో కరీనా కౌశిక్ బ్రెజిల్‌కు చెందిన నథాలియా బ్రిక్వేసి సిల్వాను, 5 కిలోల విభాగంలో పోటీ పడుతున్న శివాని రష్యాకు చెందిన ఎకటెరినా వాల్చుక్‌ను ఓడించి ఫైనల్‌కు చేరుకున్నారు. ఇక పురుషుల జట్టులో, సాగర్ దహియా 56 కిలోల సెమీఫైనల్‌కు చేరుకున్నాడు.

# యుఎస్ ఓపెన్‌లో అల్కరాజ్ చేతిలో జొకోవిచ్ చిత్తు



**న్యూఢిల్లీ:** జొకోవిచ్‌ను ఓడించి అల్కరాజ్ యుఎస్ ఓపెన్ 2025 ఫైనల్‌కు చేరుకున్నాడు. యుఎస్ ఓపెన్ ఫైనల్‌కు రెండవ సీడ్ కార్లోస్ అల్కరాజ్ 6-4, 7-6(4), 6-2 తేడాతో 24 సార్లు మేజర్ విజేత నోవాక్ జొకోవిచ్‌ను చిత్తు చేసి విజయం సాధించాడు. తొలి గేమ్‌లో బేస్‌లైన్ దాటి షాట్ పంపినప్పుడు జొకోవిచ్ తన సర్వ్‌ను వదులుకుని. మొదటి సెట్‌లో ఒక్క బ్రేక్ పాయింట్ అవకాశాన్ని కూడా సృష్టించలేకపోయాడు. ఏడో సీడ్ అల్కరాజ్ రెండో గేమ్‌లో బ్రేక్ పాయింట్‌ను గోల్‌గా మార్చడానికి అద్భుతమైన బ్యాక్‌హ్యాండ్‌ను పంపాడు. అయితే, ఐదవ గేమ్‌లో అల్కరాజ్ 16షాట్ల ర్యాలీని తట్టుకుని, బేస్‌లైన్ నుండి వచ్చిన అవకాశాన్ని గోల్‌గా మార్చి తర్వాత బ్రేక్ పాయింట్‌ను ఏర్పాటు చేశాడు. టైబ్రేక్‌లో 0-2 తేడాతోజొకోవిచ్ వెనుకబడిపయాడు. ఆ తర్వాత జొకోవిచ్ మూడవ సెట్‌లోని నాల్గవ గేమ్‌లో డబుల్ ఫాల్ట్‌తో అతనికి బ్రేక్ పాయింట్‌ను బహుమతిగా ఇచ్చాడు. మ్యాచ్ చివరి పాయింట్ వద్ద జొకోవిచ్ మరో డబుల్ ఫాల్ట్ కొట్టాడు. అల్కరాజ్ తదుపరి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ జానిక్ సిన్నర్ లేదా కెనడాకు చెందిన 25వ సీడ్ ఫెలిక్స్ అగర్‌అలియాసిమ్‌తో తలపడతాడు.

## మహిళల హాకీ ఆసియా కప్..
# జపాన్‌ను 2-2తో డ్రాగా ముగించిన భారత్

**న్యూఢిల్లీ:** మహిళల హాకీ ఆసియా కప్-2025లో భారత్, జపాన్‌కు మధ్య జరిగిన మ్యాచ్ డ్రా అయింది. చైనాలోని హాంగ్‌జౌలో శనివారం జరిగిన మహిళల హాకీ ఆసియా కప్‌లో పూల్ బిలో జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో జపాన్‌ను 2-2తో డ్రాగా ముగించడంలో నవనీత్ కౌర్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచింది. భారత్ తరఫున రుతుజా దాదాసో పిసల్ (30వ నిముషం), నవనీత్ (60) గోల్స్ చేయగా, జపాన్ తరఫున హిరోకా మురయామా (10), చికో ఫుజిబయాషి (58వ నిముషం) గోల్స్ చేశారు. తొలి క్వార్టర్ లో 10వ నిమిషంలో హిరోకా మురాయమా గోల్ చేయడంతో జపాన్ ఆధిక్యంలోకి వెళ్లింది. రెండో క్వార్టర్ లో 30 సెకన్ల కంటే తక్కువ సమయంలో రుతుజా



దాదాసో పిసల్ గోల్ చేసి స్కోరును సమం చేసింది. మ్యాచ్ ముగియడానికి మూడు నిమిషాల కంటే తక్కువ సమయం ఉండగానే, చివరి క్వార్టర్‌లో చికో ఫుజిబయాషి పెనాల్టీ స్ట్రోక్ ద్వారా జపాన్ గోల్ చేసి మ్యాచ్‌లో రెండోసారి ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత భారత గోల్ కీపర్ బిచ్చు దేవిని ప్రత్యామ్నాయంగా ఆట వెలుపల ఉంచారు. మ్యాచ్ చివరి క్షణాల్లో ప్రధాన కోచ్ హరేంద్ర సింగ్ అదనపు అవుట్‌ఫీల్డ్ ప్లేయర్‌ను ఎంచుకున్నాడు. పూర్తి సమయం హూటర్ మోగడానికి ముందు వెనుకబడిన జట్టు పెనాల్టీ కార్నర్ మిల్లీ సెకన్లను గెలుచుకుంది. నవనీత్ బంతిని గోల్‌లోకి డ్రిల్ చేసి మ్యాచ్‌ను డ్రా గా ముగించి భారతదేశాన్ని తన గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలిపింది.



## ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్
# సెమీఫైనల్స్‌కు జైస్మిన్, ఫోగట్

**న్యూఢిల్లీ:** ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ మహిళా బాక్సర్లు జైస్మిన్ లంబోరియా, నీరజ్ ఫోగట్ సెమీఫైనల్స్‌కు, పురుషుల బాక్సింగ్‌లో నరేందర్ బెర్వాల్, సుమిత్ కుందు కూడా ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. ఇంగ్లాండ్‌లోని లివర్‌పూల్‌లో జరిగిన ఈ పోటీల్లో మహిళ విభాగంలో జైస్మిన్ (57 కిలోలు), నీరజ్ ఫోగట్ (65 కిలోలు) ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లారు. జైస్మిన్ ఆధిపత్య ఆరంభాన్ని ఇచ్చింది, ఉక్రేనియన్ బాక్సర్ డారియాఓల్హా హుతారినాపై ఏకగ్రీవంగా 5-0తో బౌట్‌ను గెలుచుకుంది. మరోవైపు, నీరజ్ వారి రౌండ్ ఆఫ్ 32 మ్యాచ్‌లో ఫిన్నిష్ బాక్సర్ క్రిస్టా కోవలైనెన్‌ను తృటిలో ఓడించి 29-28 స్కోరుతో 32 స్ప్లిట్ డెసిషన్ విజయాన్ని సాధించారు. పురుష బాక్సర్లు సుమిత్ కుందు (75 కిలోలు), నరేందర్ బెర్వాల్ (90+ కిలోలు) రెండవ రోజున నాలుగు బౌట్‌లలో నాలుగు విజయాలు సాధించారు. నరేందర్, ఐరిష్ బాక్సర్ మార్టిన్ క్రిస్టోఫర్ మెక్‌డొనాగ్‌పై 4-1 స్ప్లిట్ నిర్ణయంతో తన రౌండ్ ఆఫ్ 32 బౌట్‌ను గెలిచాడు. అతను తొలి రౌండ్ పేలవంగా ఆడి మార్టిన్‌పై స్పష్టమైన పంచ్‌లు వేయలేకపోయాడు. దీంతో న్యాయమూర్తులు ఐరిష్ బాక్సర్‌కు అనుకూలంగా 4-1 తీర్పు ఇవ్వవలసి వచ్చింది. కానీ, మార్టిన్‌పై నరేందర్ స్ట్రెయిట్ పంచ్‌లతో 2, 3 రౌండ్లలో ఆధిపత్యం చెలాయించి ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు చేరాడు. సుమిత్ రౌండ్ ఆఫ్ 32 బౌట్‌లో జోర్డాన్‌కు చెందిన మొహమ్మద్ అల్ హుస్సేన్‌పై 5-0 తేడాతో గెలుపొందాడు.

## జట్టులో సెలక్టైనా
# నో ఛాన్స్
## వీరంతా బెంచ్‌కే పరిమితం
## ఒక్క మ్యాచ్‌లోనూ ఆడని ప్లేయర్లు

ఆట



**న్యూఢిల్లీ:** 2025 ఆసియా కప్ సెప్టెంబర్ 9 నుండి యుఎఈ లో ప్రారంభమవుతుంది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 8 జట్లు పాల్గొంటున్నాయి. యుఎఈ తో పాటు, భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, ఒమన్, శ్రీలంక, హాంకాంగ్ ఇందులో ఉన్నాయి. ఈసారి టోర్నమెంట్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. ఇక ప్రతి పెద్ద టోర్నమెంట్‌లో, చాలా మంది ఆటగాళ్ళు బెంచ్ మీదే ఉంటారు. ఎంపికైనా వారికి మ్యాచ్‌లో ఆడే ఛాన్స్ రాదు. ఈ ఆసియా కప్‌లో కూడా ఇలా జరిగే అవకాశాలు ఉన్నాయి. అటువంటి వారిలో అనుభవజ్ఞుడైన వికెట్ కీపర్ నూరుల్ హసన్ ఒకరు. బంగ్లాదేశ్ జట్టులో అతడు చోటు దక్కించుకున్నాడు. జట్టు కెప్టెన్ లిటన్ దాస్ కూడా వికెట్ కీపర్. నూరుల్ కు నెదర్లాండ్స్ తో జరిగిన ఒకే ఒక మ్యాచ్‌లో అవకాశం లభించింది. 2022 తర్వాత అతను ఆ జట్టు తరఫున ఆడిన ఏకైక టీ20 ఇది. అలాగే పాకిస్తాన్ ప్లేయింగ్ ఎలెవన్‌లో హసన్ అలీకి చోటు దక్కుతుందనే ఆశ చాలా తక్కువ. అతనిని జట్టులోకి తీసుకోవడం చాలా మందికి ఆశ్చర్యం కలిగించింది. టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో, అతను దాదాపు 9 ఎకానమీ రేటుతో పరుగులు ఇస్తాడు. భారత జట్టులో అర్ష్‌దీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా రూపంలో ఇద్దరు ఫాస్ట్ బౌలర్లు ఉన్నారు. శివం దూబే, హార్దిక్ పాండ్యా కూడా ఉన్నారు. అటువంటి పరిస్థితిలో, హర్షిత్ రాణాకు అవకాశం లభించే అవకాశం లేదు. ఇప్పటివరకు అతను ఒకే ఒక టీ20 అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు, అది కూడా కంకషన్ ప్రత్యామ్నాయంగా మాత్రమే. దర్వేష్ రసూలి ఇప్పటివరకు ఆఫ్ఘనిస్తాన్ తరఫున 12 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో అతను కేవలం 15 సగటుతో మరియు 112 స్ట్రైక్ రేట్‌తో 149 పరుగులు చేశాడు. అందుకే అతనికి ప్లేయింగ్ ఎలెవెన్‌లో అవకాశం రావడం కష్టంగా అనిపిస్తుంది. శ్రీలంక గురించి చెప్పాలంటే, చమిక కరుణరత్నే ఆసియా కప్ 2025లో ఒక్క మ్యాచ్ కూడా ఆడటం కష్టంగా అనిపిస్తుంది. గత రెండేళ్లలో, అతను శ్రీలంక తరఫున రెండు టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. అందులో ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు.

# గ్రాండ్ స్విస్‌లో వైశాలి రెండో విజయం




## ప్రజ్ఞా, అర్జున్ హ్యాట్రిక్

**న్యూఢిల్లీ:** గ్రాండ్ స్విస్-2025లో భారత్ గ్రాండ్ మాస్టర్లు దూసుకుపోతున్నారు. ఆర్ వైశాలి వరుసగా రెండో విజయాన్ని నమోదు చేయగా, ప్రజ్ఞానంద, ఎరిగైసి అర్జున్ తదితరులు రౌండ్ 2లో తమ తొలి హ్యాట్రిక్ గెలుపు సాధించారు. ఉజ్బెకిస్తాన్‌లో జరిగిన సిల్క్ రోడ్ ఎక్స్‌పోలో డిఫెండింగ్ ఛాంపియన్, గ్రాండ్‌మాస్టర్ వైశాలి, మొదటి రెండు రౌండ్లలో వరుస విజయాలతో తన గ్రాండ్ స్విస్ టోర్నమెంట్‌ను ప్రారంభించింది. ఈ మ్యాచ్‌లో వైశాలి నెదర్లాండ్స్‌కు చెందిన ఎలైన్ రోబర్స్‌ను బ్లాక్ పావులతో ఓడించి తన విజయ ఊపును కొనసాగించి, ఆస్ట్రియాకు చెందిన ఓల్గా బెడెల్కాతో కలిసి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. ఓపెన్ కేటగిరీలో, విజయాలతో తమ ప్రచారాన్ని ప్రారంభించిన విదిత్ గుజరాతీ, గుకేష్ దొమ్మరాజు, రెండవ రౌండ్‌లో డ్రాగా ఆడి, స్టాండింగ్స్‌లో దిగజారారు. డిఫెండింగ్ ఛాంపియన్ విదిత్, అభిమన్యు పురాణిక్ తో కలిసి ఆడిన ఈ మ్యాచ్‌లో 38 మూవ్‌ల డ్రాతో ఇద్దరు ఆటగాళ్లు 98 శాతం ఖచ్చితత్వంతో రాణించారు. ఇక గుకేష్ తుర్కియేకు చెందిన యాగిజ్ కాన్ ఎర్డోగ్మస్‌తో 46 మూవ్‌ల డ్రాగా ఆడాడు. ఇతర అగ్రశ్రేణి భారత గ్రాండ్‌మాస్టర్లు, ఆర్. పరాజ్ఞానంద, ఎరిగైసి అర్జున్ తమ తొలి రౌండ్ మ్యాచ్‌లలో డ్రాగా ముగిసిన తర్వాత చివరకు విజయాల బాటలోకి వచ్చారు. అర్జున్ నల్లటి పావులతో అర్మేనియాకు చెందిన హైక్ మార్టిరోస్యన్ పై, ప్రజ్ఞానంధ తెల్లటి పావులతో రష్యాకు చెందిన ఇవాన్ జెమ్లియాన్స్కీపై విజయం సాధించారు. అలాగే నిహాల్ సరిన్, లియోన్ మెండోంకా రెండవ రౌండ్‌లో టోర్నమెంట్‌లో తమ మొదటి విజయాన్ని సాధించారు.

## వాణిజ్యం
## మంచి రిటర్నుల కోసం సావరిన్
# గోల్డ్‌బాండ్స్ మేలు!



**ముంబయి, సెప్టెంబరు 6:** బంగారంపై పెట్టుబడి కోసం ఫిజికల్ గోల్డ్, డిజిటల్ గోల్డ్, గోల్డ్ ఈటీఎఫ్, గోల్డ్ మ్యూచువల్ ఫండ్స్ ఇలా చాలానే ఉన్నా సావరిన్ గోల్డ్‌బాండ్స్ మంచి పెట్టుబడి సాధనంగా ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. గతంలో సావరిన్ గోల్డ్ బాండ్స్ అన్నింటికంటే బెస్ట్ ఆప్షన్‌గా ఉండేది. ఇక్కడ బంగారాన్ని కొనుగోలు చేసి ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. మనకు బంగారం రాదు కానీ బంగారం పెరిగిన దానికి అనుగుణంగా నగదు వస్తుంది. ఇక్కడ 8 సంవత్సరం కాల పరిమితి ఉంటుంది కానీ ఐదేళ్ల దాటాక కూడా ముందుగానే తీసుకునేందుకు ఆప్షన్ ఉంటుంది. ఇప్పుడు ఐదేళ్ల గడిచిన సావరిన్ గోల్డ్ బాండ్ ఒక ట్రాంచీకి సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.. ముందస్తు విమోచన ధర ప్రకటించింది. అదే గోల్డ్ బాండ్ 2020-21 సిరీస్ 6. దీనిని 2020, సెప్టెంబర్ 8న కేంద్ర ప్రభుత్వం తరఫున ఆర్బీఐ ఇష్యూ చేసింది. ఈసారి సెప్టెంబర్ 7,8 హాలిడేస్ ఉన్న క్రమంలో సెప్టెంబర్ 6నే రిడీమ్ చేసుకునేందుకు డేట్‌గా ప్రకటించింది. ఇండియా బులియన్ అండ్ జువెల్లర్స్ అసోసియేషన్ ధరల్ని బట్టి ఆర్బీఐ దీనిని ఖరారు చేస్తుంది. ఇప్పుడు ఈ సిరీస్‌కు సంబంధించి గోల్డ్ బాండ్ రిడెంప్షన్ ధర యూనిట్‌కు రూ. 10,610 గా పేర్కొంది. ఇది సెప్టెంబర్ 3,4,5 తేదీల్లో బంగారం ధరకు సంబంధించి సగటు ధర అని చెప్పొచ్చు. దీని ఇష్యూ ధర అంటే 2020 లో ప్రకటించిన ధర గ్రాము లేదా యూనిట్‌కు రూ. 5,117 గా ఉంది. ఇంకా ఆన్‌లైన్ ద్వారా అప్లై చేసి డిజిటల్ మోడ్‌లో పేమెంట్ చేస్తే ఇక్కడ గ్రాముపై రూ. 50 డిస్కౌంట్ లభిస్తుంది. అంటే ఇక్కడ రూ. 5,067 కే ఒక యూనిట్ వచ్చిందన్నమాట. ఉదాహరణకు రూ. 1 లక్ష ఇన్వెస్ట్ చేసి గోల్డ్ బాండ్ యూనిట్లు కొనుగోలు చేస్తే ఇష్యూ ధర రూ. 5067 చొప్పున రూ. 1 లక్షకు 19.73 గ్రాముల బంగారం వచ్చేది. ఇక ఇక్కడ ఇప్పటి ధర రూ. 10,610 తో చూస్తే ఇది రూ. 2,09,394 అయింది. దీనికి ఇంకా 2.50 శాతం వడ్డీ రేటు అదనం. అంటే రూ. లక్ష ఇన్వెస్ట్ చేసిన వారికి రూ. 1.10 లక్షలకుపైగా లాభం వస్తుందని బాండ్ ఇన్వెస్టర్లు పేర్కొంటుండటంతో సహజంగానే కొనుగోలుకు ఆసక్తి పెరుగుతోంది.

## జియో ఐపిఒ వచ్చే
# యేడాది తెచ్చేస్తాం!
## ముకేష్ అంబాని

**ముంబయి,సెప్టెంబరు 6:** వచ్చే ఏడాది మొదటి అర్ధభాగంలో రిలయన్స్ వార్షిక సర్వసభ్య సమావేశంతోపాటు జియో ఐపిఒ కూడా ఉంటుందని రిల్ అధినేత ముకేష్ అంబాని ప్రకటించారు. భారతదేశం ప్రస్తుతం పురోగ



మిస్తోందని అన్నారు. చాలాకాలంగా ఎదురు చూస్తున్న జియో ఐపిఒపై ఆయన మాట్లా డుతూ ఐపిఒకోసం అనిన ఏర్పాట్లు పూర్తి చేసిన తర్వాత 2026 మొదటి అర్ధభాగంలో తీసుకువచ్చే ప్రయత్నాలు జరుగుతాయని అన్నారు. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు ఉన్నప్పటికీ భారత్ మరింత అభివృద్ధిలోకి దూసుకువెళుతున్నదని, అభివృద్ధిని ఎవ్వరూ ఆపలేరని అన్నారు. ఇప్పటికే భారత్ ప్రపంచంలోని నాలుగో ఆర్థిక వ్యవస్థ దేశంగా నమోదయిందని, ప్రధానిమోడీ నాయకత్వం లో భారత్ జిడిపి అన్ని ప్రధాన ఆర్థిక వ్యవ స్థలతో పోలిస్తే శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. భారత్ ప్రపంచ నమూ నాను కాపీచేయాల్సిన అవసరమనకు లేదని, మనకు మన సొంత ప్రణాళిక ఉం దని, మన సొంతమైన ఇండియా ఫస్ట్‌మో డల్‌ను సృష్టించగల సామర్థ్యం మనకు ఉం దని అన్నారు. లోతైన సాంకేతిక పరిజ్ఞా నాన్ని ఉపయోగించి మా మోడల్ భారత్ దేశ భద్రతను బలోపేతంచేస్తుందన్నారు. ఇది ప్రజలజీవితాలనుమెరుగుపరుస్తుందని పర్యా వరణాన్నికాపాడుతుందని అంబాని అన్నారు.

# జిఎస్టీ హేతుబద్ధీకరణ ఏకగ్రీవ ఆమోదంతోనే
## రాష్ట్రాల ఆర్థికమంత్రులకు కేంద్ర మంత్రి నిర్మలమ్మ లేఖలు




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** జీఎస్టీ శ్లాబులను కుదించి రెండు శ్లాబ్‌లకే పరిమితంచేస్తూ కేంద్రంచేపట్టిన జీఎస్టీ సంస్కరణలకు రాష్ట్రాలు మద్దతు ఇవ్వడంపై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ముఖ్యమంత్రులు, ఆర్థిక మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. జీఎస్టీ మండలికి ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు.

ఈనెల 3వ తేదీనే సమావేశం అయిన మండలి మొత్తం పన్ను శ్లాబ్‌లనుప్రక్షాళనచేసి హేతుబద్ధీకరించారు. ఈనెల 22వ తేదీనుంచి అమలుకు వస్తున్న ఈ కొత్తశ్లాబులు సామాన్య,మధ్యతరగతి, వాణిజ్యవర్గాలకు ఎంతో మేలుచేస్తుందని ప్రధానిమోడీనుంచి కేంద్రమంత్రులు అందరూ ప్రకటించారు. ఈనేపథ్యంలో ప్రక్షాళనకు జీఎస్టీమండలిలో సభ్యులుగా ఉన్న అన్ని రాష్ట్రాలుమద్దతివ్వడంపై నిర్మలా సీతారామన్ హర్షం వ్యక్తంచేస్తూ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆర్థికమంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి రాష్ట్ర ఆర్థిక మంత్రికి స్వయంగా తాను లేఖ రాసి మద్దతు తెలిపినందుకు ధన్యవాదాలు తెలిపానని ఆమె అన్నారు. అలాగే జీఎస్టీ మండలి కూడా రాబడినష్టంపైనా పరిహారం అందించేందుకు కేంద్రం ఏకగ్రీవ నిర్ణయం తీసుకోవడంపై ఆమె హర్షం ప్రకటించారు.

ప్రస్తుతం శ్లాబుల్లో ఐదుశాతం మొత్తం సామాన్య మధ్యతరగతి కేటగిరీదేనని, 18శాతం మిగిలిన రంగాలకు ఉంటుందన్నారు. అలాగే 40శాతం శ్లాబ్ కేవలం లగ్జరీ, నాన్ ఆల్కహాలిక్ పానీయాలకు మాత్రమే విధిస్తామని చెప్పినసంగతి తెలిసిందే.

# కాసులు కురిపిస్తున్న పెన్నీ స్టాక్!




**ముంబయి, సెప్టెంబరు 6:** స్టాక్ మార్కెట్లలో పెన్నీ స్టాక్స్‌పై రిటైల్ ఇన్వెస్టర్లు సహజంగానే దృష్టి పెంచుతూ ఉంటారు. అతిచిన్న మొత్తంతో ఉన్న ఈ స్టాక్స్ ధరలు కంపెనీ పనితీరును బట్టి, ఆర్థిక పరిపుష్టినిబట్టి 52 వారాల గరిష్టాన్ని కూడా చేరుకుంటాయి. అందువల్లనే ఈ స్టాక్స్ ఎక్కువ కొనుగోలుదారులను ఊరిస్తుంటాయి. ఎక్కువగా ఎస్ఎంఇ కేటగిరీలోనే ఇలాంటి స్టాక్స్ కనిపిస్తుంటాయి. వరుసగా అప్పర్ సర్క్యూట్లు కొడుతూ అనతి కాలంలోనే ఇన్వెస్టర్లకు మల్టీ బ్యాగర్ రిటర్న్స్ అందిస్తుంటాయి. ఇందుకోసం మార్కెట్లను జాగ్రత్తగా పరిశీలించడం ముఖ్యం. ఏ కంపెనీ నుంచి ఎలాంటి ప్రకటనలు వస్తున్నాయి ఫ్యూచర్ ప్లాన్స్ ఏంటి ఫలితాలు ఎలా వస్తున్నాయి ఇలా అన్నీ గమనిస్తే ఈజీగానే మంచి రిటర్నులిచ్చే పెన్నీస్టాక్స్ గుర్తించవచ్చు..ఇప్పుడు గత కొద్ది రోజులుగా వరుసగా పెరుగుతూ కాసుల పంట పండిస్తున్న ఒక స్టాక్ గురించి చూస్తే అదే సెల్విన్ ట్రేడర్స్ లిమిటెడ్. ఈ పెన్నీ స్టాక్ ఒకటి, రెండు కాదు.. ఏకంగా వరుసగా 25 ట్రేడింగ్ సెషన్లలో అప్పర్ సర్క్యూట్ కొడుతూనే వచ్చింది. దీంతో ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షించింది. ఇది పశ్చిమ్ బెంగాల్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వర్తిస్తున్న ఒక కమర్షియల్ సర్వీసెస్ కంపెనీ. వరుస అప్పర్ సర్క్యూట్ల నేపథ్యంలో ఈ స్టాక్‌పై సోమవారం దృష్టి కేంద్రీకరించాలి. గురువారం సెషన్‌లో ఈ స్టాక్ ధర రూ. 11.84 వద్ద ముగియగా.. శుక్రవారం రోజు 2 శాతం అప్పర్ సర్క్యూట్‌తో రూ. 12.07 వద్ద స్థిరపడింది.

ఈ స్టాక్ అప్పర్ సర్క్యూట్ లిమిట్ 2 శాతంగానే ఉంది. అంటే రోజూ 2 శాతం చొప్పున పెరుగుతూ పోతోంది. ఈ కంపెనీ మార్కెట్ విలువ ప్రస్తుతం రూ. 277.52 కోట్లుగా ఉంది. 52 వారాల గరిష్ట ధర రూ. 12.07 కాగా.. కనిష్ట ధర రూ. 2.71 గా ఉంది. ఈ క్రమంలోనే గత 5 రోజుల్లో ఈ స్టాక్ ధర 8 శాతానికిపైగా పెరిగింది. నెలలో 47 శాతానికిపైగా పెరిగింది. ఆగస్ట్ 1 నుంచి ఈ స్టాక్ అప్పర్ సర్క్యూట్ కొడుతుంది. గత 6 నెలల్లో 260 శాతానికిపైగా పుంజుకుంది.



# 9న ఐఫోన్ 17 సిరీస్ విడుదల!

**బెంగళూరు, సెప్టెంబరు 6:** టెక్ దిగ్గజం యాపిల్ తన కొత్త ఐఫోన్ సిరీస్‌ను ఆవిష్కరించేందుకు సిద్ధమైంది. ' డ్రాపింగ్' పేరుతో వచ్చే సెప్టెంబర్ 9న నిర్వహించనున్న ప్రత్యేక ఈవెంట్‌లో ఐఫోన్ 17 సిరీస్‌ను అధికారికంగా లాంచ్ చేయనుంది. ఈసారి ఐఫోన్ డిజైన్‌లో గత ఐదేళ్లలో ఎన్నడూ లేని విధంగా భారీ మార్పులు ఉండబోతున్నాయని, 'ప్లస్' మోడల్ స్థానంలో సరికొత్తగా 'ఐఫోన్ 17 ఎయిర్'ను పరిచయం చేస్తున్నట్లు అంచనా. కొత్తగా రాబోయే ఐఫోన్ 17 ఎయిర్ కేవలం 5.5 మిల్లీమీటర్ల మందంతో అత్యంత సన్నని ఐఫోన్‌గా రికార్డు సృష్టించే అవకాశం ఉంది. మ్యాక్‌బుక్ ఎయిర్, ఐప్యాడ్ ఎయిర్ స్ఫూర్తితో దీనిని రూపొందించారు. ఇందులో 6.6 అంగుళాల స్క్రీన్, ప్రోమోషన్ సపోర్ట్, ఏ19 ప్రాసెసర్ వంటి ఫీచర్లు ఉంటాయి. బేసిక్ ఐఫోన్ 17తో పాటు ఐఫోన్ 17 ప్రో, ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్ మోడళ్లు కూడా విడుదల కానున్నాయి. ఐఫోన్ 17 ప్రో కెమెరాలో మార్పులున్నాయి. ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్ మోడల్‌లో సుమారు 5,000ఎంఏహెచ్ సామర్థ్యంతో ఇప్పటివరకూ ఐఫోన్లలో కెల్లా అతిపెద్ద బ్యాటరీని అమర్చనున్నట్లు తెలుస్తోంది. ఇది ప్రస్తుత ఐఫోన్ 16 ప్రో మ్యాక్స్ (4,676ఎంఎహెచ్) కంటే ఎక్కువ. ఆకుపచ్చ, పర్పుల్ వంటి తాజా రంగులలో అందుబాటులోకి రానున్నది. ఐఫోన్17 బేస్ ధర సుమారు రూ. 89,900 నుంచి ఉంటుంది. ఐఫోన్ 17 ఎయిర్ ధర రూ.95,000 వరకు, అత్యంత ఖరీదైన ప్రో మ్యాక్స్ మోడల్ ధర రూ. 1,64,900 వరకు ఉండొచ్చని భావిస్తున్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.